


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



**ఈ సర్వేలో సమస్యలు పరిష్కరించాం**

- భూముల రిజిస్ట్రేషన్లకు ఎటువంటి ఇబ్బందుల్లేవు
- శాసనసభలో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

9

# అతివకు అవకాశమిస్తే.. మహాశక్తే!

- మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి
- టీడీపీ ఆవిర్భావంతోనే మహిళా సాధికారత మొదలు
- ఎప్పుడూ మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం, ఉంటాం
- ఏడాదిలో 1.75 లక్షలమందిని పారిశ్రామికవేత్తలుగా చేస్తా
- 33 శాతం రిజర్వేషన్ అమలైతే చట్టసభలో 75మంది ఎమ్మెల్యేలు
- మేమునుంచే పిల్లలందరికీ 'తల్లికి వందనం' అమలు..
- డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతా
- శాసనసభలో ఉద్ఘాటించిన సీఎం చంద్రబాబు నాయుడు



*'టీడీపీ, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం. మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళా సాధికారత ప్రారంభమైంది టీడీపీతోనే. నిన్న, నేడు, రేపు ఎప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఆనాడు ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. నేను డ్వాక్రాస్థాపించి వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేశాను. ఏడాదిలో లక్షా 75 వేలమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళా సాధికారతపై మంగళవారం శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.*

2



## కార్పొరేట్‌కు దీటుగా మంగళగిరిలో 100 పడకల ఆస్పత్రి నిర్మాణం

5

దేశంలోనే అత్యుత్తమంగా నిర్మాణం చేపట్టాలన్న మంత్రి లోకేశ్

**మంగళగిరిలో నేడు, రేపు ఐటీ మంత్రి లోకేష్ పర్యటన**

3



## విద్యాశాఖ భారం కాదు, బాధ్యత

- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను ప్రపంచానికి పరిచయం చేద్దాం
- లెర్నింగ్ ఎక్సలెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మోడల్ తీసుకువస్తాం
- విద్యావ్యవస్థలో సంస్కరణలు ఉమ్మడి బాధ్యత కావాలి
- పదేళ్లలో జరగని సంస్కరణలు 9 నెలల్లోనే చేపట్టాం
- ఐదేళ్లలో 12 లక్షలమంది సర్కారీ చదువుకు దూరమయ్యారు
- ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తాం
- రూ.4,271 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వైసీపీ చలవే
- బాధ్యత తీసుకుని.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లిస్తాం
- విద్యారంగ సంస్కరణలపై మండలిలో మంత్రి నారా లోకేష్

4

**ఫీజు పోరు పేరు పెట్టి..**

## యువత పోరుగా మార్చారు

- ఏ అంశంపై పోరాడుతున్నారో వైసీపీకే స్పష్టత లేదు
- రీయింబర్స్‌మెంట్ బకాయిలు వారే పెట్టి ధర్నాలు చేస్తున్నారు
- మండలిలో మంత్రి లోకేష్ ధ్వజం

3

**ప్రైవేటు పాఠశాలల్లో**

## 1.25 లక్షలమంది టీచర్లు

విద్యాశాఖ జారీచేసిన జీవో నెం.1 ద్వారా వేతనాలు వర్తింపు


మండలిలో మంత్రి నారా లోకేష్

# ఏయూని వైసీపీ ఆఫీసుగా మార్చిన ఘనుడు!



సిగ్గూ, లజ్జా వదిలేసి యూనివర్సిటీ ఛాంబర్‌లోనే జగన్ పుట్టినరోజు వేడుకలు చేసిన నాటి వీసీ ప్రసాదరెడ్డి (ఫైల్)

- యూనివర్సిటీకే తానే రాజు.. తానే మంత్రిగా వ్యవహరించిన ప్రసాదరెడ్డి!
- కార్పొరేటర్ అభ్యర్థుల ఎంపిక నుంచి... ఎమ్మెల్సీ ఓట్ల నమోదు దాకా అన్నింటా తానై!
- మహనీయులు ఏలిన వర్సిటీని సర్వభ్రష్టత్వం పట్టించిన ఘనాపాటీ!
- జగన్నామస్మరణతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- కలప దొంగతనం నుంచి.. ముద్రణాలయం మూతదాకా!
- వర్సిటీలో ఏ మూల చూసినా అవినీతి మేట.. అడుగడుగునా దోపిడీరాజ్యమే
- ఇష్టులకు నిబంధనలకు పాతరేసి వడ్డన.. నచ్చని వారికి వేధింపులు




>>>6లో

చైతన్యరథం

# అతివకు అవకాశమిస్తే.. మహాశక్తే!

- మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి
- టీడీపీ ఆవిర్భావంతోనే మహిళా సాధికారత మొదలు
- ఎప్పుడూ మహిళాభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం, ఉంటాం
- ఏడాదిలో 1.75 లక్షలమందిని పారిశ్రామికవేత్తలుగా చేస్తా
- 33శాతం రిజర్వేషన్ అమలైతే చట్టసభలో 75మంది ఎమ్మెల్యేలు
- మేనుంచే పిల్లలందరికీ 'తల్లికి వందనం' అమలు..
- డ్రగ్స్, గంజాయి రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుతా
- శాసనసభలో ఉద్ఘాటించిన సీఎం చంద్రబాబు నాయుడు



అమరావతి (చైతన్య రథం): 'టీడీపీ, మహిళలది అన్నాచెల్లెళ్ల బంధం. మహిళా సాధికారతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుంది. మహిళా సాధికారత ప్రారంభమైంది టీడీపీతోనే. నిన్న,నేడు, రేపు ఎప్పుడూ వారి అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఆనాడు ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారు. నేను డ్వాక్రాస్థాపించి వారి ఆర్థిక ప్రగతికి బాటలు వేశాను. ఏడాదిలో లక్షా 75 వేల మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చి దిద్దుతాం' అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మహిళా సాధికారతపై మంగళవారం శాసనసభలో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగించారు.

## మహిళలను దృష్టిలో పెట్టుకునే ప్రతి కార్యక్రమం

జనాభాలో 50 శాతం మహిళలే ఉన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా, ప్రపంచమంతా నాగరికతవైపు పయనిస్తున్నా.. ఇంకా మహిళలపట్ల వివక్ష కొనుసాగుతుండటం బాధాకరం. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్డీయేకానీ, ఏపీలోని ఎన్డీయేకానీ ఆడబిడ్డల గురించి ప్రత్యేక శ్రద్ధ తీసు కుంటున్నాయి.మహిళా సాధికారతతోనే ఏదైనా సాధ్య మవుతుంది. ఎన్టీఆర్ మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారు. ఏ కార్యక్రమం ప్రారం భించినా అందులో ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకునేవాళ్లం. మగవారితో సమానంగా మహిళల కు హక్కులు కల్పించడంతో పాటు, ఆర్థికంగా, సామాజికంగా వారిని పైకి తీసుకువచ్చినప్పుడే వ్యవస్థ బాగుపడుతుంది. చిన్నప్పుడు తల్లిదండ్రులు, పెళ్ల య్యాక భర్త, వృద్ధాప్యంలో పిల్లలపై మహిళలు ఆధార పడతారు. నేటికీ మహిళపై ఇంకా చిన్నచూపే ఉంది' అని చంద్రబాబు పేర్కొన్నారు.

## ఆస్తి కోసం తల్లీచెల్లిని గెంటిన వారా మాపై విమర్శలా?

1986లో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించారు. 2005లో కేంద్రం దీన్ని చట్టం చేసింది. అయితే మన రాష్ట్రంలో తల్లికి, చెల్లికి ఆస్తిలో వాటా ఇవ్వని వ్యక్తి నిన్నటి వరకూ సభలో ముఖ్యమంత్రిగా ఉన్నాడు. ఆస్తిలో వాటా ఇవ్వాల్సి వస్తుందని తల్లినీ, చెల్లినీ గెంటేసిన వారివల్ల రాష్ట్రానికి, ముఖ్యంగా మహిళలకు ఒనగూరేదేమీ లేదు. ఆస్తి ఇవ్వనని కోర్టుకుపోయిన వ్యక్తికి మహిళల సక్షేమం గురించి మాట్లాడే హక్కు ఎక్కడిది? రాజకీయాల్లో మనం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. మనం ఆదర్శంగా ఉండి ప్రజలకు స్ఫూర్తినివ్వాలి. అమరావతి ఇవాళ బతికిందంటే మహిళలు చూపిన చొరవే కారణం. 29వేలమంది రైతులు 34 వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా రాజధాని కోసం ఇచ్చారు. ప్రపంచంలో ఇంత భూమి ఎక్కడా ఇవ్వలేదు. కానీ గత ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడింది. ఇదే అసెంబ్లీలో భూమి ఇచ్చిన రైతులను అవహేళన చేశారు. ఐదేళ్లూ అమరావతి మహిళలు వీర వనితల్లా పోరాడారు. వారి ఇళ్లపై డ్రోన్‌లు ఎగరేసి పైశాచిక ఆనందం పొందారు. వీళ్లు మనుషులు కాదు. న్యాయస్థానం టూ దేవస్థానం పేరుతో తిరుపతి వరకూ కార్యక్రమం నిర్వహిస్తే కనీసం వారికి భోజనానికి దొరక్కుండా ఇబ్బందులు సృష్టించారు. రోడ్డుపైనే తినాల్సిన పరిస్థితి కల్పించారని చంద్రబాబు గత పరిణామాలను ప్రస్తావించారు.

## మహిళలను అన్ని విధాలా ప్రోత్సహించాం

మహిళలను విద్యాపరంగా ప్రోత్సహించేందుకు 1983లో ఎన్టీఆర్ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేశారు. ప్రతి కిలోమీటరుకు ఒక ప్రాథమిక పాఠశాల, ప్రతి 3 కి.మీకు ఒక అప్పర్ ప్రైమరీ, ప్రతి 5 కి.మికు హైస్కూల్, మండలానికో జూనియర్ కాలేజీ, ప్రతి డివిజన్‌కు ఇంజనీరింగ్ కాలేజీ, ప్రతి జిల్లాకో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశాం. 1995లో నేను సీఎం అయ్యాక విద్యా, ఉద్యోగాలు, రాజకీయాల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు పెట్టాలని నిర్ణయించాను. ఆ నిర్ణయాన్ని చాలామంది విమర్శిం చారు. నాడు నేను తీసుకున్న రిజర్వేషన్ల నిర్ణయంతో ఆడబిడ్డలు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారు. వరకట్నం సమస్యలు లేవు. నేడు ఆడపిల్లలకే ఎదురు కట్నాలు ఇస్తున్నారు. 1996లో గ్రూప్ వన్‌కు సెలక్టయిన సూర్యకుమారి ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఆడబిడ్డ పుడితే మహాలక్ష్మిగా భావించి రూ.5 వేలు బ్యాంకులో డిపాజిట్ చేసి 18 ఏళ్ల తర్వాత ఆ డబ్బులను కానుకగా ఇచ్చాను' అని చంద్రబాబు గుర్తు చేశారు.

## 75మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అసెంబ్లీకి వస్తారు

మహిళలను చదువుల దిశగా ప్రోత్సహించేందుకు అనేక చర్యలు తీసుకున్నాం. 8, 9, 10వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేశాం. స్పీకర్‌గా ప్రతిభా భారతికి అవకాశం ఇచ్చి మహిళ లందరినీ గౌరవించాం. నేడు దేశ రాష్ట్రపతి, ఆర్థిక మంత్రి మహిళలే. మన ప్రభుత్వంలో ముగ్గురు మహిళా మంత్రులున్నారు. 175 ఎమ్మెల్యే స్థానాల్లో 21మంది మహిళా ఎమ్మెల్యేలు ఉన్నారు. ఇటీవల దళిత యువతిని ఎమ్మెల్సీ చేశాం. ఎన్టీఆర్ 8 శాతంతో మొదలుపెట్టిన మహిళా రిజర్వేషన్లను నేను 33 శాతానికి చేర్చాను. ఇటీవల మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం లభించింది. రిజర్వేషన్లు అమలైతే చట్టసభలో 75మంది మహిళా ఎమ్మెల్యేలు ఉంటారని చంద్రబాబు వివరించారు.

### మహిళలు సమర్థవంతంగా పనిచేస్తారు

అమెరికాలాంటి దేశాల్లో కూడా నేటికీ మహిళలకు సమానత్వం లేదు. ఉమ్మడి ఏపీలో కండక్టర్లుగా మహిళలను నియమించాం. వాళ్లు సమర్థవంతంగా పనిచేస్తున్నారు. ఇళ్లు, ఇళ్ల స్థలాలు మహిళల పేరుమీదనే ఇచ్చాను. కట్టెల పొయ్యిపై నా తల్లి పడుతున్న కష్టం చూసి దీపం పథకం తెచ్చాను. దేశంలో అత్యధికంగా 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చాం. దీపం-2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నాం. పసుపు కుంకుమ కింద ఒక్కో డ్వాక్రా మహిళకు రూ.10వేల చొప్పున రూ.9,689 అందించాం. స్త్రీ నిధి కింద రూ.4,440 కోట్ల ఆర్థిక సాయం చేశాం. తల్లిబిడ్డా ఎక్స్‌ప్రెస్, ఎన్టీఆర్ బేబీ కిట్స్, తల్లికి వందనం, అన్న అమృత హస్తం, బాలామృతం, బాలికలకు రక్ష, పెళ్లికానుక, గిరి గోరుముద్దలు, ఫుడ్ బాస్కెట్, మహిళలకు 11 రకాల ఉచిత వైద్య పరీక్షలు, మహిళల గౌరవాన్ని కాపాడేందుకు మరుగుదొడ్లు, సామూహిక సీమంతాలు నిర్వహించాం. మహిళల ఆరోగ్యం, భద్రత కోసం అనేక కార్యక్రమాలు తెచ్చాం. తల్లీబిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టామని చంద్రబాబు వివరించారు.

## ఆడవారికి పెత్తనం ఇస్తున్నారని నాపై విమర్శలు చేశారు

డ్వాక్రా సంఘాల స్థాపనతో మహిళా జీవితాల్లో వెలుగులు తెచ్చాం. 8నుంచి 10మంది సంఘంగా ఏర్పడి రూపాయి వారు పొదుపు చేస్తే నేను రూపాయి ఇచ్చేవాణ్ణి. ఆడవారికి పెత్తనం ఇస్తున్నానంటూ నన్ను చాలామంది విమర్శించారు. ఈ 30 ఏళ్లలో డ్వాక్రా, మెప్మా సభ్యులులేని ఇల్లు లేదు. రాజకీయ నేతలు, అధికారులంతా వారిపైనే ఆధారపడుతున్నారు. డ్వాక్రా తెచ్చినందుకు గర్వపడుతున్నాను. ప్రకృతి వ్యవసాయంలో మహిళలు ముందున్నారు. డ్వాక్రా మహిళలపై ఉన్న నమ్మకంతోనే 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాం. 2014-2019మధ్య డ్వాక్రా మహిళలకు రూ.8,500 కోట్లు రుణమాఫీ చేశామని చంద్రబాబు వివరించారు.

## 9 నెలల్లో మహిళకు ఆర్థిక చేయూత

ప్రభుత్వం ఏర్పాటైన తొమ్మిది నెలల్లో 7,338 స్వయం సహాయక సంఘాలను, 18 జిల్లా అర్బన్ సమాఖ్యలను ఏర్పాటు చేశాం. 4,91,221 మంది డ్వాక్రా గ్రూపులకు రూ.4,217 కోట్ల స్త్రీనిధి రుణాలిచ్చాం. బ్యాంకు లింకేజీ ద్వారా 51 లక్షల మందికి గ్రామీణ ప్రాంతాల్లో రూ.29,486 కోట్లు, పట్టణ ప్రాంతాల్లో రూ.లక్షా 4 వేల 578 కోట్లు, అలాగే మెప్మా గ్రూపులకు రూ.13,860 కోట్లు ఇచ్చాం. 44,144 మంది ఎస్సీ, ఎస్టీ మహిళలకు రూ.238 కోట్ల వడ్డీ లేని రుణాలిచ్చాం. మహిళా వీధి వ్యాపారులకు రూ.235 కోట్లు అందించాం. డిజిటల్ మార్కెట్‌లో 9241 మందికి శిక్షణనిచ్చాం. నెల్లూరు జిల్లాలో స్మార్ట్ స్ట్రీట్ వెండింగ్ కింద రూ.9 లక్షలు ఖర్చు చేశాం. విశాఖ, విజయవాడ, మంగళగిరి, ఒంగోలు, పిఠాపురం, కుప్పం, శ్రీకాకుళంలోనూ త్వరలో ప్రారంభిస్తున్నాం. రాష్ట్రంలోని 10 పట్టణాల్లో టిడ్కో లైవ్‌లీ హుడ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాం. రూ.లక్ష కంటే ఎక్కువ ఆదాయం ఉండే లక్ పత్ దీదీ కార్యక్రమంలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో 10 లక్షలమంది మహిళలు పట్టణ ప్రాంతాల్లో 20 లక్షలమంది మహిళలు లక్షాధికారులుగా ఉన్నారు. కోటీ 16 లక్షల డ్వాక్రా సభ్యుల్లో 30 లక్షలమంది లక్ పత్ దీదీ కింద ఉన్నారంటే గర్వంగా ఉంది. రాష్ట్రంలో 2 కోట్ల 50 లక్షలమంది మహిళలు ఉండగా.. వారిలో కోటీ 16 లక్షలమంది డ్వాక్రా సంఘాల్లో ఉన్నారు. 2 లక్షల 74 వేల 680 మెప్మా సంఘాలు ఉండగా వాటిలో 28 లక్షల 10వేల 708 మంది సభ్యులుగా ఉన్నారు. వారంతా రూ.13 వేల 860 కోట్లు బ్యాంకు లింకేజీ ద్వారా సాయం పొందారు. వచ్చే ఏడాదికి 15వేల కోట్ల రుణాలు అందించడం టార్గెట్‌గా పెట్టుకున్నాం. సెర్ప్ కింద డ్వాక్రాలో గ్రామీణ ప్రాంతాల్లో 8 లక్షల 48 వేల 497 సంఘాలు ఉండగా వీటిలో 88 లక్షల 31 వేల 116 మంది సభ్యులున్నారు. వారంతా రూ.33 వేల 942 కోట్లు రుణాలు తీసుకున్నారు. వచ్చే ఏడాదికి రూ.50 వేల కోట్లు రుణాలు టార్గెట్ పెట్టుకున్నాం. రెండూ కలిపి చూస్తే 11 లక్షల 23 వేల 177 సంఘల్లోని కోటీ 16 లక్షల 41 వేలమంది సభ్యులకు... రూ.65 వేల కోట్ల రుణాలిచ్చేందుకు కసరత్తు చేస్తున్నాం. సఖి నివాస్ కింద 23 వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు ఏర్పాటు చేశాం. 4,500మంది అందులో నివాసం ఉంటున్నారు. పబ్లిక్ ప్లేస్‌లలో 304 బేబీ ఫీడింగ్ సెంటర్లు ఏర్పాటు చేశాం. 5 లక్షల 544 మందికి బాలసంజీవని పథకం ద్వారా లబ్ధి చేకూర్చుతున్నాం. ఎన్టీఆర్ స్కిల్‌డెవలప్‌మెంట్ సెంటర్ల ద్వారా కుట్టుమిషన్లు, బ్యూటీ థెరపీ, నర్సింగ్ డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ట్రైనింగ్ ఇస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.

## పింఛన్లలోనూ మహిళలే అధికం

63లక్షల 36 వేల 932 మందికి పెన్షన్లు ఇస్తుండగా అందులో 50 శాతంపైగా మహిళలే. 37 లక్షల 39 వేల 522 మంది మహిళలు పెన్షన్లు అందుకుంటున్నారు. ఒక్క మహిళలకే పెన్షన్ల కింద నెలకు రూ.1,543 కోట్లు ఖర్చు చేస్తున్నాం. లక్షా 77 వేల 523మంది ఒంటరి మహిళలకు పెన్షన్లు ఇస్తున్నాం. గతంలో ఎవ్వరూ ఇలా ఇవ్వలేదు. ఒకప్పుడు భర్త చనిపోతే వితంతు పెన్షన్ అందేదికాదు. ఒంటరి మహిళలకు అండగా నిలబడాలనే ఉద్దేశంతో వితంతు పెన్షన్లు ప్రవేశపెట్టాం. వీరికి నెలకు రూ.72 కోట్లు ఖర్చు చేస్తున్నాం. భర్త చనిపోయిన నెలలోనే పెన్షన్ ఇచ్చిన ఘనత టీడీపీదే. 15లక్షల 82వేల 389మంది వితంతువులకు రూ.685 కోట్లు ఆర్థిక సాయం చేస్తున్నాం. 10 లక్షలమంది మహిళలకు ఉపయోగపడేలా.. రూ.4,400 కోట్ల రుణాలు, సబ్సిడీలు ఇచ్చాం. ఒకే రోజున 3లక్షల 80వేల లావాదేవీలు, రూ.5 కోట్ల విలువైన ఉత్పత్తులు, 35,220 డ్వాక్రా ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో మార్కెట్ చేశామని చంద్రబాబు వివరించారు.

## మహిళలతో 200 అవులెట్‌ల ఏర్పాటు

డ్వాక్రా ఉత్పత్తులు ప్రపంచమంతా అమ్మకాలు సాగిస్తున్నాయి. అరకు కాఫీ అంటే నాకు చాలా ఇష్టం. నేడు గిరిజన ప్రాంతాల్లో తయారుచేసే కాఫీకి అంతర్జాతీయంగా పేరొచ్చిదంటే 30 ఏళ్ల క్రితమే మేం తీసుకున్న చర్యలే కారణం. ఇటీవల ప్రధాని మోదీ అరకు కాఫీపై పెట్టిన ట్వీట్

- (మిగతా వివరాలు 3లో)

## అటవీ అధికారులది

# ముమ్మాటికీ తప్పే

- ప్రభుత్వానికి తెలియకుండా జరిగిన తప్పును మన్నించాలి
- కూల్చిన పలు షెడ్ల పునర్నిర్మాణానికి సొంత నిధులిస్తా
- ఆర్టీసీ బస్సు సర్వీస్ కల్పించేందుకు మంత్రితో మాట్లాడతా
- కాశీనాయన ఆశ్రమ నిర్వాహకులు జీరయ్యస్వామికి మంత్రి లోకేష్ హామీ



అమరావతి(చైతన్య రథం): ప్రభుత్వానికి తెలియకుండానే అటవీశాఖ అధికారుల అత్యుత్సాహంతో కాశీనాయన ఆశ్రమంలో పలు షెడ్ల కూల్చివేతకు పాల్పడ్డారని, ఇది తప్పిదమేనని,ఆశ్రమ నిర్వాహకులు జీరయ్యస్వామికి విద్య ఐటీ మంత్రి నారా లోకేష్ క్షమాపణలు చెప్పారు. అటవీ భూములు, టైగర్ జోన్ కారణంతో ఇటీవల కాశీనాయన ఆశ్రమానికి సంబంధించిన పలుషెడ్లను అటవీ అధికారులు కూల్చివేశారు. దీనిపై పశ్చాత్తాపం వ్యక్తం చేసిన మంత్రి నారా లోకేష్.. ఆశ్రమ నిర్వాహకులు జీరయ్యస్వామితో ఫోన్లో మాట్లాడారు. ప్రభుత్వానికి తెలియకుండా అటవీశాఖ అధికారులు చేసిన తప్పిదానికి మన్నించాలని కోరారు.సమాచారం తెలిసి చాలా బాధపడ్డానని వివరించారు.కూల్చిన షెడ్ల పునర్నిర్మాణానికి సొంత నిధులిస్తానని,ఆర్టీసీ బస్సు సర్వీస్ కల్పించేందుకు రవాణాశాఖా మంత్రితో మాట్లాడతానని జీరయ్యస్వామికి మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు. కాశీనాయన ఆశ్రమం, జ్యోతిక్షేత్రం నిర్వాహకులకు ఎప్పుడు ఏ అవసరంవచ్చినా తనకు ఫోన్ చేయాలని, అండగా ఉండి సమస్యలు పరిష్కరిస్తామని, సాయం అందిస్తామని మంత్రి లోకేష్ భరోసానిచ్చారు.

## మంగళగిరిలో నేడు, రేపు ఐటీ మంత్రి లోకేష్ పర్యటన

అమరావతి (చైతన్య రథం): విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ సొంత నియోజకవర్గమైన మంగళగిరిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. 13, 14 తేదీల్లో మంగళగిరి, యర్రబాలెం గ్రామంలో పర్యటిస్తారు. 13న సాయంత్రం 5.00 గం.లకు మంగళగిరి పట్టణంలోని వీజే కాలేజీ వద్ద టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి కొత్తగా ఏర్పాటుచేసిన సన్‌ఫ్లవర్ హ్యాండ్‌లూమ్స్‌ను ప్రారంభిస్తారు. అదేరోజు అర్ధరాత్రి 11.30 గం.లకు శ్రీలక్ష్మీ నరసింహస్వామి కల్యాణ మహోత్సవంలో సతీసమేతంగా పాల్గొంటారు. 14న ఉదయం 11.00 గం.లకు యర్రబాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో పునరుద్ధరించిన గోశాలను ప్రారంభిస్తారు. సాయంత్రం 4.00 గం.లకు మంగళగిరిలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి దివ్య రథోత్సవంలో పాల్గొంటారు.

## ఫీజు పోరు పేరు పెట్టి..

# యువత పోరుగా మార్చారు

- ఏ అంశంపై పోరాడుతున్నారో వైసీపీకే స్పష్టత లేదు
- రీయింబర్స్‌మెంట్ బకాయిలు వారే పెట్టి ధర్నాలు చేస్తున్నారు
- శాసనమండలిలో మంత్రి నారా లోకేష్ ధ్వజం

అమరావతి (చైతన్య రథం): వైసీపీనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టి.. ఇప్పుడు వారే ధర్నాలు చేస్తున్నారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. శాసనమండలిలో ఉద్యోగాల కల్పన, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల అంశంపై వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానానికి పట్టుబట్టారు. మండలి ఛైర్మన్ వాయిదా తీర్మానాన్ని తిరస్కరించారు. దీంతో వైసీపీ సభ్యులు ప్రశ్నోత్తరాలను అడ్డుకున్నారు. దీనిపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. అన్ని విషయాలపై చర్చకు సిద్ధం. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉద్యోగాలు, ఉపాధి కల్పనపైనా చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గత ప్రభుత్వ బకాయిలపైనా చర్చకు సిద్ధంగాఉన్నాం. ఫీజు పోరు అని పేరుపెట్టి.. యువత పోరుగా పేరు మార్చడం వింతంగా ఉంది. బయట నవ్వుకుంటున్నారు. ఏ విషయంపై పోరాడుతున్నారో వైసీపీకి స్పష్టత లేదు. ఒక పెద్దాయన నాతో చెప్పాడు.. ఓ వ్యక్తిని హిందూపూర్ కోర్టుకు తీసుకెళ్లగా జడ్జి ముందు బోరున ఏడ్చాడు. నాకు తల్లిదండ్రులు లేరు, నాకు అన్యాయం జరుగుతోంది, నన్ను క్షమించండి అని వేడుకున్నాడు. ఎందుకు అమాయకుడిని తీసుకువచ్చి ఇబ్బందులు పెడుతున్నారని జడ్జి పోలీసులను అడిగారు. అప్పుడు తల్లిదండ్రులను చంపింది ఇతనే అని పోలీసులు చెబుతారు. జగన్‌రెడ్డి తీరు కూడా ఇదేవిధంగా ఉంది. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.4,271 కోట్లు పెట్టి వారే ధర్నా చేస్తారు. కరెంట్ ఛార్జీలు వారేపెంచి వారే ధర్నా చేస్తారు. ఎందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టారో సమాధానం చెప్పాలి. దీనిపై చర్చకు సిద్ధం. స్వల్పకాలిక చర్చ కూడా ఉంది. అన్ని అంశాలు చర్చిద్దాం. వైసీపీ హయాంలో ఎన్ని ఉద్యోగాలు పోయాయో చర్చిద్దామన్నారు. వైసీపీ సభ్యులు నిరసనకు దిగడంతో మండలి ఛైర్మన్ సభను పది నిమిషాల పాటు వాయిదా వేశారు.



## ప్రైవేటు పాఠశాలల్లో 1,25 లక్షలమంది టీచర్లు

- విద్యాశాఖ జారీచేసిన జీవో నెం.1 ద్వారా వేతనాలు వర్తింపు
- శాసనమండలిలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో మొత్తం 1,25 లక్షలమంది ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వివరాలు, వారికి ఏ మార్గదర్శకాల ప్రకారం జీతాలు చెల్లిస్తున్నారు, ప్రైవేటు ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై శాసనమండలిలో కే.ఎస్ లక్ష్మణరావు, ఇళ్లా వెంకటేశ్వరరావు, బొర్రా గోపీమూర్తి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. 01-01-1994 తేదీన విద్యాశాఖ జారీచేసిన జీవో నెం.1 ద్వారా ప్రైవేటు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల వేతనాలు వర్తిస్తాయని, జీవోలోని నిబంధనలు అమలుచేయాలని సంబంధిత అధికారులకు సూచనలు జారీచేయడం జరిగిందని మంత్రి వివరించారు.

# అతివకు అవకాశమిస్తే.. మహాశక్తే!

(2వ పేజీ తరువాయి)

ప్రజల్లోకి బాగా వెళ్లింది. నాంది ఫౌండేషన్ కింద అరకు కాఫీ ప్యారిస్‌లో పెట్టారు. దాన్ని మహేంద్రా గ్రూప్ ఛైర్మన్ ఆనంద్ మహేంద్రా హ్యాండిల్ చేస్తున్నారు. ఇటీవల మన తెలుగువ్యక్తి వర్మ.... నేచర్ అరకు కాఫీని ప్రపంచమంతా ప్రమోట్ చేస్తున్నాడు. 200 వరకూ అరకు కాఫీ అవుట్ లెట్స్ పెట్టేందుకు డ్వాక్రా సంఘాలతో ఎంవోయూ చేసుకున్నారు. అరకు కాఫీ, ఫిల్టర్ కాఫీ, చాక్లెట్లువంటివి ఉత్పత్తి చేస్తున్నారు. కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు చొరవతో పార్లమెంటులో అరకు కాఫీ స్టాల్ పెట్టారు. మన అసెంబ్లీలో కూడా పెట్టాలని స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ను కోరుతున్నాను. అరకు కాఫీని ఆర్గానిక్ కాఫీగా ప్రమోట్ చేస్తామని చంద్రబాబు అన్నారు.

## మహిళల కోసం 24 ఒప్పందాలు

మహిళలను పారిశ్రామివేత్తలుగా తయారుచేసేందుకు 24సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. వ్యవసాయ, వ్యవసాయేతర ఉత్పత్తులపై డ్వాక్రా మహిళలకు శిక్షణ ఇవ్వడానికి ఒప్పందం జరిగాయి. అమూల్‌వలే... మహిళలు తయారుచేసే ఉత్పత్తులకు ఒక బ్రాండ్ తీసుకొచ్చి ప్రమోట్ చేస్తే అంతర్జాతీయంగా మంచి పేరు వస్తుంది. మన ఆడబిడ్డలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచంలోని అన్ని మార్కెట్‌లో పెడతాం. బనానా ఫైబర్‌తో బ్యాగులు, శారీస్, బొమ్మలు తయారు చేస్తున్నారు. గుర్రపు డెక్కతో కూడా బ్యాగులు తయారు చేస్తూ సంపద సృష్టిస్తున్నారు. ర్యాపిడోతో ఒప్పందం చేసుకున్నాం. వెయ్యి ఎలక్ట్రిక్ వాహనాలను మహిళలే నడపనున్నారు. దీని ద్వారా మహిళలకు అదనపు ఆదాయం వస్తుంది. హోం ట్రయాంగిల్ యాప్ ద్వారా మహిళలకు ఆన్‌లైన్ ట్రైనింగ్ ఇప్పిస్తాం. నేషనల్ అప్రన్ షిప్ స్కీమ్‌కింద 25వేలమందికి ఎంపిక చేసి శిక్షణ ఇప్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. అలీప్ సంస్థ విజయవాడ, అనాకపల్లి, కుప్పంలో ఇండస్ట్రియల్ పార్క్ పెట్టనున్నారు. లక్షా 50 వేల మందికి కుట్టుమిషన్లు ఇప్పిస్తున్నాం. 42 వేలమంది ఆశా వర్కర్లకు గ్రాట్యుటీ చెల్లిస్తున్నాం. పదవీ విరమణ వయసు 62 ఏళ్లకు పెంచాం. 55 వేలమంది అంగన్వాడీ కార్యకర్తలు, 48వేల మంది అంగన్వాడీ ఆయాలకు గ్యాట్యుటీ పెంపుకు నిర్ణయం తీసుకున్నాం. ప్రభుత్వోద్యోగులు ఎంతమంది పిల్లలను కన్నా ప్రసూతి శెలవులు ఇస్తాం. ఉగాది పర్వదినాన పీ4 ప్రారంభిస్తున్నాం. పీ3 ద్వారా సంపద సృష్టించాం. పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 తెస్తున్నాం. ఆర్థికంగా ఉన్నతిలో ఉన్న 10 శాతం మంది కింద ఉన్న 20 శాతం మందిని దత్తత తీసుకుని అండగా నిలవాలి. ప్రతి ఎమ్మెల్యే కనీసం వెయ్యి మంది డ్వాక్రా, మెప్మా సంఘాలను ఏడాదిలోగా పారిశ్రామిక వేత్తలుగా తయారుచేసే బాధ్యత తీసుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

## ఎక్కడున్నా పట్టుకొచ్చి శిక్షిస్తాం

మహిళా భద్రతకు 13 రకాల ఫీచర్స్‌తో శక్తి యాప్ తెచ్చాం. 164 శక్తి టీమ్స్ ఏర్పాటు చేశాం. డ్రగ్స్, గంజాయిలేని రాష్ట్రంగా ఏపీని తయారుచేస్తాం. మహిళా భద్రత, హక్కులు, గౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. మారుమూల పల్లెలో ఉండే ఆడబిడ్డ పట్టణాలకు వచ్చి గౌరవంగా ఉద్యోగం చేసుకునేలా చేస్తాం. గత ప్రభుత్వంలో ఒక్కసారైనా ప్రజా సమస్యలపై చర్చించలేదు. ఇది గౌరవ సభ కాదు కౌరవ సభ... నేను ముఖ్యమంత్రి అయ్యాక సభను హుందాగా నడుపుతానని చెప్పాను. ఎవ్వరైనా ఆడబిడ్డల జోలికొస్తే అలాంటి సైకోలను వదిలిపెట్టను. సోషల్ మీడియాలో ఇష్టానుసారం మాట్లాడితే ప్రపంచంలో ఎక్కడున్నా పట్టుకొచ్చి శిక్షిస్తాం. చిత్తూరులో ఒక ఇంటిలో దొంగతనం కేసును రెండున్నర గంటల్లో ఛేదించిన పోలీసులను అభినందిస్తున్నానని చంద్రబాబు అన్నారు.

## బాల్య వివాహాలను అరికడతాం

ఎన్నికల్లో ఇచ్చిన హామీమేరకు దీపం కింద మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. 96లక్షల 66వేల 552మందికి గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. రూ.753 కోట్లు ఇందుకోసం ఖర్చు చేస్తున్నాం. ఎందరు పిల్లలుంటే అందరికీ మే నెలలో తల్లికి వందనం ఇస్తాం. 2047 వరకూ మన దేశానికి ఇబ్బంది లేనప్పటికీ జనాభా తగ్గుదల ఆందోళన కలిగిస్తోంది. సింగపూర్ వంటి దేశాలు ఇతర దేశాల్లోని నిపుణులను దిగుమతి చేసుకుంటున్నారు. ఒకప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువ ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో అర్హత లేదన్నాం. ఇప్పుడు ఇద్దరు పిల్లలకంటే తక్కువ ఉంటే పోటీకి అర్హులు కాదని బిల్లు తేవాల్సి ఉంది. సంపదకు, జనాభాకు వైరుధ్యం ఉంది. డబ్బున్నవాళ్లంతా ఇండస్ట్రీ పెట్టడం తేలిక. పిల్లలను కని పెంచడం కష్టమంటున్నారు. ఒకప్పుడు ఎయిడ్స్ గురించి మాట్లడాలంటే సిగ్గుపడేవాళ్లు. బ్రేక్ సైలెన్స్ -టాక్ అబౌట్ ఎయిడ్స్ అని దేశంలో నేనే మొదట చెప్పాను. ప్రజల్లో చైతన్యం తెచ్చాం. చాలావరకూ ఎయిడ్స్‌ను కంట్రోల్ చేశాం. ప్రతి ఆడబిడ్డ ఇద్దరుకంటే ఎక్కువమందిని కనాలి. ప్రతి ఆఫీస్‌లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. మహిళలకు శానిటరీ నాప్కిన్లు అందిస్తాం. సిజేరియన్లు ఎక్కువయ్యాయి. వీటికితోడు ట్యుబెక్టమీ ఆపరేషన్లు కూడా వెంటనే చేయడంతో మహిళల ఆరోగ్యం దెబ్బతింటోంది. దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపీలో 70 శాతం సిజేరియన్లు జరుగుతున్నాయి. నార్మల్ డెలివరీస్‌ను ప్రోత్సహించాలి. ప్రజల్లో చైతన్యం తెచ్చి బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టాలి. డ్వాక్రా మహిళలు తీసుకునే రూ.60 వేల కోట్ల రుణాల్లో 30 వేల కోట్లు ఉత్పత్తులపై పెడితే భారీగా ఆదాయం వస్తుంది. ప్రతి ఇంటి నుంచి ఒక ఎంటర్‌ప్రెన్యూర్ ఉండాలి. ప్రోత్సహించాలేకానీ ఓ శక్తిగా డ్వాక్రా మహిళలు తయారవుతారని చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

## వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఏపీ మా లక్ష్యం

గత పాలకుల విధ్వంసంతో ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. ఇది ప్రజా ప్రభుత్వం. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యంగా ముందుకెళు_న్నాం. సరస్వతీ సిమెంట్స్ విషయంలో జగన్‌రెడ్డి, విజయమ్మ ఒక అగ్రిమెంట్ చేసుకున్నారు. 2021లో 51.01 షేర్లు విజయమ్మకు ట్రాన్స్‌ఫర్ చేయాలని అగ్రిమెంట్ చేసుకున్నారు. 2024లో విజయమ్మకు షేర్స్ ట్రాన్స్‌ఫర్ కాగా వాటిని ఆమె కూతురికి ఇచ్చింది. దానిపై జగన్‌రెడ్డి కేసు వేశాడు. విజయమ్మ మళ్లీ కోర్టుకు వెళ్లి అఫిడవిట్ వేసింది. ఆడబిడ్డలకు ద్రోహం చేయడం నేరం కాదా? ఇదో కేస్ స్టడీ. ప్రజల్లో చైతన్యం తేవాలనే ఈ విషయం చెబుతున్నాను. తల్లి, చెల్లికి న్యాయం చేయని వ్యక్తి రాష్ట్రానికి ఏంచేస్తాడు? ప్రతి ఎమ్మెల్యే తన నియోజకవర్గంలో ఒక వెయ్యిమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారుచేయాలి. ఇది బాధ్యతగా తీసుకోవాలి. ప్రభుత్వం ఇచ్చే చేయూతను అందిపుచ్చుకుని డ్వాక్రా సభ్యులు ముందుకెళ్లాలి. వెల్తీ, హెల్తీ, హ్యాపీ ఏపీ లక్ష్యంగా ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు అసెంబ్లీలో ఉద్ఘాటించారు.

చైతన్యరథం

# విద్యా శాఖ భారం కాదు, బాధ్యత

- ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను ప్రపంచానికి పరిచయం చేద్దాం
- లెర్నింగ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మోడల్ తీసుకువస్తాం
- విద్యావ్యవస్థలో సంస్కరణలు ఉమ్మడి బాధ్యత కావాలి
- పదేళ్లలో జరగని సంస్కరణలు 9 నెలల్లోనే చేపట్టాం
- ఐదేళ్లలో 12 లక్షలమంది సర్కారీ చదువుకు దూరమయ్యారు
- ఉపాధ్యాయులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేస్తాం
- రూ.4,271 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వైసీపీ చలవే
- బాధ్యత తీసుకుని.. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు చెల్లిస్తాం
- విద్యారంగ సంస్కరణలపై మండలిలో మంత్రి నారా లోకేష్



అమరావతి (చైతన్య రథం): కలిసికట్టుగా ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌ను ప్రపంచానికి పరిచయం చేద్దామని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. విద్యాశాఖ తనకు భారం కాదు, బాధ్యతని పేర్కొన్నారు. విద్యారంగంలో సంస్కరణలపై మండలిలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. ఏ శాఖ కావాలని ముఖ్యమంత్రి అడిగినప్పుడు కఠిన శాఖ ఇవ్వాలని కోరానని, అందులో భాగంగా తానే విద్యాశాఖను ఎంచుకున్నానని మంత్రి లోకేష్ వివరించారు. అసమానతలు పోవాలంటే విద్యతోనే సాధ్యమని చెప్పానని, తాను ఏ బాధ్యతలు తీసుకున్నా అసలు పరిస్థితి ఏంటి? ఏం జరుగుతోంది? ఏం మార్పులు చేయాలనేది చూస్తానని అన్నారు. తాను మంత్రి అయిన తర్వాత విద్యాశాఖ అధికారులను అడిగిన మొదటి ప్రశ్న ప్రభుత్వ పాఠశాలల్లో ఎంతమంది పిల్లలు చదువుతున్నారని. ఇందుకు ఆరు నెలల సమయం పట్టింది. మళ్లీ ఎవరో రాసిన లెక్కలు చెప్పడం కాదు.. ఆన్‌లైన్‌లో తెలియాలని చెప్పా. అది చూసిన తర్వాత నిజంగా బాధేసింది. గడచిన ఐదేళ్లలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. ఇది రికార్డ్. పాఠశాల విద్య, జూనియర్ కళాశాలలను కలిపి చెప్పిన లెక్క ఇది. ఇందుకు ప్రధాన కారణం జీవో 117. మన సమస్యలను మనమే పరిష్కరించుకోవాలి. ప్రతిపక్ష నేతలు కూడా ఉంటే బాగుండేది. చర్చ జరగాలి. చర్చ జరిగితేనే వాస్తవాలు బయటకు వస్తాయి. జీవో 117 వల్ల పదిమంది కంటే తక్కువ మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలు టీడీపీ హయాంలో 1,215 ఉంటే.. వైసీపీ హయాంలో 5,500 పాఠశాలలకు పెరిగాయి. 20 మంది కంటే తక్కువ విద్యార్థులున్న పాఠశాలలు గతంలో 5,520 ఉంటే... అది 13,720కి పెరిగాయి. ఏకోపాధ్యాయ పాఠశాలలు 12,512కి పెరిగాయి. డేటా కోసం ఎందుకు ఇంత సమయం పడుతుందని మీరందరూ అడగవచ్చు. కావాలని రికార్డులను గత ప్రభుత్వం తారుమారు చేసింది. డ్రాప్‌బాక్స్‌లో లక్షమంది విద్యార్థులను ఉంచారు. వీరంతా 17 ఏళ్లకంటే ఎక్కువ వయస్సున్న వారు. ఎన్‌రోల్‌మెంట్ చూపించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం వాస్తవాలకు దూరంగా పనిచేసింది. దీనివల్ల 12.5 శాతానికి డ్రాప్ అవుట్ రేట్ పెరిగిందని మంత్రి లోకేష్ వివరించారు.

## వైసీపీ పాలనలో ఫౌండేషన్ న్యూమరసీ స్కిల్స్ పడిపోయాయి

అందరూ సర్వేల గురించి మాట్లాడుతున్నారు. ఎన్ఏఎస్ సర్వే ప్రకారం 2017నుంచి 2021 వరకు 3వ తరగతి లాంగ్వేజ్‌లో టీడీపీ ప్రభుత్వంలో మొదటి స్థానంలో ఉంటే.. 2021కి వచ్చేనాటికి 27వ స్థానానికి పడిపోయాం. పదోతరగతి మ్యాథ్స్ సబ్జెక్టుకు వస్తే.. మనం మొదటి స్థానంనుంచి 12వ స్థానానికి, సైన్స్ మొదటి స్థానంనుంచి 15వ స్థానానికి పడిపోయాం. ఇంగ్లీష్ ఏకంగా 4వ స్థానం నుంచి 14వ స్థానానికి దిగజారాం. ఏఎస్ఈఆర్ సర్వే ప్రకారం ఐదో తరగతి విద్యార్థులు రెండో తరగతి పాఠ్య పుస్తకాన్ని 2018లో 57శాతం మంది చదవగా.. అది 37శాతానికి పడిపోయింది. 8వ తరగతి విద్యార్థులు కూడా గతంలో 78శాతం మంది రెండో తరగతి పాఠ్యపుస్తకాన్ని చదవగా.. నేడు 53శాతానికి పడిపోయింది. 90 శాతం మంది ముడో తరగతి విద్యార్థుల్లో ఫౌండేషన్ న్యూమరసీ స్కిల్స్ లేవని లోకేష్ వివరించారు.

## సీబీఎస్ఈ విధానంపై ఎలాంటి కసరత్తు చేయలేదు

మండలిలో నిరసన తెలుపుతూ సీబీఎస్ఈ, టోఫెల్, ఐబీ గురించి మాట్లాడారు. నేను కూడా సీబీఎస్ఈ స్టూడెంట్‌నే. ఇందుకు చాలా కసరత్తు అవసరం. గత ప్రభుత్వం ఎలాంటి సన్నద్ధత లేకుండా వెయ్యి పాఠశాలల్లో సీబీఎస్ఈ ప్రవేశపెట్టారు. ఉపాధ్యాయులకు ఎలాంటి శిక్షణ ఇవ్వలేదు. విద్యార్థులను సన్నద్ధం చేయలేదు. మాక్‌టెస్ట్ పెడితే 90శాతం మంది విద్యార్థులు కనీసం ఒక సబ్జెట్‌లో ఫెయిల్ అయ్యారు. అందుకే అందరినీ సన్నద్ధంచేసిన తర్వాతనే సీబీఎస్ఈ విధానానికి వెళ్లాలనేది ప్రభుత్వ లక్ష్యం. టోఫెల్ అమలుచేసేందుకు ఆ సంస్థకు రూ.59 కోట్లు చెల్లించారు. పిల్లలు ఇబ్బంది పడ్డారు. ఐబీ విషయానికి వస్తే మధ్యంతర నివేదికకే రూ.5కోట్లు వృధా చేశారు. ఏ నిర్ణయం తీసుకున్నా అందరితో చర్చించాల్సిన అవసరం ఉందని లోకేష్ స్పష్టం చేశారు.

## టీచర్లపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తేస్తాం

గత ప్రభుత్వం ఉపాధ్యాయులను ఎన్నో రకాలుగా అవమానించింది. ఏకంగా మద్యం షాపుల ముందు కాపలా పెట్టింది. ప్రశ్నిస్తే కేసుల పేరుతో వేధించారు. గతంలో పెట్టిన అక్రమ కేసులు ఉపసంహరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. 2022లో 1,570 మంది ఉపాధ్యాయులను నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేశారు. 45 యాప్‌లు తీసుకువచ్చారు. దీంతో ఉపాధ్యాయులు ఇబ్బంది పడ్డారు. టాయిలెట్ క్లీనింగ్ దగ్గర యాప్ తొలగించాం. మిగతా యాప్‌ల భారాన్ని తగ్గిస్తాం. సింగిల్ ఫ్లాట్‌ఫాం తీసుకువస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## కేంద్ర నిధులకు మ్యాచింగ్ గ్రాంటూ ఇవ్వలేదు

నాడు-నేడు కింద మొదటి విడత పనులు పూర్తిచేసేందుకు రూ.881 కోట్లు అవసరం. నాడు-నేడులో బెంచ్‌లు అందించిన పాఠశాలలను 117 జీవో ద్వారా మూసివేశారు. కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్ష అభియాన్ కింద రూ.900కోట్లు మౌలిక సదుపాయాలకు కేటాయిస్తే.. గత వైసీపీ ప్రభుత్వం మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వలేదు. ఆక్స్‌ఫర్డ్ తెలుగు డిక్షనరీ తీసుకువస్తే జగన్‌రెడ్డి మ్యానిఫెస్టో ఫోటో పెట్టారు. బెల్ట్‌లను కూడా వదల్లేదు. చిక్కీలపైనా జగన్‌రెడ్డి ఫోటో ముద్రించారు. పిల్లలు చదువుకుం టున్న నోట్‌బుక్స్‌పై జగన్‌రెడ్డి ఫోటోపెట్టారు. ఇంటర్ మొదటి సంవత్సరం బోటనీ పుస్తకంపై జగన్‌రెడ్డి ఫోటో ముద్రించారు. లక్ష్మీపార్వతీ సందేశం ఒక పేజీలో ముద్రించారు. ప్రిన్సిపల్ సెక్రటరీ సందేశం కూడా ఒక పేజీలో ముద్రించారు. ఇంటర్‌లోనే మొత్తం 18 పేజీలు ఈవిధంగా ముద్రించారు. వీటిని తొలగించడంతో రూ.30లక్షలు ఆదా అయ్యాయి. గుడ్లను కూడా వదిలిపెట్టలేదని మంత్రి లోకేష్ ఎద్దేవా చేశారు.

## పారదర్శకంగా టెండర్లు

పారదర్శకంగా టెండర్లు నిర్వహించాం. ఒక్క స్కూల్ కిట్లలోనే వచ్చే ఐదేళ్లలో రూ.300కోట్ల రూపాయలు ఆదా చేయనున్నాం. 9.4శాతం ధరలు తగ్గించాం. ఎక్కడా రాజకీయ నేతల ఫోటోలు పెట్టలేదు. ఎవరి సందేశాలు లేవు. మంచి నాణ్యతతో రెండువైపు ప్రింటింగ్ చేసి స్కూల్ యూనిఫామ్స్ అందిస్తున్నాం. పొలిటకల్ రంగులు ఎక్కడా లేవు. గత ప్రభుత్వం బ్యాగులను కూడా వదిలిపెట్టలేదు. జగన్‌రెడ్డి పేరు రాసుకున్నారు. సర్వేపల్లి రాధాకృష్ణ పేరుతో స్కూల్ కిట్స్ అందజేస్తున్నాం. ఎక్కడా మాపార్టీ రంగులు లేవు. ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలో ఎక్కడా మా ఫోటోలు, రంగులు లేవు. ఎక్కడా రీసైక్లింగ్ అవ్వకూడదని చిక్కీల్లో కేవలం ప్రభుత్వ లోగో పెట్టాం. బెల్ట్‌పై డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ పేరు ముద్రించామని వివరించారు.

## ఎక్కడా రాజకీయ నేతల ఫోటోలు లేవు

పుస్తకాల బరువు తగ్గించేందుకు చర్యలు తీసుకున్నాం. మహారాష్ట్ర వెళ్లి పరిశీలన చేశాం. మొదటి తరగతి ఫస్ట్ సెమ్‌కి రెండే రెండు పుస్తకాలు ఇవ్వనున్నాం. సెకెండ్ సెమ్‌కు రెండు పుస్తకాలు ఇస్తాం. గతంలో 8 పుస్తకాలు ఇచ్చేవారు. వీటిని నాలుగు చేశాం. అన్ని తరగతుల్లో తగ్గించాం. ప్రభుత్వ లోగో తప్ప ఎక్కడా రాజకీయ నేతల ఫోటోలు లేవు. చిక్కీల్లో ఐదేళ్లలో రూ.240 కోట్ల రూపాయలు ఆదా చేస్తున్నాం. కోడిగుడ్ల రవాణలో రూ.144 కోట్లు ఆదా చేస్తున్నాం. గత ప్రభుత్వం సుమారు రూ.352 కోట్ల బకాయిలు పెట్టారు. గుడ్లకు రూ.200 కోట్లు, చిక్కీలకు రూ.60 కోట్లు, ఆయా, నైట్ వాచ్‌మెన్‌లకు రూ.65 కోట్లు, క్లీనింగ్ మెటీరియల్స్‌కు రూ.22 కోట్ల రూపాయలు బకాయిలు పెట్టింది. అవన్నీ కూటమి ప్రభుత్వం చెల్లించింది. గత ప్రభుత్వం ట్యాబ్‌ల కోసం రూ.1300 కోట్లు వృధా చేసింది. సూపర్ విజన్‌తో ప్రభుత్వ పాఠశాలల్లో డెస్క్ టాప్ కంప్యూటర్లు అందజేస్తామని లోకేష్ వివరించారు.

## కూటమి హయాంలో ఇంటర్ ప్రవేశాలు పెరిగాయి

కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదిలోనే జూనియర్ కాలేజీల్లో 16.61 శాతం ప్రవేశాలు పెరిగాయి. ఇంటర్ మొదటి సంవత్సరంలో గత టీడీపీ ప్రభుత్వ పాలనలో ఉత్తీర్ణత 42శాతంఉంటే.. వైసీపీ ప్రభుత్వంలో 30శాతానికి పడిపోయింది. రెండో ఏడాదిలో 58 శాతం ఉంటే.. వైసీపీ హయాంలో 39శాతానికి పడిపోయింది. ఇంటర్ విద్యార్థులకు స్కూల్స్ కిట్స్‌ను, మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేశారు. హైస్కూల్ ప్లస్ వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడ్డారని లోకేష్ అన్నారు.

## కుటుంబీకులు, కార్యకర్తలను వీసీలుగా నియమించారు

ఉన్నత విద్య విషయానికి వస్తే 2014నుంచి 2019 వరకు ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో 200లోపు ర్యాంకుల్లో ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు 9 ఉండగా.. నేడు 5కి పడిపోయాయి. 2019లో ఏయూ యూనివర్సిటీ 29వర్యాంకులో ఉంటే..నేడు 41వ ర్యాంకుకు పడిపోయింది. ఎస్వీయూ 72 నుంచి 100-150 మధ్య పడిపోయింది. ఏఎన్‌యూ అసలు ర్యాంకింగ్‌కు ఎంపిక కాలేదు. 2024లో 97వ స్థానానికి వచ్చింది. జేఎన్టీయూ అనంతపూర్, కాకినాడ, ఎస్కేయూ, పద్మావతి మహిళా యూని వర్సిటీలు ర్యాంకింగ్‌కు ఎంపిక కాలేదు. ఇందుకుకారణం జగన్‌రెడ్డి, కుటుంబసభ్యులు, పార్టీ కార్యకర్తలను ఏకంగా వీసీలుగా నియమించారు. ఏయూ యూనివర్సిటీ వీసీగా ప్రసాద్‌రెడ్డి, ఎస్వీ యూ యూనివర్సిటీ వీసీ ఏకపక్షంగా వ్యవహరించారు.

## వీసీల నియామకంలో పారదర్శకంగా వ్యవహరించాం

వీసీల నియామకంలో పారదర్శకంగా వ్యవహరించాం. ఐఐటీ ఖరగ్‌పూర్, ఎన్ఐటీ వరంగల్‌లో పనిచేసిన వారిని వీసీలుగా నియమించాం. అద్భుతమైన వైస్ ఛాన్సలర్స్‌ను జల్లెడపట్టి తీసుకువచ్చాం. పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీకి మన వైఎస్ ఛాన్సలర్‌ను తీసుకెళ్లారు. వీసీలుగా ఉన్నవారు ఎవరూ నా బంధువులు కాదు. నా మిత్రులు కాదు. ఒక్కసారి కూడా ఫేస్ టూ ఫేస్ కలవలేదు. విశ్వవిద్యాలయాలకు పూర్వవైభవం తీసుకువస్తాం. అందులో భాగంగానే వీసీల నియామకం చేప్టటాం. ఐఐఐటీలకు గవర్నర్ ఛాన్సలర్‌గా ఉంటారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రిని చాన్సలర్‌గా చేసే ప్రయత్నం చేశారు. దానిని రద్దు చేశాం. తిరిగి గవర్నర్‌కే ఆ బాధ్యత అప్పగించామని లోకేష్ వివరించారు.

## రూ.4,271 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టారు

గత ప్రభుత్వం ట్యూషన్ ఫీజు రూ.2,832 కోట్లు బకాయిలు పెట్టారు. హాస్టల్ ఫీజు రూ.989 కోట్లు బకాయిలు పెట్టారు. పీజీ ఫీజురీయింబర్స్ మెంట్ రూ.450 కోట్లు బకాయిలు పెట్టారు. మొత్తం రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టారు. గత ప్రభుత్వ బకాయిల విషయంలో.. మన ప్రభుత్వం తప్పనిసరిగా దశలవారీగా ఫీజులు చెల్లించే బాధ్యత తీసుకుంటుంది. పీజీ ఫీజు రీయింబర్స్ మెంట్ తిరిగి ప్రారంభిస్తాం. ఎయిడెడ్ వ్యవస్థపై ఆనాడు కలిసికట్టుగా పోరాడాం. ఆనాడు పోలీసులను పంపి విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయించారు. జగన్ రెడ్డి నిర్వాకంతో ఎయిడెడె లో సుమారు 1,100 మంది ఉపాధ్యాయులు ఇబ్బందులు పడ్డారు. దీనికి ప్రత్యామ్నాయం తీసుకువస్తాం.

## గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పడిపోయింది

ప్రైవేటు విశ్వవిద్యాలయాలు రావాలంటే జాయింట్ కొలాబరేషన్ డిగ్రీ ఉంటేనే ఇవ్వొచ్చు. అది కూడా టాప్-100 యూనివర్సిటీ ఉంటేనే ఇవ్వొచ్చని నిబంధన పెట్టారు. దీనివల్ల అనేక విదేశీ విశ్వవిద్యాలయాలు రాష్ట్రానికి రావాలంటే ఇబ్బంది పడుతున్నాయి. ఇదంతా గత ప్రభుత్వ నిర్వాకం. కేంద్ర ప్రభుత్వం సమర్థ్, స్వయం ప్లస్ తీసుకువచ్చింది. దీనిని అమలుచేయలేదు. వీటిన్నింటి వల్ల మన గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో పడిపోయింది. తమిళనాడులో 47, ఢిల్లీలో 46 శాతం ఉంటే.. ఏపీలో 36శాతానికి పడిపోయింది. రీసెర్చ్, ఇన్నోవేషన్‌లో పేటెంట్ ఫైలింగ్స్ తమిళనాడులో 7,600 చేస్తే మనం కేవలం 1400 చేస్తున్నాం. పీహెచ్‌డీ చదువుతున్న వారిలో తమిళనాడులో 26వేలమంది ఉంటే.. ఏపీలో కేవలం 5,600మంది మాత్రమే ఉన్నారని మంత్రి వివరించారు.

## ఐటీఐ, పాలిటెక్నిక్‌లకు భవనాలు నిర్మిస్తాం

పాలిటెక్నిక్‌ల విషయానికి వస్తే.. ప్రవేశాలు గతంలో 81 శాతం ఉంటే వైసీపీ హయాంలో 69శాతానికి పడిపోయాయి. పాలిటెక్నిక్‌లో నాణ్యత లేకుండా పోయింది. 21 ఐటీఐలకు, 12 పాలిటెక్నిక్‌లకు ప్రభుత్వ భవనాలు లేవు. కొన్నింటికి భూములు లేవు, కొన్నింటికి సిబ్బంది కొరత ఉంది. ప్రజాప్రతినిధుల సహకారంతో

- (మిగతా వివరాలు 5లో)

### కార్పొరేట్‌కు దీటుగా మంగళగిరిలో

# 100 పడకల ఆస్పత్రి నిర్మాణం

## దేశంలోనే అత్యుత్తమంగా నిర్మాణం చేపట్టాలన్న మంత్రి లోకేష్

అమరావతి (చైతన్య రథం): మంగళగిరి సమీపంలోని చినకాకాని వద్ద ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వంద పడకల ఆసుపత్రి కార్పొరేట్ హాస్పటల్‌కు దీటుగా అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. మంగళగిరిలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణంపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్షించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... శంకుస్థాపన రోజు నుండి ఏడాదిలోగా పనులు పూర్తయ్యేలా లక్ష్యం పెట్టుకొని పక్కా ప్రణాళికతో పనులు చేపట్టాలన్నారు. మంగళగిరి హాస్పటల్ నిర్మాణం దేశంలోనే అత్యుత్తమంగా ఉండాలని సూచించారు. మంగళగిరి నియోజకవర్గ నలుమూలల నుంచి హాస్పటల్‌కు వచ్చే పేషెంట్లు, వారి బంధువులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సీటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసర రోగులకు అవసరమైన లిఫ్ట్ సదుపాయం, విశాలమైన వాహనాల పార్కింగ్ ఉండాలని సూచించారు. గ్రౌండ్ ఫ్లోర్, ఫస్ట్ ఫ్లోర్ కలిపి 1,14,075 చదరపు అడుగుల్లో విశాలంగా హాస్పటల్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న ఆసుపత్రుల తరహాలో నిర్మాణాలు చేపట్టాలని, ఆసుపత్రిలో వైద్య సేవలు పొందేందుకు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. డాక్టర్లు, పేషంట్లు, విజిటర్స్‌కు సౌకర్యవంతంగా ఉండేలా జోన్లు ఉండాలని అధికారులకు సూచించారు. సమావేశంలో ఏపీఎమ్ఎస్ఐడీసీ



(ఆంధ్రప్రదేశ్ వైద్య విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, సీఈ జి సుధాకర్ రెడ్డి, ఎస్ఈ వి చిట్టిబాబు, ఈఈ సీవీ రమణ, భార్గవ్ గ్రూప్ అధినేత భార్గవ్, భార్గవ్ గ్రూప్ చీఫ్ ఆర్చిటెక్చర్ నిఖిల, ఏపీఎమ్ఎస్ఐడీసీ డీఈఈ ఎమ్ హనుమంతరావు నాయక్, ఏఈ జి గోపీచంద్, ఏఈ కె శివ సత్యనారాయణ, భార్గవ్ గ్రూప్ డీజీఎమ్ ఏ శ్యామ్‌కిషోర్, సీనియర్ ఇంజనీర్ డి అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా శాఖ భారం కాదు, బాధ్యత

(4వ పేజీ తరువాయి)

ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్‌లకు సొంత భూమి, భవనాలు నిర్మించి సిబ్బందిని సమకూరుస్తామని మంత్రి పేర్కొన్నారు.

### లీప్ మోడల్ తీసుకువస్తాం

లెర్నిగ్ ఎక్స్‌లెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్ మోడల్ (లీప్) తీసుకువస్తున్నాం. విజన్‌తో పనిచేస్తున్నాం. వాల్యూ బేస్డ్, ఫ్యూచర్ రెడీ గ్లోబల్లీ రిలవెంట్ లెర్నింగ్ ఎకో సిస్టమ్ ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. దశలవారీగా సంస్కరణలు తీసుకువస్తాం. మొదట క్లస్టర్ రీస్ట్రక్చరింగ్ పూర్తిచేశాం. జీవో 117కు ప్రత్యామ్నాయం తీసుకువచ్చేందుకు ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. మీరు కూడా భాగస్వామ్యం కావాలి, చర్చించి మెరుగైన ప్రత్యామ్నాయం తీసుకువద్దామని సభ్యులకు సూచించారు.

### కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ బలోపేతం చేస్తాం

ఒక్క ప్రభుత్వ పాఠశాలను కూడా మూసివేయ కూడదనేది మా లక్ష్యం. ప్రతి గ్రామానికి మోడల్ ప్రైమరీ స్కూల్ ఏర్పాటుచేస్తాం. అంటే ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడిని కేటాయిస్తాం. దీనికి లీప్ పాఠశాలలు అని పేరు పెడతాం. స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీలను బలోపేతం చేస్తాం. కేజీ నుంచి పీజీ వరకు కరిక్యులమ్ బలోపేతం చేస్తాం. ప్రతి చాప్టర్ కు క్యూఆర్ కోడ్ పెట్టాం. ప్రతి శనివారం నో బ్యాగ్ డే గా ప్రకటించాం. ఉపాధ్యాయులకు శిక్షణ అనేది పెద్ద సబ్జెక్ట్. స్కూల్ ప్రారంభానికి ముందే ట్రైనింగ్ ఉండాలనేది మా విధానం. ఉపాధ్యాయులను విదేశాలకు పంపుతాం. ఉపాధ్యాయుల కోసం అమరావతిలో వరల్డ్ క్లాస్ ట్రైనింగ్ అకాడమీ ఏర్పాటుచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం.

### పారదర్శకంగా ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్ట్

టీచర్ల సీనియారిటీ విషయంలో ఏపీ చరిత్రలో మొదటిసారి సినియారిటీ లిస్ట్ ను పారదర్శకంగా రూపొందిస్తున్నాం. ఏవైనా సలహాలు, సూచనలు ఉంటే ఇవ్వాలి. టీచర్ ట్రాన్స్ ఫర్ యాక్ట్ ను ఈ సమావేశాల్లోనే తీసుకువస్తాం. నేను ఐదున్నర గంటల పాటు సంఘాలతో కూర్చొని చర్చించడం జరిగింది. డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం. ఎలాంటి అనుమానం అవసరం లేదు. వర్గీకరణపై వన్ మ్యాన్ కమిషన్ నివేదిక వచ్చింది. ప్రభుత్వ పరిశీలనలో ఉంది. చర్చ అనంతరం కేబినెట్ ఆమోదంతో ఎస్సీ కమిషన్ కు పంపి, నోటిఫికేషన్ విడుదల చేసిన వెంటనే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తాం. ఈ ఏడాదిలోనే ఉపాధ్యాయుల నియామకం చేపడతాం. ఇప్పటికే టెట్ నిర్వహించాం. సింగిల్ యాప్ తీసుకువస్తాం.

### విద్యార్థుల్లో నైతిక విలువల పెంపునకు కృషి

ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ గ్యారంటీడ్‌గా ఇస్తాం. మూడేళ్ల సమయం ఇవ్వాలి. అప్పుడు చెక్ చేద్దాం. పిల్లల రిపోర్ట్ కార్డ్ కూడా పారదర్శకంగా చేస్తాం. యాక్టివ్ లెర్నింగ్ విధానంతో ముందుకు వెళ్తాం. లీప్ యాప్ ద్వారా అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరుస్తాం. ప్రభుత్వ విద్యపై సీరియస్ గా ఉన్నాం. మొదటిసారిగా హెూలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందజేశాం. విద్యార్థుల భవిష్యత్ విషయంలో తల్లిదండ్రులను కుడా భాగస్వామ్యం చేశాం. పాఠశాలల్లో ఒకేషనల్, స్కిల్స్ ట్రైనింగ్ కూడా చేస్తున్నాం. అపార్ ఐడీ అనివార్యం. ఇది మంచి నిర్ణయం. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు చాగంటి కోటేశ్వరరావు గారిని నియమించాం. మార్పు విద్య తీసుకువస్తుంది.

### రాజ్యాంగంపై విద్యార్థుల్లో అవగాహన కల్పిస్తాం

అమర్ చిత్ర కథ వాళ్లతో ఒప్పందం చేసుకుని బాలభారత రాజ్యాంగం పేరుతో పుస్తకాన్ని విద్యార్థులకు అందజేస్తాం. రాజ్యాంగం గురించి అవగాహన కల్పిస్తాం. స్వాంతంత్ర్య సమరయోధుల గురించి వివరిస్తాం. నేను 3,132 కి.మీల మేర పాదయాత్ర చేశానంటే రాజ్యంగం ఇచ్చిన హక్కు. నన్ను ఎంతో ఇబ్బంది పెడితే రాజ్యాంగం చూపించాను. విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు కౌన్సిలింగ్ చాలా అవసరం. 280 మంది కౌన్సిలర్లను నియమించాం. ముందుగానే లక్షణాలను గుర్తిస్తాం. క్రీడలను పెద్దఎత్తున ప్రోత్సహిస్తాం.

### గంజాయి, డ్రగ్స్‌కు ఫుల్‌స్టాప్ పెడతాం

గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు యుద్ధం ప్రకటించాం. గంజాయి, డ్రగ్స్‌కు ఫుల్‌స్టాప్ పెడతాం. 'డ్రగ్స్ వద్దు బ్రో' క్యాంపెయిన్ నిర్వహిస్తున్నాం. ప్రతిస్కూల్‌లో ఈగల్ కమిటీలు ఏర్పాటుచేస్తాం. సైన్స్ ఫెయిర్స్, కల్చరల్ ఫెస్ట్, యాన్యువల్ డేస్ నిర్వహిస్తాం. ఈ సభలోనే స్టూడెంట్ పార్లమెంట్, స్టూడెంట్ కౌన్సిల్ నిర్వహించాలని ఆలోచన చేస్తున్నాం. మొక్కలు నాటేలా గ్రీన్ క్లబ్స్ ఏర్పాటుచేస్తాం, గ్రీన్ పాస్ పోర్ట్స్ ఇస్తాం. ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు భవిత సెంటర్లు కూడా చాలా ముఖ్యం. 125 కొత్త భవిత సెంటర్ల కోసం కేంద్రానికి ప్రతిపాదించాం. ఇందుకోసం కమిటీ ఏర్పాటుచేస్తున్నాం. ఎవరికైనా ఆసక్తి ఉంటే పేర్లు ఇవ్వాలి. మోడల్ ప్రైమరీ స్కూల్స్, హైస్కూల్స్ కు కంప్యూటర్ ల్యాబ్స్ ఇస్తాం. పిల్లల ఫెర్ఫార్మెన్స్ కోసం డ్యాష్ బోర్డు ఏర్పాటుచేస్తాం. మౌలిక వసతుల కోసం స్టార్ రేటింగ్ ఏర్పాటుచేశాం. లెర్నింగ్ అవుట్ కమ్స్ పైనా రేటింగ్స్ ఇస్తాం. పెండింగ్ పనులు పూర్తిచేస్తాం. మెగా పీటీఎం నిర్వహించాం. ప్రతి శుక్రవారం కమిషనర్ సంఘాలతో సమావేశం అవుతున్నారని మంత్రి వివరించారు.

### సంస్కరణలకు కలిసికట్టుగా బాధ్యత తీసుకోవాలి

అందరం కలిసికట్టుగా బాధ్యత తీసుకుంటేనే విద్యావ్యవస్థలో ఆశించిన సంస్కరణలు తీసుకురాగలగుతాం. పది నిర్ణయాలు తీసుకుంటే మూడు తప్పు అవ్వొచ్చు. సరిదిద్దుకునేందుకు నేను సిద్ధంగా ఉన్నా, కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఈ రోజు అసెంబ్లీకి రావాలంటే పరదాలు లేవు. పోలీసుల సంఖ్య తగ్గింది. డిప్యూటీ డీఈవో నియామకాలు త్వరలో పూర్తిచేస్తాం. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. భోజన నాణ్యత పెంచాలని చంద్రబాబు గారు చాలా స్పష్టంగా చెప్పారు. లోకల్ మెనూ ఏర్పాటుచేశామన్నారు.

### 15ఏళ్ల తర్వాత ఇంటర్ విద్యలో సంస్కరణలు

15 ఏళ్ల తర్వాత ఇంటర్ విద్యలో సంస్కరణలు తీసుకువస్తున్నాం. అందరూ ఒప్పుకున్న నిర్ణయాలనే ముందుకు తీసుకెళ్తున్నాం. కరిక్యులమ్ టెక్ట్స్ బుక్స్ రివిజన్ చేశాం. అనవసరమైన సబ్జెక్టుల భారాన్ని తగ్గించాం. ఎంబైపీసీ తీసుకువచ్చాం. ప్రతి మండలంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఉండాలని నేను బలంగా నమ్ముతున్నా. అదేవిధంగా జూనియర్ కాలేజీలను కూడా బలోపేతం చేయాలి. టైమింగ్స్ పెంచాల్సిన అవసరం ఉంది. కాంపిటీటివ్ ఎగ్జామినేషన్ కోచింగ్ తిరిగి ప్రారంభిస్తాం. మెటీరియల్ అందజేస్తున్నాం. ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకం అమలుచేస్తున్నాం. స్కూల్ కిట్స్ అందజేశామని వివరించారు.

### వర్శిటీల్లో సంస్కరణలు అవసరం

విశ్వవిద్యాలయాల్లో అనేక సంస్కరణలు అవసరం. ఎవరిపాత్ర ఏంటో తెలియాలి. దీనిపై సీరియస్ గా వర్క్ చేస్తున్నాం. ఖాళీగా ఉన్న 3,282 పోస్టులు భర్తీ చేస్తాం. అడ్మినిస్ట్రేషన్ కోసం యూనిఫైడ్ యాక్ట్ తీసుకువస్తాం. డీప్ టెక్ యూనివర్సిటీ ఏర్పాటుచేయాలని భావిస్తున్నాం. లా, స్పోర్ట్ యూనివర్సిటీ ఏర్పాటుచేస్తాం. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల విషయంలో సమస్యలు పరిష్కరిస్తాం. పబ్లిక్ లైబ్రరీల విషయానికి వస్తే.. సెస్ డైరెక్ట్ గా లైబ్రరీలకు వచ్చేవిధంగా చేస్తాం. మెరుగైన లైబ్రరీలను ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉంది. పాదయాత్ర తర్వాత లైబ్రరీల ప్రాముఖ్యతను తెలుసుకున్నా. మండల, నియోజకవర్గ, జిల్లా, రీజనల్, సెంట్రల్ లైబ్రరీలను బలోపేతం చేస్తాం. అవకతవకలను అరికడతాం. మంచి పుస్తకాలు అందుబాటులో ఉంచుతాం. ఏడాదిలో పబ్లిక్ లైబ్రరీస్ లో మార్పు తీసుకువస్తాం. ప్రపంచస్థాయి సెంట్రల్ లైబ్రరీని ఏర్పాటుచేస్తాం. అక్కడే ఆర్కైవ్స్ ఏర్పాటుచేస్తాం. అమీర్ పేటలో నాలుగు నెలల శిక్షణ తీసుకుంటే ఉద్యోగాలు వస్తున్నాయి. కరిక్యులమ్ బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

### విద్యార్థులను ఇబ్బందిపెడితే కఠిన చర్యలు

కొత్త ఫీజు రీయింబర్స్ మెంట్ విధానంలో ఏప్రిల్ 24 తర్వాత నేరుగా కాలేజీ అకౌంట్ లోకి నిధులు జమచేస్తాం. ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయలు చెల్లించాం. ఇది ఆన్ గోయింగ్ ప్రోగ్రామ్. ఇందులో ఎలాంటి సందేహాలు అవసరం లేదు. కావాలని కొంతమంది కాలేజీ యాజమాన్యాలు విద్యార్థుల వద్ద బలవంతంగా ఫీజులు వసూలు చేస్తున్నారని సభ్యులు నా దృష్టికి తీసుకువచ్చారు. వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. సంఘలతో ఇప్పటికే మేం మాట్లాడాం, చర్చించాం. వారు కూడా ఒప్పుకున్నారు. ప్రభుత్వం ఒప్పుకుంది. డబ్బులు విడుదల చేస్తాం. దయచేసి పిల్లలను ఇబ్బంది పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు.

### ఇండస్ట్రీ కనెక్టివిటీ కరిక్యులమ్ తీసుకువస్తాం

ఒకేరాష్ట్రం, ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. ఇప్పటికే అనేక కంపెనీలు వచ్చాయి. ఇండస్ట్రీ కనెక్టివిటీ కరిక్యులమ్ తీసుకువస్తాం. ఈ రోజు రెండు భాషలా, మూడు భాషలా అనే చర్చ నడుస్తోంది. ముఖ్యమంత్రి గారు ఐదు కాదు.. పది భాషలు నేర్చుకుంటే తప్పేంటి అని స్పష్టంగా చెప్పారు. మన నర్సులు జర్మనీ, జపాన్ వెళ్లబోతున్నారు. వారికి జర్మన్, జపనీస్ నేర్పించి పంపిస్తున్నాం. యూరప్‌లో ట్రక్ డ్రైవర్స్ నెలకు రూ.2లక్షలు సంపాదిస్తున్నారు.ఓంక్యాప్ ద్వారా మంచి శిక్షణ అందిస్తాం. మంగళగిరిలో స్కిల్ సెన్సెస్ పైలెట్ ప్రాజెక్ట్ చేపట్టాం. చాలా నేర్చుకున్నాం. స్కిల్ అసెస్ మెంట్ ఏవిధంగా చేయాలనే దానిపై ఇరుక్కుపోయాం. ఐటీ స్కిల్స్ అసెస్ చేయడం చాలా తేలికైంది. కార్పెంటరీ స్కిల్స్, రిపేర్స్ అంటే స్కూటర్ మెకానిక్, కార్ మెకానిక్ స్కిల్స్ ఎలా అసెస్ చేయాలనేదానిపై తర్జనభర్జన పడుతున్నాం. ఒకమార్గం దొరికింది. ముఖ్యమంత్రి గారితో చర్చించి త్వరలో అమలుచేస్తాం. స్కిల్ డెవలప్ మెంట్ అంటే లైఫ్ లాంగ్ లెర్నింగ్ అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.

### ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్‌ను ప్రపంచానికి పరిచయం చేద్దాం

మిషన్ మోడ్‌లో కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. మనందరం భాగస్వామ్యం కావాలి. ఒకటికి పదిసార్లు చర్చించుకుందాం, మాట్లాడుకుందాం. కలిసికట్టుగా ఆంధ్ర మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రపంచానికి పరిచయం చేద్దాం. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ ఇప్పించాలని తల్లిదండ్రులు కోరినప్పుడే ప్రభుత్వ విద్య మెరుగైందని నమ్ముతారు. ఆ విధమైన ప్రమాణాలు నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. మీ అందరి సహకారం అవసరం. ఇక్కడున్న సభ్యులు ఒక్కో మండలంలో ఒక పాఠశాలను దత్తత తీసుకుని, మెరుగైన విద్య అందించేందుకు కృషిచేయాలని కోరుతున్నా. ఈ యజ్ఞం వల్ల బడుగు, బలహీనవర్గాలకు చెందిన పిల్లలు, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు మెరుగైన విద్యను మనం అందించగలుగుతాం. ధనవంతులకు, నిరుపేద కుటుంబాలకు ఒకేరకమైన విద్య అందించేందుకే ఈ లీప్ మోడల్ ను తీసుకువస్తున్నాం. ఇందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. అందుకే ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌లో 9.8శాతం నిధులు విద్యారంగానికి కేటాయించడం జరిగింది. విద్యారంగంలో పదేళ్లలో జరగని సంస్కరణలు కూటమి ప్రభుత్వ 9 నెలల కాలంలోనే చేపట్టాం. శాసనసభ్యులు, ఉపాధ్యాయులు, సంఘాలు, సంఘ నాయకులు, అధికారులు, తల్లిదండ్రులు,పిల్లలు కలిసికట్టుగా మాట్లాడుకున్నాం కనుకనే ఇంతవరకైనా వచ్చింది. దీనివల్లే ఏపీ మోడల్ రాబోతోందని నేను బలంగా నమ్ముతున్నా.ఈకార్యక్రమానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు. జూన్ నాటికి అన్ని సంస్కరణలు పూర్తవుతాయని, వచ్చే నాలుగేళ్లు విద్యపైనే దృష్టిపెడతామని మంత్రి లోకేష్ వివరించారు.

# ఏయూని వైసీపీ ఆఫీసుగా మార్చిన ఘనుడు!

**చదువులతల్లి ఆంధ్రా యూనివర్సిటీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా మార్చేసిన ఆ గంజాయిమొక్క చారిత్రాత్మక విశ్వవిద్యాలయంలో విషబీజాలు నాటి అపఖ్యాతి మూటగట్టుకుంది. వైసీపీ కార్యకర్తగా పనిచేసి విద్యాబుద్ధులు నేర్పాల్సిన యూనివర్సిటీని తప్పుడు రాజకీయాలకు, కుట్రలకు కేంద్రబిందువుగా మార్చిన ఘనుడాయన. వర్సిటీని సర్వభ్రష్టుత్వం పట్టించిన ఆ మొక్క పేరే మాజీ వైస్-చాన్స్‌లర్ పివిజిడి ప్రసాదరెడ్డి.**



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి – అమరావతి)

భారతదేశ స్వాతంత్రోద్యమానికి ఊపిరిలూది ఎందరో మహనీయులకు స్పూర్తిగా నిలచిన తులసీవనం లాంటి ఆంధ్రా యూనివర్సిటీ వాతావరణాన్ని ఓ గంజాయి మొక్క ఏడాదిన్నర కాలంగా పూర్తి కలుషితం చేస్తోంది. చదువులతల్లి ఆంధ్రా యూనివర్సిటీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా మార్చేసిన ఆ గంజాయిమొక్క మానై చారిత్రాత్మక విశ్వవిద్యాలయంలో విషబీజాలు నాటుతూ అపఖ్యాతి మూటగడుతోంది. వర్సిటీని సర్వభ్రష్టుత్వం పట్టించిన ఆ మొక్క పేరే మాజీ వైస్ చాన్స్‌లర్ పివిజిడి ప్రసాదరెడ్డి. అధికారపార్టీకి తొత్తుగా మారి విద్యాబుద్ధులు నేర్పాల్సిన యూనివర్సిటీని తప్పుడు రాజకీయాలకు, రాజకీయ కుట్రలకు కేంద్రబిందువుగా మార్చిన ఘనుడాయన. రాజకీయాలకు అతీతంగా భావిభారత పౌరులను తయారుచేసే పవిత్రయజ్ఞాన్ని అంతఃకరణ శుద్ధితో నిర్వర్తించాల్సిన విసి ప్రసాదరెడ్డి దిగజారుడు రాజకీయాలు చేస్తూ పదవికి, ఆచార్య అనే పదానికే కళంకం తెస్తున్నారు. ఆంధ్రావర్సిటీ చిహ్నంలో ఉన్న తేజస్వినావధీతమస్తు అనే వాక్యానికి "నీ దివ్యమైన కాంతితో మా జ్ఞానాన్ని పెంపొందించు" అని అర్థం. ఈ పదానికి ప్రసాదరెడ్డి మార్చివేసి నీ దివ్యమైన కాంతితో మా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని బతికించు అనే నినాదంతో విద్యార్థుల్లో విషబీజాలు నాటారు. జగన్ చేత నియమితులైన ప్రసాదరెడ్డి జగన్ కోసమే పనిచేస్తూ యూనవర్సిటీని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థగా మార్చేసి భ్రష్టుపట్టిస్తున్నారు. జగన్ రెడ్డి తొత్తుగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్‌గా మారి ఆంధ్రా యూనివర్సిటీని అన్ని విధాలా భ్రష్టుపట్టించిన ప్రసాదరెడ్డి నిర్వాకాన్ని చైతన్యరథం మీ ముందుకు తెస్తోంది.

## మహనీయులు ఏలిన గడ్డ ఆంధ్రావర్సిటీ

భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్, సర్ కట్టమంచి రామలింగారెడ్డి, లంకపల్లి బుల్లయ్య, జస్టిస్ ఆవుల సాంబశివరావు వంటి ఎందరో మహనీయులు ఉపకులపతులుగా వ్యవహరించిన భారతదేశ ప్రాచీన విశ్వవిద్యాలయాల్లో పేరెన్నికగన్నది విశాఖ పట్నంలోని ఆంధ్రా విశ్వవిద్యాలయం. నోబెల్ బహుమతి గ్రహీత, ప్రఖ్యాత శాస్త్రవేత్త సర్ సివి రామన్, ఆచార్య బి ఆర్ రావు, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ డాక్టర్ దువ్వూరి సుబ్బారావు, భారత మాజీరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, మిజోరాం ప్రస్తుత గవర్నర్ కంభంపాటి రామ్మోహన్‌రావు వంటి ఎందరో మేధావులను దేశానికి అందించిన చారిత్రక నేపథ్యం గల ప్రఖ్యాత విశ్వవిద్యాలయమే ఆంధ్ర విశ్వవిద్యాలయం. స్వాతంత్ర్యానికి పూర్వం 1926లో ఆవిర్భవించిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి విడివడి1954లో రాయలసీమ జిల్లాల కళా శాలతో తిరుపతి కేంద్రంగా శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం ఏర్పడింది. 1967లో ఆంధ్రా యూనివర్సిటీ ఒక పోస్టుగ్రాడ్యుయేటు కేంద్రాన్ని గుంటూరులో ఏర్పాటు చేయగా, 1976లో నాగార్జున విశ్వ విద్యాలయంగా అవతరించింది. ఆంధ్ర విశ్వవిద్యాలయ చిహ్నాన్ని కట్టమంచి రామలింగారెడ్డి (సిఆర్‌రెడ్డి) ఉపకులపతిగా ఉన్న సమయంలో కౌతా రామ మోహనశాస్త్రి రూపకల్పన చేశాడు.

## వర్సిటీ స్వరూపాన్నే మార్చేసిన ఘనుడు

విశ్వవిద్యాలయాల్లో పనిచేసే అధ్యాపకులు భావి భారత దేశానికి పదనిర్దేశకులు. రాజకీయాలకు అతీతంగా విద్యావేత్తలను తయారుచేయడం వారి వృత్తి ధర్మం. ఉపకులపతిగా బాధ్యతలు చేపట్టిన వారు రాజకీయాలకు అతీతంగా వ్యవహరిస్తూ విద్యార్థులను ఉన్నత విద్యావంతులుగా తయారుచేయాల్సిన గురుతరమైన బాధ్యత వారిపై ఉంటుంది. అందుకే ఒక ప్రత్యేక చట్టం ద్వారా యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి హోదా కల్పించారు. విశ్వవిద్యాలయ ఔన్నత్యాన్ని కాపాడవల్సిన గురుతర బాధ్యతను విస్మరించిన ప్రస్తుత విసి ప్రసాదరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నేతగా మారి విశ్వవిద్యాలయ స్వరూపాన్నే మార్చేశారు. రెండేళ్ల క్రితం విసిగా బాధ్యతలు చేపట్టిన మాజీ పివిజిడి ప్రసాద్‌రెడ్డి తన రాజకీయ స్వార్థం కోసం విశ్వ విద్యాలయ పేరుప్రతిష్టలను మసకబారేలా వ్యవహరించారు. అధికారపార్టీలో తమప్రాబల్యం కోసం బరితెగించి వర్సిటీ వేదికగా రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. 16 నెలలు చిప్పకూడు తిన్న ఆర్థిక నేరగాడు జగన్ జన్మదిన వేడుకలను సిగ్గూ, లజ్జా వదిలేసి ఎ.యు సెనేట్ హాల్లో అధికారికంగా నిర్వహించడం ప్రసాదరెడ్డి బరితెగింపునకు నిదర్శనం. అధికారపార్టీ కార్యక్రమాలను విజయవంతం చేసే బాధ్యతను తానే తలకెత్తుకోవడం, వైసిపి కార్యక్రమాల్లో ప్రత్యక్షంగా పాల్గొనడం ద్వారా యూనివర్సిటీ యంత్రాంగంలో తప్పుడు సంకేతాలు పంపించారు. కోవిడ్ సమయంలో నాన్ టీచింగ్ ఉద్యోగులతో వైయస్సార్సీపి అధికారిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా వర్సిటీ ప్రతిష్టను మసకబార్చారు.

## కులరాజకీయాలకు తెరలేపిన ప్రసాదరెడ్డి

ఆంధ్ర విశ్వవిద్యాలయ చరిత్రలో ఏ ఉపకులపతి చేయని విధంగా గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సమయంలో ఈసి నిబంధనలు, సుప్రీం కోర్టు ఉత్తర్వులకు వ్యతిరేకంగా పనిచేస్తూ సర్వీసు రూల్స్‌ను అతిక్రమించి ఏపీ విశ్వవిద్యాలయాల చట్టం–1991ని యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. స్థానిక జీవీ ఎంసీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హొటల్ గ్రీన్ పార్క్‌లో 'రెడ్డి' కుల ఆత్మీయ సమావేశంలో పాల్గొని అధికార వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని, ప్రతిపక్ష పార్టీలను ఓడించాలని ప్రచారం చేశారు. ఈయన ప్రవర్తనపై విచారణ చేయాలని ఏకంగా ఎన్నికల కమిషన్ నుంచి ఆదేశాలు వచ్చాయంటే ప్రసాదరెడ్డి ఏస్థాయికి దిగజారాడో అర్థమవుతుంది. ఆంధ్రవిశ్వవిద్యాలయానికి 2008వ సంవత్సరం నుండి యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా మూడు సంవత్సరాలపాటు పనిచేసి యూనివర్సిటీ చట్టంలోని లొసుగులను అవపోసన పట్టారు. సర్వీసులో సీనియర్ ఆచార్యునికి మాత్రమే అవకాశం ఉన్న యూనివర్సిటీ రెక్టార్ పదవిని ఆనాడు అందరికన్నా జూనియర్ అయినప్పటికీ చాకచక్యంగా చేజిక్కించుకొని విశ్వవిద్యాలయంలో అడ్డగోలుగా వ్యవహారాలకు తెరలేపారు. వర్సిటీ ముద్రణాలయంలో కోట్లాది రూపాయలు కుంభకోణాలకుపాల్పడ్డాడని అప్పట్లో పత్రికల్లో పతాక శీర్షికల్లో వార్తలువచ్చాయంటే ప్రసాద్‌రెడ్డి నీచచరిత్ర ఎంతఘనమైనదో అర్థంచేసుకోవచ్చు. క్రమ శిక్షణకు మారుపేరైన ఆచార్య సింహాద్రి ఉపకులపతిగా ఉన్న సమయంలో విశ్వవిద్యాలయానికి క్లాసులకు సమయానికి హాజరు కాకుండా గోడదూకి వర్సిటీలోకి ప్రవేశించి చర్యలనుంచి తప్పించుకున్న చరిత్ర ఈయనది.

## ఆదినుంచి వైసిపి తొత్తుగానే...!

2014 ఎన్నికల సమయంలో యూనివర్సిటీలో ప్రొఫెసర్ గా పనిచేస్తూనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున ఎలక్షన్ సర్వే లు నిర్వహించారు. కంప్యూటర్ ఇంజనీరింగ్ డిపార్ట్ మెంట్ లోనే నాయకులతో రాజకీయ సమావేశాలు నిర్వహించారు. అప్పట్లోనే విజయసాయిరెడ్డి అండదండలతో అభ్యర్థులకు టిక్కెట్లు ఇప్పిస్తానని కోట్లాది రూపాయల నిధులు వసూలు చేశారని ప్రచారం జరిగింది. సోషల్ సర్వేలపై ఏ మాత్రం అవగాహన లేని కంప్యూటర్ ఇంజనీరింగ్ ఆచార్యుడు ఎలక్షన్ సర్వేలు చేయడమేంటని వర్సిటీలోని సీనియర్ అధ్యాపకులు ముక్కున వేలేసుకున్నారు. అప్పట్లో విశాఖ పార్లమెంటుస్థానం నుండి ఎంపీగా పోటీ చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షురాలు విజయమ్మను గెలిపిస్తానంటూ నగర పార్టీ అధ్యక్షుడు మల్లా విజయప్రసాద్ తో కలిసి ఎన్నికల క్యాంపెయిన్ పేరుతో కోట్లాది రూపాయలు కొట్టేసి ఆమెను నట్టేటముంచారు. ఈ విషయమై వైసిపి అధినేత జగన్ కు ఫిర్యాదులు కూడా వెళ్లాయి. 2019 ఎన్నికలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎఫ్.ఎ.సి ఉప కులపతిగా ఆంధ్ర యూనివర్సిటీకి నియమితులయ్యారు.

ఎఫ్ఎసిగా ఏడాదిన్నర పనిచేసి గత ఏడాది నవంబర్‌లో ఎ2 విజయసాయిరెడ్డి అండదండలతో మళ్లీ పూర్తిస్థాయి ఉపకులపతిగా నియమితులయ్యారు. విజయసాయిరెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ప్రచారం కావడంతో చోటా మోటా రాజకీయ నాయకులు ఏయూకి క్యూ కట్టడం పరిపాటిగా మారింది. ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో దాదాపు 25మంది కార్పొరేట్ అభ్యర్థులవద్ద నుంచి 50 లక్షల నుంచి కోటి రూపాయల వసూలు చేసి టిక్కెట్లు ఇచ్చారన్న ఆరోపణలున్నాయి. విద్యా సంబంధమైన విషయాల్లో ఆంధ్ర యూనివర్సిటీ విద్యార్థులు, విద్యార్థిసంఘనేతలు, ఉద్యోగులకు అపాయింట్మెంట్ ఇవ్వని ప్రసాదరెడ్డి వర్సిటీ సమస్యలను గాలికొదిలి తన అధికారిక చాంబర్లో ఎప్పుడు రాజకీయ సమావేశాలే నిర్వహిస్తుంటారు. ఈయన జోక్యం భరించలేక విజయసాయిరెడ్డి ఆఫీసులోనే ఒక సీనియర్ వైయస్సార్సీపీ నాయకుడు నీకేంటి సంబంధ మంటూ ప్రసాద్‌రెడ్డిని అసభ్య పదజాలంతో బండ బూతులు తిట్టి కొట్టబోయాడన్న వార్తలు హల్‌చల్ చేశాయి. కడుపుమండి మాట్లాడిన ఆనేతపై లేనిపోనివి బనాయించి ఏకంగా పార్టీ నుండి బహిష్కరింప చేశాడంటే ప్రసాదరెడ్డి ఎంతటి చాణుక్యుడో అర్థంచేసుకోవచ్చు.

## యూనివర్సిటీ ఆయన అబ్బ జాగీరా?

ఆంధ్రా యూనివర్సిటీలో వ్యవహారం కంచే చేను మేసిన చందంగా తయారైంది. యూనివర్సిటీని కంటికి రెప్పలా కాపాడుతూ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాల్సిన వైస్‌చాన్స్‌లర్ ప్రసాదరెడ్డే అక్రమార్కుడిగా మారి అడ్డంగా దోచేస్తున్నారు. నిన్నటివరకు విసి ప్రసాదరెడ్డి అడ్డగోలు వ్యవహారాల వెనుకఎవరో వైసిపి నేత ఉన్న విషయాన్ని ఆనాడే చైతన్యరథం పసిగట్టింది. విశాఖలో తిష్టవేసి 40నెలల్లో 40వేలకోట్లు బొక్కేసిన ఎ2 విజయసాయిరెడ్డే ప్రసాదరెడ్డి వెనుక ఉన్న అదృశ్య హస్తమని తేలిపోయింది. మేమింకా తన పేరు చెప్పక ముందే గుమ్మడికాయల దొంగెవరంటే భుజాలు తడుముకున్నట్లుగా విజయసాయిరెడ్డి నేరుగా రంగంలోకి దిగి ప్రసా దరెడ్డికి వత్తాసుపలుకుతూ వరుస ట్వీట్లు పెట్టడం మాకేగాక యావత్ రాష్ట్రప్రజలను విస్మయానికి గురి చేసింది. ప్రజాజీవితంలోకి వచ్చాక ఎ2 బుద్ధి మార్చు కున్నారేమోనని మాకు ఎక్కడో కించిత్ డౌటుండేది. ఎయు విసి వ్యవహారంలో విజయసాయి స్పందన చూశాక ఆయన ఏమాత్రం మారలేదని స్పష్టమైంది. సూట్ కేసు కంపెనీలు, క్విడ్ ప్రోకోతో లక్ష కోట్లు కొట్టేసినవ్యవహారంలో తనబాస్‌కు తప్పుడు సలహాలిచ్చి 16నెలలు చిప్పకూడు తిన్న విజయసాయిరెడ్డి వైసిపి అధికారంలోకి వచ్చాక విశాఖలో విశ్వరూపం చూపించాడు.

## వాల్యుయేషన్ నుంచి నియమకాల దాకా..

ఆంధ్ర యూనివర్సిటీ ప్రసాదరెడ్డి ఉపకులపతిగా ఉన్న సమయంలో పరిపాలనలో జరిగిన అవినీతి,అక్రమాలు అన్నీఇన్నీకావు. ప్రసాదరెడ్డి నేతృత్వంలో విద్యార్థి, పరిశోధక ఉద్యోగులపై వేధింపులు నిత్యకృత్యంగా మారాయి. ఆంధ్ర యూనివర్సిటీ పరిధిలో తమ సొంత, బినామీ కళాశాలలకు మేలు చేకూర్చేందుకు భారతదేశంలో ఏ విశ్వవిద్యాలయంలో లేని విధంగా – రీవాల్యుయేషన్ ప్రక్రియనే మార్చేశారు నాటి విసి ప్రసాదరెడ్డి. ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా 'రీ–రీవాల్యుయేషన్ 'ప్రక్రియలో సదరు విద్యార్థి పాస్ అయ్యేంతవరకు జవాబు పత్రాలను వాల్యుయేషన్ చేస్తూ వారి బినామీ కళాశాలలకు అనుచిత లబ్ధి చేకూర్చి భారీ అవినీతికి తెరలేపారు. ఈ విషయమై గవర్నర్‌తోపాటు ప్రభుత్వానికి అనేక ఫిర్యాదులు వెళ్లాయి. అయినా పట్టించుకోకపోవడంతో 'రీ– రీవా ల్యుయేషన్'పై కొందరు హైకోర్టును ఆశ్రయించారు.

## నిబంధనలకు విరుద్ధంగా పిహెచ్‌డి అడ్మిషన్లు

ఆంధ్ర యూనివర్సిటీలో ట్రాన్స్ డిసిప్లినరీ కోటా కింద రీసెర్చ్ హబ్ అనే ఒక ప్రతిపాదన తెచ్చి యుజిసి నిబంధనలకు విరుద్ధంగా 500మందికి పైగా అనర్హులకు పిహెచ్‌డి అడ్మిషన్లు ఇచ్చారు. ఇందుకు గాను

- (మిగతా వివరాలు 7లో)

## అటవీచట్టాలను ఉల్లంఘించి చెట్ల నరికివేత

ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో 70 ఎకరాల్లో విస్తరించి ఉన్న అటవీ సంపదను ఫారెస్టు విభాగం అనుమతి లేకుండా కొట్టేసి కోట్లాదిరూపాయల కలప తరలించేశారు. అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయనే సాకుచూపి పర్యావరణ, ఫారెస్ట్ చట్టాలను ఉల్లంఘించి వేలాది రకాల అరుదైన వృక్ష సంపదను కొల్లగొట్టారు. రాజారెడ్డి అనే వ్యాపారి సహకారంతో జేమ్స్ స్టీఫెన్, ఏసుపాదం అనే పాలకమండలి సభ్యులతో కలసి కుట్రపన్ని ఆ స్థలాన్ని చదును చేయడంపై జిల్లా అధికారులకు, రాష్ట్ర అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాథుడే లేడు. యూనివర్సిటీకి యూజీసీ విడుదల చేసిన 100 కోట్ల రూపాయల రూసా పథకం నిధులను సంబంధించిన పనులను తమకు అనుకూలమైన కాంట్రాక్టర్లకు అప్ప గించి కోట్లాది రూపాయల దుర్వినియోగానికి పాల్పడ్డారు.



# ఏయూని వైసీపీ ఆఫీసుగా మార్చిన ఘనుడు!

(6వ పేజీ తరువాయి)

ఒక్కొక్క అభ్యర్థి నుండి లక్షలాది రూపాయలు వసూలు చేశారు. ఎగ్జిక్యూటివ్ కోటా కింద ఇచ్చే పీహెచ్‌డి అడ్మిషన్లపై హైకోర్టు తీర్పు గతంలో నిబంధనలకు విరుద్ధంగా ఇవ్వవద్దని వెలువరించినప్పటికీ ఎగ్జిక్యూటివ్ కోటా పేరు మార్చి ట్రాన్స్ డిసిప్లినరీ కోటా కింద పిహెచ్‌డి సీట్లను ఇష్టారాజ్యంగా ఇచ్చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్నవారికి కూడా అర్హత లేకుండా రీసెర్చ్ గైడెన్స్ ఇచ్చి వారికి అక్రమంగా అడ్మిషన్లు కట్ట బెట్టి వారికోసం రీసెర్చ్ డైరెక్టర్లను కేటాయించారు. ఈ వ్యవహారంలో కోట్లాది రూపాయలు చేతులు మారాయని యూనివర్సిటీ కోడై కూస్తున్నా వడ్డించేవాడు వైసిపి అధినేత కావడంతో పట్టించుకునే నాథుడే కరువయ్యాడు.

## నిబంధనలకు విరుద్ధంగా నియామకాలు!

యుజిసి నిబంధనలకు విరుద్ధంగా దాదాపు 30 మంది తమ సొంత వ్యక్తులకు అడ్జసెంట్ ప్రొఫెసర్స్ గా రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించకుండా, ఎటు వంటి రోస్టర్ లేకుండా లక్షలాది రూపాయల జీతంతో నియమించారు. భారీఎత్తున సొమ్ములు చేతులు మారిన ఈ వ్యవహారంపై విచారణ జరపాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. పదవీ విరమణ చెందిన దాదాపుగా 42 మంది ఆచార్యులను నిబంధనలకు తిలోదకాలిచ్చి వారిని హానరరీ ప్రొఫెసర్లుగా నియమించి రెగ్యులర్ పోస్టులకు సంబంధించిన పదవులు కేటాయించారు.

## కొనుగోళ్లలో భారీగా అక్రమాలు!

పదవీ విరమణచేసిన ఆచార్య వద్దాది కృష్ణమోహన్‌ను నిబంధనలకు విరుద్ధంగా రిజిస్ట్రార్‌గా నియమించి కంప్యూటర్ కొనుగోళ్ళ నుండి ఓఎంఆర్ ఆన్సర్ షీట్ల కొనుగోలు తదితర వ్యవహారాలతో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు. అడ్డగోలుగా అనేక మందిని నియమించడంతోపాటు ప్రమోషన్స్ ఇవ్వడం కోసం యూనివర్సిటీలో గతంలో ఎన్నడూ లేని లంచాల కుసంస్కృతిని ప్రవేశపెట్టారు. ఆంధ్ర యూనివర్సిటీలో జరిగే వివిధ లావాదేవీలు కోసం ప్రభుత్వ బ్యాంకులు, సర్వీసు బ్యాంకులు ఉండగా, వాటితో ఒప్పందాలను రద్దు చేసుకొని ప్రైవేటు బ్యాంకులైన ఐసిఐసిఐ, హెచ్.డి.ఎఫ్.సి వంటితో ఒప్పందాలు చేసుకున్నారు. కమీషన్ల కోసం సర్వీస్ బ్యాంకుల్లో ఉన్న ఆంధ్ర యూనివర్సిటీ ఫిక్స్ డిపాజిట్లను మార్పివేశారు. సిఎస్ఆర్ నిధుల కింద ఆంధ్ర యూనివర్సిటీకి వివిధ సంస్థలు ఇచ్చే నిధులను,యుజిసి విడుదలచేసిన రూసా పథకం నిధుల కింద నిర్మించే భవనాలను వేర్వేరుగా చూపించి కోట్లాది రూపాయల సిఎస్ఆర్ నిధులను పక్కదారి పట్టించారు.

## విద్యార్థులపై మోయలేని భారం!

యూనివర్సిటీకి వివిధ ఆదాయమార్గాలు ఉండగా, ఆర్థిక క్రమశిక్షణ చేతగాని నాటి విసి ప్రసాదరెడ్డి ఫీజుల పెంపుతో విద్యార్థులపై మోయలేని భారం మోపారు. డిగ్రీ, పీజీ , పీహెచ్ డి అనే తేడా లేకుండా ఫీజులను విపరీతంగా పెంచి నిర్వహణ వ్యయం తగ్గించు కోవడం కోసం హాస్టల్స్‌ను సైతం నెలలపాటు మూసి వేసి తుగ్లక్ చర్యలను తలపించారు. కేవలం పరీక్షలకు మాత్రమే విద్యార్థులకు అనుమతించి వర్సిటీ అకడ మిక్ వాతావరణాన్ని కలుషితం చేశారు. క్లాసులు జరపకుండా, రీసెర్చ్ జరగనీయకుండా విశ్వవిద్యాలయాన్ని భ్రష్టుపట్టించారు. మహారాణిపేట లేడీస్ హాస్టల్, ఇంజనీరింగ్ ఆర్ట్స్ అండ్ సైన్స్ హాస్టల్స్ లో వార్డెన్లు తమ ఇష్టానుసారం ఉద్యోగులను ఎటు వంటి నోటిఫికేషన్ లేకుండా లంచాలు తీసుకొని నియమించుకుంటున్నారు. విద్యార్థులకు అందించ వలసిన నాణ్యమైన మెనూ ఇవ్వకుండా, వార్డెన్లు కాంట్రాక్టర్ల నుండి లంచాలు తీసుకుని విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. మెస్ బిల్లులు, కరెంటు బిల్లులు విపరీతంగా పెంచి కార్పొరేట్ సంస్థలకు మించి విద్యార్థులను దోపిడీకి గురి చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోకుండా పాపపుసొమ్మును పంచుకుతింటున్నారు.



నాటి వీసీ ప్రసాదరెడ్డి నిర్వాకంపై పత్రికల్లో పుంఖాను పుంఖాలుగా కథనాలు

## కమీషన్ల కక్కుర్తితో ముద్రణాలయం మూత

కమీషన్ల కక్కుర్తితో ఆంధ్ర యూనివర్సిటీలో ఎంతో చరిత్ర కలిగిన అదునాతనమైన సామాగ్రి కలిగిన ముద్రణాలయాన్ని మూతవేయించారు. పేపర్, స్టేషనరీ కొనుగోళ్లలో వచ్చే కమిషన్ల కోసం ఏకంగా ముద్రణాలయాన్ని మూసివేసి, అందులో పనిచేస్తున్న అనుభవజ్ఞులైన టెక్నికల్ ఉద్యోగులను ఇతర విభాగాలకు బదిలీచేశారు. వారితో ఏ అవసరం లేని సామాన్య క్లర్కులుగా నియమించారు. పేపర్, ఇతర సామగ్రిని ప్రైవేటు వెండర్స్ నుండి కొనుగోలు చేస్తూ కోట్లాది రూపాయల అవినీతి, అక్రమాలకు తెరలేపారు.

## ఆంధ్రా యూనివర్సిటీలో అక్రమాల అనకొండ

ఆంధ్రా యూనివర్సిటీలో ఎ2 విజయసాయిరెడ్డి ఆశీస్సులతో నాటి వైస్‌చాన్సలర్ ప్రసాదరెడ్డి సాగించిన అరాచకపర్వం అంతా ఇంతా కాదు. వడ్డించేవాడు మనవాడైతే బంతిలో ఎక్కడ కూర్చున్నా ఫర్వాలేదని పెద్దలు చెప్పిన సామెతను తు.చ తప్పకుండా అమలుచేశారు ప్రసాదరెడ్డి. యూనివర్సిటీ తన అవినీతి కార్యకలాపాలకు అండగా నిలచే అనుంగు అనుచరులకు నిబంధనల తొక్కసైనా పెద్దపీట వేస్తూ ఉన్నత పదవులు కట్టబెట్టారు. అదేవిధంగా తమ అవినీతి, అడ్డగోలు వ్యవహారాలను ప్రశ్నించే చైతన్యవంతులైన సిబ్బందిని మాత్రం నిత్యవేధింపులతో అధఃపాతాళానికి తొక్కేశారు.

## అక్రమాల పర్వంలో అన్నింటా తానై!

ఆంధ్రా యూనివర్సిటీలో నాటి వీసీ ప్రసాదరెడ్డి నేనే రాజు, నేనే మంత్రి అన్న చందంగా వ్యవహరిస్తున్న ప్రతాపరెడ్డి ఘన చరిత్ర ఈనాటిది కాదు. తాను చేపట్టే పదవి లేదా గౌరవహోదాలకు తానే సిఫారసు చేసుకొనే సరికొత్త సాంప్రదాయానికి తెరలేపిన గొప్ప అధ్యాప కుడాయన. ఆంధ్రా యూనివర్సిటీ రెక్టార్‌గా గతంలో పనిచేసిన సమయంలో రాష్ట్ర ఉత్తమ అధ్యాపక కమిటీకి రెక్టార్ హోదాలు చైర్మన్‌గా వ్యవహరించిన ప్రతాపరెడ్డి తనకు తానుగా ఉత్తమ అధ్యాపకుడి అవార్డు కోసం సిఫార్సు చేసుకొని ప్రొఫెసర్లను ఆశ్చర్యచకితు లను చేశారు. ఏపీ యూనివర్సిటీ యాక్ట్ 1991 ప్రకారం ఆరు సంవత్సరాలు రిజిస్ట్రార్‌గా పనిచేసిన వ్యక్తి మరెక్కడా రిజిస్ట్రార్ పని చేయకూడదని నిబంధనలు ఉన్నాయి. ఈ నిబంధనలను విరుద్ధంగా పదవీ విరమణ చేసిన ప్రసాదరెడ్డి అంతరంగీకుడు ఆచార్య వద్దాది కృష్ణమోహన్‌ను రీ-ఎంప్లాయిమెంట్ పేరిట మరలా రిజిస్ట్రార్‌గా కొనసాగిస్తున్నారు. ప్రసాదరెడ్డి వ్యక్తిగత ప్రయోజనాల కోసం సీనియారిటీ లిస్టులో ఉన్న ఎస్సీ, ఎస్టీ బిసి ఆచార్యుల అవకాశాలను దెబ్బతీశారు. అంబేద్కర్ యూనివర్సిటీ శ్రీకాకుళంలో ఆరున్నర సంవత్సరాలు రిజిస్ట్రార్‌గా పనిచేయడమే గాక అవినీతి ఆరోపణలున్న వద్దాది కృష్ణమోహన్‌ను రిజి స్ట్రార్‌గా కొనసాగించారు.

ఎపి సెట్ కన్వీనర్‌గా దాదాపు పది సంవత్సరాలుగా పనిచేస్తూ ఇప్పటికీ కొనసాగుతున్న ఆచార్యుడు కె.శ్రీనివాసరావు సెక్రటరీ హోదా అనుభవించారు. సెక్రటరీ హోదాలో ఉన్న వ్యక్తిని సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా నియమించకూడదన్న వర్సిటీ సాంప్రదాయాన్ని తుంగలో తొక్కి తిరిగి ఆయనని నియమించారు. వేరే వ్యక్తులు సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వస్తే యుజిసి, రూసా పథకం కింద మంజూరు చేసిన వందల కోట్ల రూపాయల నిధుల గోల్‌మాల్ వ్యవహారం బయటపడుతుందనే ఉద్దేశంతో ఆచార్య శ్రీనివాసరావు పదవీ విరమణ చెందినప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా ఆయనను సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ గా కొనసాగించారు. ప్రసాదరెడ్డి బినామీ విద్యాసంస్థ వెల్ఫేర్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన వ్యక్తి జేమ్స్ స్టీఫెన్ ను పాలక మండలి సభ్యుడిగా, నిబంధనలకు వ్యతిరేకంగా నియమించారు. తన బినామీ కళాశాల అయిన వెల్ఫేర్ ఇంజనీరింగ్ కళాశాల రాటిఫికేషన్ ఫీజు మాఫీచేసి అక్రమాలకు పాల్పడ్డారు.

## నచ్చనివారిపై కక్షసాధింపు చర్యలు

తమకు నచ్చిన, ఇష్టమైన వ్యక్తులతో అర్హతలతో సంబంధం లేకుండా పెద్దపీట వేసే ప్రసాదరెడ్డి తమకు నచ్చని వ్యక్తులపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారు. పదవీవిరమణ చేసిన ఆచార్యులకు యూజీసీ నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాలు తమ పరిశోధకులకు రీసెర్చి గైడెన్స్ ఇవ్వడానికి అనుమతి ఉంది. ఇందుకు సంబంధించి ఆంధ్ర యూనివర్సిటీకి సంబంధించిన బిఆర్ ఎస్ గైడ్ లైన్స్ ఉండగా, పదవీ విరమణ చెందిన ఆచార్య కోటి జాన్ పదవీవిరమణ చేసిన వెంటనే ఆయన రూమ్ తాళాలు బద్దలుగొట్టి బయటకునెట్టి అవమానపర్చారు. యూనివర్సిటీలో ఏ ఆచార్యునికి చేయని విధంగా ఒక దళిత ఆచార్యుడిని అవమానించి కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారు.

## లైంగికవేధింపుల ప్రొఫెసర్‌కు ప్రిన్సిపాల్ పదవి

యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పదవిని నిబంధనలకు విరుద్ధంగా మహిళలను లైంగిక వేధింపులకు గురి చేశారని ఆరోపణలు, కేసులున్న ఆచార్య రాజేంద్ర కర్మాకర్‌కు కట్టబెట్టారు. ఈ పదవి దక్కాల్సిన సీనియర్ ఎస్టీ మహిళా ప్రొఫెసర్‌పై వివక్ష చూపించ చడంతోపాటు అనేకమంది దళిత, గిరిజన వర్గాలకు సంబంధించినవారిపై వేధింపులకు గురిచేసి దారుణం గా ప్రవర్తించారు.

ఆచార్య రాజేంద్ర కర్మాకర్ పదవీ విరమణ తరువాత సీనియార్టీ ప్రకారం అర్హులైన ఆచా ర్యులకు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ పదవి ఇవ్వకుండా రెక్టార్ నే ఇన్చార్జిగా కొనసాగిస్తూ సీనియర్ ఆచార్యుల అవకాశాలను పోగొట్టి నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. ఎంతోమంది సీనియర్ ఎస్టీ మహిళ ఆచార్యులు ఉండగా, ఎస్టీల కోటాలో ప్రొఫెసర్‌గా కూడా కానీ ఒక జూనియర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, తెలంగాణ ప్రాంతానికి చెందిన మహిళను పాలకమండలి సభ్యురాలుగా నియమించి సీనియర్లకు అన్యాయం చేశారు. యూనివర్సిటీని జేబు సంస్థగా మార్చుకున్న ప్రసాద్ రెడ్డి పాలకమండలిని తమ గుప్పెట్లో పెట్టుకొని వ్యక్తిగత అజెండాతో పనిచేస్తూ యూనివర్సిటీ అభివృద్ధి, ప్రయోజనాలను దెబ్బతీశారు.

## గిట్టనివారిపై వేధింపులు

ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగంలో హెచ్ఆర్ విభాగానికి సంబంధించిన ఎస్టీ సామాజిక వర్గానికి సంబంధించిన ఆచార్య అరుణ్ కుమార్‌కి నిబంధనల ప్రకారం విభాగాధిపతి ఇవ్వవలసి ఉండగా, అతనిని కాదని ప్రిన్సిపాల్‌ను ఇంచార్జి హెడ్‌గా నియమించారు. అరుణ్‌కుమార్‌ను వివక్షకు గురి చేయడం, ఏకంగా ఒక వ్యక్తి కోసం సదరు డిపార్ట్మెంట్ నే కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగంలో కలిపి వేయడం, ఎంహెచ్ఆర్ఎం విద్యార్థుల భవిష్య త్తు ఓను ప్రమాదంలోకి నెట్టారు. దళిత ఆచార్యుడు ఆచార్య ప్రేమానందం విషయంలో అండగా నిలిచా రనే కక్షతో దళిత స్కాలర్ ఆరేటి ఉమామహేశ్వరరావు పిహెచ్ డి 10 సంవత్సరాలు కాలవ్యవధి ముగిసింద నే సాకుతో అతని పిహెచ్డిని క్యాన్సిల్ చేశారు. అసలు డిపార్ట్ మెంట్ కే రాని, ఎటువంటి ట్రాక్ రికార్డు లేని ఆచార్య నిమ్మ వెంకట్రావు స్కాలర్ స్టేట్ డైరెక్టర్‌కి మాత్రమే పిహెచ్‌డి కొనసాగించారు. తమగురువు విజయసాయిరెడ్డి చెప్పారని నిమ్మ వెంకట్రావుతోపాటు మరో 10మంది 10 సంవత్సరాల కాలవ్యవధి దాటిన వారిని అనుమతించి దళిత రీసెర్చ్ స్కాలర్ విషయంలో మాత్రం నిబంధనల సాకుచూపి క్యాన్సిల్ చేశారు.

## కోర్టు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగింపు

ఆంధ్ర యూనివర్సిటీలో జరిగిన అవకతవకలపై గౌరవ హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం W.P.Pill 223/2017 విషయంలో చర్యలను అనుసరించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వారు విడుదల చేసిన G.O.Rt.No. 167 తేది.05.10.2017 ప్రకారం అడ్డగోలుగా ఉద్యోగం పొందిన ఆచార్య ఎన్ఏడిపాల్ తదితరులను ఉద్యోగం నుండి తొలగించాలని, అప్పుడు అమ్ముకున్న రీసెర్చ్ సీట్లను రద్దుచేయాలని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు ఉన్నాయి. అయితే యూనివర్సిటీలో దళితులు చేసే ఉద్యమాలను అణిచి వేయాలంటే అంటే ఇటువంటి వ్యక్తులు అవసరం ఉందని గ్రహించి వ్యక్తిగత స్వార్థం కోసం వారికి ఉన్నత పదవులు ఇచ్చి దళితుల అవకాశాలను దెబ్బతీశారు. ఆచార్య ఎన్ఏడి పాల్ పదవీ విరమణ చెందిన తర్వాత కూడా అతనికి పదవులు ఇచ్చి యూనివర్సిటీలోనే ఉంచటం యూనివర్సిటీలో ప్రసాద్ రెడ్డి చేసిన దారుణాలకు అద్దం అదుపు లేదని చెప్పడానికి నిదర్శనం. అర్హతలతో సంబంధం లేకుండా ఆచార్య తోడేటి షారోన్ రాజుని విద్యా విభాగ అధిపతిగా కొనసాగించారు. లైంగిక వేధింపుల ఆరోపణలతోపాటు దొంగ పి హెచ్ డితో ఆచార్యునిగా చలామణి అయిన నల్లా సత్యనారాయణను డీన్‌గా కొనసాగించి ఏయూ పరువు ప్రతిష్టలను భ్రష్టుపట్టించారు.

## క్వార్టర్ల కేటాయింపులో పక్షపాతం

ఆంధ్ర యూనివర్సిటీ క్వార్టర్స్ కేటాయింపు విషయంలో కూడా పక్షపాతం చూపారు. తన అనుచరుడు ఆచార్య తోడేటి షారోన్ రాజు సిఫార్సు చేసి తీసుకువచ్చిన నాన్-టీచింగ్ మహిళ ఉద్యోగికి ప్రొఫెసర్ క్వార్టర్స్ ఇచ్చారు. ఆంధ్ర యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగిగా కొనసాగుతూనే సాక్షి దిన పత్రికలో ఉద్యోగిగా కొనసాగుతున్న నరసింహంకు కూడా ప్రొఫెసర్స్ క్వార్టర్స్ లోనే అవకాశం కల్పించారు. వైస్ చాన్సలర్ దగ్గర నాన్ టీచింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డికి కూడా అత్యంత హంగులతో ప్రొఫెసర్ క్వార్టర్స్ కేటాయించి 40 లక్షల రూపా యలతో అధునాతన సౌకర్యాలు కల్పించారు. ఈ క్వార్టరకు మినిమం రెంట్ మాత్రమే వసూలు చేశారు. యూనివర్సిటీలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్న ఆచార్య జాన్ భార్యకు పాడుబడిన ప్రొఫెసర్ క్వార్టర్ కేటాయించారు. ఆచార్య జాన్ పదవీ విరమణ చేసిన తరువాత పెన్షన్ సెటిల్ కాకపోతే నిబంధనల ప్రకారం మినిమమ్ రెంట్ వసూలు చేయవలసి ఉండగా, అతనిపై కక్షసాధింపుతో నెలకు 70వేలు రెంటు పే చేయాలనడం దళితులపై విసి వేధింపులకు నిదర్శనం.

## ఎస్సీ, ఎస్టీ, బిసిలకు అన్యాయం

ఆంధ్ర యూనివర్సిటీలో పేద బడుగు ఎస్సీ ఎస్టీ వర్గాల చదువుకునే అనాదిగా కొనసాగిస్తున్న 18 రకాల పి.జి కోర్సులను ప్రాచీన హోదా కలిగిన యూనివర్సిటీలో ఎత్తివేసి పేదవిద్యార్థులకు తీరని అన్యాయం చేశారు. ఎంతో మంది రిజర్వుడ్ వర్గాల ఉద్యోగ అవకాశాలను దెబ్బతీసి నిరుద్యోగుల జీవితాలను ప్రశ్నార్థకం చేశారు. విసిని ప్రశ్నించే దళిత పరిశోధకులు సాధించిన నేషనల్ ఫెలోషిప్‌లకు సంబంధించిన పత్రాలపై సంతకాలు చేయకుండా వారి భవిష్యత్తును నాశనం చేశారు. ఆంధ్రా యూనివర్సిటీకి యుజిసి ఇచ్చే రూసా నిధులను దుర్వి నియోగం చేసి ఎస్సీ ఎస్టీ బీసీలకు సంవత్సరానికి 100 పోస్ట్ డాక్టర్ ఫెలోషిప్ లుగా ఇవ్వాల్సిన నెలకు 75వేల రూపాయలు, 400 మంది పరిశోధక విద్యా ర్థులకు డాక్టరల్ ఫెలోషిప్ కింద ఇవ్వాల్సిన నెలకు 50వేల రూపాయలను ఇవ్వకుండా వారి ఆర్థిక ప్రయోజనాలను తీశారు. నాటి విసి ప్రసాదరెడ్డి విద్యార్థి వ్యతిరేక, దళిత గిరిజన వ్యతిరేక, బీసీ ఉద్యోగుల వ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నారనే అక్కసుతో విద్యార్థి నాయకులు ఆరేటి మహేష్, నాటి ఏపీ టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి ప్రణవ్‌గోపాల్‌పై కిరాయి మూకలను ఉసిగొల్పారు.

# ఆర్థికాభివృద్ధిలో విద్యుత్ వ్యవస్థ కీలకం

- వైసీపీ చర్యలతో విద్యుత్ శాఖకు రూ.1.29 లక్షల కోట్ల నష్టం
- వస్త్ర పరిశ్రమలకు రాయితీ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తాం
- కొవ్వాడ అణు విద్యుత్కేంద్రం పనులు వేగవంతం
- ట్రాన్స్‌ఫార్మర్ల దొంగలు, కొనుగోలుదారుల నుంచే రికవరీకి చర్యలు
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టీకరణ

అమరావతి (చైతన్య రథం): రాష్ట్రాభివృద్ధిలో విద్యుత్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని ఇంధన మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. విద్యుత్ శాఖకు సంబంధించి శాసనసభలో బుధవారం జరిగిన చర్చలో మాట్లాడుతూ... 2019లో ఆంధ్రప్రదేశ్‌ను మిగులు విద్యుత్ రాష్ట్రంగా వైసీపీ ప్రభుత్వానికి అప్పగించామని గుర్తు చేశారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో తొమ్మిదిసార్లు విద్యుత్ ఛార్జీలుపెంచి ప్రజలపై భారం మోపారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వ అనాలోచిత చర్యలతో విద్యుత్ శాఖకు మొత్తంగా రూ.1.29 లక్షల కోట్ల నష్టం వాటిల్లిందన్నారు. పీపీఏలను రద్దు చేయడంతో పాటు వీటీపీఎస్, కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్ల విస్తరణను వైసీపీ ప్రభుత్వం అడ్డుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.10,000 కోట్లతో ఇష్టానుసారం విద్యుత్ కొనుగోళ్లు చేశారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యుత్ వ్యవస్థను మరలా గాడిలో పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని 60 శాతం విద్యుత్ కొనుగోళ్లను తగ్గించామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు. జెన్కో నుంచి రికార్డుస్థాయి విద్యుదుత్పత్తిని చేశామని చెప్పారు. విద్యుత్ శాఖకు పూర్వ వైభవం సాధించే దిశగా ముందుకెళ్తున్నామని తెలిపిన మంత్రి గొట్టిపాటి... రాబోయే రోజుల్లోనూ ఒక్క రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలను పెంచకూడదని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. కరెంట్ కోతలను తగ్గించి... రైతులకు తొమ్మిది గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. 200 యూనిట్లలోపు వాడే ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు కూడా ఉచిత విద్యుత్ పథకంతో ఎటువంటి బిల్లులు ఉండవని వెల్లడించారు.

### లైన్ మెన్ల కొరతను అధిగమిస్తాం

శాసనసభలో గౌరవ సభ్యులు అడిగిన పలు ప్రశ్నలకు విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



సమాధానం చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా లైన్‌మెన్ల కొరతను అధిగమించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఆధార్ కార్డ్ ఆధారిత విద్యుత్ కనెక్షన్ల విషయంలో వస్తున్న సమస్యలనూ పరిష్కరించి సరైన ఆధార్ కార్డు ఉన్న వారికి కనెక్షన్లను మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు. విద్యుదాఘాత ప్రమాదాల వలన నష్ట పోయిన వారికి అండగా ఉండటంతో పాటు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. లక్షలాది మంది ఆధారపడ్డ వస్త్ర పరిశ్రమకు విద్యుత్ రాయితీలను ఇచ్చే విషయాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. పునరుత్పాదక విద్యుత్ సంస్థలకు బ్యాంక్ రుణాల సౌకర్యంపై చర్చించి నిర్ణయం తీసుకుంటామని ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా కొవ్వాడ అణు విద్యుత్ కేంద్రానికి భూసేకరణ పనులు పూర్తయ్యాయని.. నిర్మాణ పనులు వేగవంతం చేస్తామని వెల్లడించారు.అదేవిధంగా ఆర్డీఎస్ఎస్ పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ సహకారంతో రైతులకు మరింత నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రద్దీ ప్రాంతాల్లో భూగర్భ కేబుళ్లను ఏర్పాటు చేయడంతోపాటు అధిక లోడ్, లోఓల్టేజ్ సమస్యలను పరిష్కరించడానికి సబ్‌స్టేషన్ల నిర్మాణం కూడా చేపడుతున్నామని మంత్రి వివరించారు.

### గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతులు...

ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ -2024లో భాగంగా ఆంధ్రప్రదేశ్‌నుంచి గ్రీన్ హైడ్రోజన్ ఎగుమతి చేసేలా ప్లాంట్లను నెలకొల్పుతామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఆ దిశగా ఇప్పటికే చర్యలు చేపట్టిందని వివరించారు. అదే విధంగా ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాల నివారణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించామన్నారు. రైతులనుంచి దొంగిలించిన ట్రాన్స్‌ఫార్మర్లు సాధ్యమైనంత త్వరగా వారికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దొంగలు, వాటిని కొన్న వ్యాపారులనుంచే ట్రాన్స్‌ఫార్మర్లను రికవరీ చేస్తామని మంత్రి గొట్టిపాటి ప్రకటించారు.

---

# జూన్‌కి 3 లక్షల ఇళ్లు

- ప్రారంభోత్సవాలకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది
- పిఎంఎవై 1.0 పథకం గడువు ఏడాదిపాటు పొడిగింపు
- ఎస్సీ, ఎస్టీ, పివిటిజి, బిసి గృహ లబ్ధిదారులకు అదనపు సాయం
- గృహ నిర్మాణ లబ్ధిదారులకు సకాలంలో మెటీరియల్ సరఫరాకు కృషి
- రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి




అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలో వచ్చే జూన్ నెలాఖరులోగా 3 లక్షల గృహాల నిర్మాణాలను పూర్తి చేసి ప్రారంభించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్టు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఈమేరకు బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ 2019-24 మధ్యకాలంలో రాష్ట్రానికి మొత్తం 18.04 లక్షల గృహాలు మంజూరైతే.. గత ప్రభుత్వం కేవలం 5.87 లక్షల ఇళ్లను మాత్రమే పూర్తి చేసి, 12.20 లక్షల గృహ నిర్మాణాలను అసంపూర్తిగా వదిలేసిందని పేర్కొన్నారు. అదేవిధంగా 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం ఎస్సీ గృహ నిర్మాణ లబ్ధిదారులకు రూ.50,000, ఎస్టీలకు రూ.75,000 అదనపు ఆర్థిక సాయం అందించేదని, కానీ గత ప్రభుత్వం ఈ అదనపు సాయాన్ని రద్దు చేయడమే గాక యూనిట్ విలువను రూ.1.8 లక్షలకు తగ్గించిందన్నారు. ఈ మొత్తంలో కేవలం రూ.30,000 మాత్రమే గత ప్రభుత్వం అందజేయడం జరిగిందని తెలిపారు. గృహ నిర్మాణానికి కేటాయించిన నిధులను కూడా గత ప్రభుత్వం అస్తవ్యస్త విధానాలతో వేరే పథకాలకు మళ్లించడంతో రాష్ట్రంలో గృహ నిర్మాణ పథకాలు పూర్తిగా కుంటుపడ్డాయని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు.

అయితే గతంలో తమ ప్రభుత్వం అందించిన అదనపు సాయాన్ని తిరిగి పునరుద్ధరిస్తూ ఈనెల 10న ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసిందన్నారు. ఈ ఉత్తర్వుల మేరకు ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ.50 వేలు, ఎస్టీ లబ్ధిదారులకు రూ.75 వేలు మరియు పివిటీజీలకు రూ.లక్ష అదనపు ఆర్థిక సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. పిఎమ్ఏవై (అర్బన్) బిఎల్సీ-1.0, పిఎమ్ఏవై (గ్రామీణ్) - 1.0 మరియు పి.ఎం.జన్మన్ పథకాల క్రింద ఇప్పటికే గృహాలను మంజూరు చేయబడిన దాదాపు 5,98,710 లబ్ధిదారులకు ఈ అదనపు ఆర్థిక సహాయం వర్తిస్తుందన్నారు. వీరిలో 1,57,383 మంది ఎస్సీలు, 45,766 మంది ఎస్టీలు, 3,73,204 మంది బీసీలు మరియు 22,357 పీవీటీజీ లబ్ధిదారులు ఉన్నట్టు తెలిపారు. ఈవిధంగా గృహ లబ్ధిదారులకు అదనపు సాయం అందజేయడం వల్ల ప్రభుత్వంపై దాదాపు రూ.3,219.75 కోట్ల భారం పడుతుందని, అయినప్పటికీ పేదవాళ్లకు సాయం చేయాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నిర్ణయం తీసుకున్నారని వివరించారు.

ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి 1.25 లక్షల గృహ నిర్మాణాలను పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 7.25 లక్షల గృహ నిర్మాణాలను మార్చి 2026లోగా పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు వీటిలో 5 లక్షల గృహాలను ఈ ఏడాది జూన్‌లోపు పూర్తి చేయనున్నామని, మిగిలిన గృహాలను వచ్చే ఏడాది మార్చి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0 పథకం అమలు గడువు ముగిసిపోవడంతో, ఆ గడువును పొడించాలని తమ ప్రభుత్వం చేసిన కృషి సఫలీకృతమైందని, వచ్చే ఏడాది మార్చినాటికి కేంద్ర ప్రభుత్వం ఈ గడువును పొడిగించిందని తెలిపారు. సమయాన్ని సద్వినియోగం చేసుకుని, త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు ఆయన సూచించారు.

---

# నిర్దుష్ట సమయంలో నిధులు వినియోగించండి

## బడ్జెట్ వినియోగంపై మంత్రి ఫరూక్ సమీక్ష



అమరావతి (చైతన్య రథం): రాష్ట్రంలోని మైనార్టీల సంక్షేమానికి ఉద్దేశించిన బడ్జెట్‌కు సంబంధించిన వినియోగంపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్ష చేశారు. బుధవారం వెలగపూడి సచివాలయంలోని మైనారిటీ సంక్షేమ పేషి కార్యాలయంలో అధికారులతో చర్చించారు. ప్రస్తుత మార్చి నెల ఆఖరిలోగా 2024-2025 ఆర్థిక సంవత్సరానికి కేటాయించబడిన బడ్జెట్‌లో ఆయా పనులకు సంబంధించిన నిధులను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. మైనారిటీల సంక్షేమానికి ఉద్దేశించిన బడ్జెట్‌కు అనుగుణంగా ప్రణాళికాబద్ధంగా నిధుల వినియోగమయ్యేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్రంలోని షాదీఖానాల నిర్వహణ విషయంలో ప్రస్తుత గైడ్‌లైన్స్ స్థానంలో కొత్త గైడ్‌లైన్స్ రూపొందించి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి, సక్రమ నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు. ప్రభుత్వం నుండి అందుతున్న పింఛన్ల సొమ్మును మసీదుల నిర్వహణ కమిటీలకు కాకుండా నేరుగా తమకే అందేలా చూడాలని ఇమాములు, మౌజన్లు తదితరుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు తదుపరి చర్యలు చేపట్టేందుకు వీలుగా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు మసీదుల కమిటీలు, ప్రభుత్వంనుంచి మంజూరై మసీదుల కమిటీల ద్వారా పింఛన్లు అందుకునే వారితో మాట్లాడి నివేదిక అందజేయాలని మంత్రి ఫరూక్ ఆదేశించారు.

---

# నాట్స్ సంబరాలకు మంత్రి కొండపల్లికి ఆహ్వానం

అమరావతి (చైతన్య రథం): అమెరికాలోని ఫ్లోరిడా, తంపాలో ఈ ఏడాది జూలై 4 నుంచి 6 వరకు జరిగే నార్త్ అమెరికా తెలుగు సొసైటీ (నాట్స్) ఎనిమిదవ అమెరికా తెలుగు సంబరాల్లో పాల్గొనాలని రాష్ట్ర ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను ఉత్తర అమెరికా తెలుగు సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఈమేరకు అమరావతిలోని ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల మంత్రి కార్యాలయంలో బుధవారం ఆయనను ఉత్తర అమెరికా తెలుగు సంఘం సభ్యులు కలిశారు. ఈ ఉత్సవాల్లో తప్పనిసరిగా పాలుపంచుకోవాల్సిందిగా నాట్స్ ప్రతినిధులు మంత్రిని కోరారు. ఈ సందర్భంగా నాట్స్ అధ్యక్షులు మందాడి శ్రీహరి, గుత్తికొండ శ్రీనివాస్, పిన్నమనేని ప్రశాంత్ తదితరులు మంత్రిని కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు.



# రీ సర్వేలో సమస్యలు పరిష్కరించాం



- జాయింట్ ఎల్పీఎమ్‌ల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- భూముల రిజిస్ట్రేషన్లకు ఎటువంటి ఇబ్బందుల్లేవు
- శాసనసభలో రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి, (చైతన్యరథం): గత ప్రభుత్వ హయాంలో జరిపిన రీ సర్వేలో తలెత్తిన సమస్యలను దాదాపు 98 శాతానికి పైగా పరిష్కరించామని రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. జాయింట్ ఎల్పీఎమ్‌లలో ఏర్పడిన సమస్య కారణంగా భూ యజమానులు భూములు మ్యుటేషన్ చేసుకునేందుకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. గత ప్రభుత్వం శాస్త్రీయంగా రీ సర్వే ప్రాజెక్టును అమలు చేయకపోవడం వల్లే ఈ సమస్యలు తలెత్తాయని చెప్పారు. మంగళవారం శాసనసభలో రీ సర్వేలో తలెత్తిన సమస్యలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి అనగాని సత్యప్రసాద్ సమాధానమిచ్చారు. జాయింట్ ఎల్పీఎమ్‌లలో సమస్యలు ఉత్పన్నమయ్యాయని చెప్పారు. ఒకే ఎల్పీఎమ్‌లో వేర్వేరు భూ యజమానులు ఉండడంతో వారిని వ్యక్తిగత ల్యాండ్ పార్షియల్స్‌గా సబ్ డివిజన్ చేసేంత వరకు వారు తమ ఆస్తులను మ్యుటేషన్ లేదా రిజిస్ట్రేషన్ చేయించడానికి ఇబ్బంది ఏర్పడిందన్నారు. జాయింట్ ఎల్పీఎమ్‌లను విడగొట్టి రిజిస్ట్రేషన్‌కు అనుకూలంగా మార్చేందుకు గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ సబ్ డివిజన్ సిటిజన్ సర్వీసులను ప్రవేశపెట్టామన్నారు. సబ్ డివిజన్ చేసుకునే భూ యజమానులకు 01.01.2025 నుండి ఆరు నెలల పాటు ఫీజు నుండి మినహాయింపు నిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిందన్నారు. భూ యజమానులు ఇబ్బంది లేకుండా తమ భూములను సబ్ డివిజన్ చేయించుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. భూ యజమానుల కోరిక మేరకు సరిహద్దు తప్పులను సరిచేసేందుకు బీఎస్ఓ 34 పేరా నెంబర్ 8 లో వీలు కల్పించామన్నారు. ఇప్పటి వరకు సబ్ డివిజన్ కోసం 85,571 దరఖాస్తులు రాగా 69,142 దరఖాస్తులను పరిష్కరించామన్నారు. ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల కారణంగా ప్రస్తుతం రైతులు, భూ యజమానులు తమ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఎటువంటి ఇబ్బందులు లేవని చెప్పారు.

**రీ సర్వే సమస్యల్లో 98 శాతం పరిష్కారం**

గత ప్రభుత్వ కాలంలో 6, 688 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశారని, కానీ ఆ రీ సర్వే అంతా తప్పుల తడకగా మారిందని మంత్రి అన్నారు. రీ సర్వేకు సంబంధించి భూ యజమానులకు ఎటువంటి నోటీసులు ఇవ్వలేదని, రీ సర్వే పూర్తయిన తర్వాత భూ యాజమానులు అభ్యంతరాలు తెలిపేందుకు 60 రోజులుగా ఉన్న గడువును 21 రోజులకు కుదించారన్నారు. నిబంధనల ప్రకారం కాకుండా సరిహద్దు రాళ్లపైన తమ బొమ్మలు వేసుకోవాలనే పిచ్చితో హడావిడిగా రీ సర్వే చేశారన్నారు. పాస్ పుస్తకాలపైన తన బొమ్మలు వేసుకోవాలనే పిచ్చి తప్ప రీ సర్వేను సక్రమంగా చేయాలనే ఆలోచన అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వానికి లేదన్నారు. దీంతో భూ విస్తీర్ణం, సరిహద్దు, పేర్లు దిద్దుబాటు, భూ వర్గీకరణ సమస్యలపైన భూ యజమానుల్లో అసంతృప్తి పెల్లుబికిందన్నారు. వీటన్నింటినీ సరి చేసేందుకు కూటమి ప్రభుత్వం రీసర్వే పూర్తయిన అన్ని గ్రామాల్లోనూ గ్రామ సభలు నిర్వహించి అర్జీలు స్వీకరించిందని చెప్పారు. వీటికి సంబంధించి దాదాపు 2,79,712 అర్జీలు రాగా 2,73,296 అర్జీలను అంటే దాదాపు 98 శాతం అర్జీలను పరిష్కరించామన్నారు.

**పకడ్బందీగా రీ సర్వే**

గత జనవరి 20వ తేదీన తమ ప్రభుత్వం భూముల రీ సర్వేను ప్రారంభించిందని, అయితే ఈసారి ప్రతి మండలానికి ఒక గ్రామాన్ని పైలెట్‌గా ఎన్నుకొని రీ సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామాన్ని బ్లాకులుగా విభజించి, ప్రతి బ్లాక్‌కు అధికారులను కేటాయించి రోజుకు 20 ఎకరాల మేరకే రీ సర్వే చేయిస్తున్నామని చెప్పారు. రీ సర్వే చేసే ముందు ఆ భూమికి సరిహద్దులో ఉన్న భూ యజమానులందరికీ నోటీసులు ఇచ్చి వారి సమక్షంలోనే రీ సర్వే చేస్తున్నారని చెప్పారు. ఒక బ్లాక్‌లో ఉన్న భూ యజమానులందరికీ వాట్సప్ గ్రూపు ఏర్పాటు చేసి అందరికీ ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందజేస్తున్నామని చెప్పారు. స్థానికంగా నివాసం ఉండని భూ యజమానుల విషయంలో వాట్సాప్ కాల్ లేదా వీడియో మెసేజ్ ద్వారా వారికి సమాచారాన్ని పంపి వారి సమ్మతి తీసుకోవడం సర్వే సమయంలో వారి ప్రతినిధిని నియమించుకునే అవకాశాన్ని కల్పిస్తామన్నారు.

# వైసీపీ పనికి మాలిన ప్రయత్నాలు

## - సీడ్ యాప్ చైర్మన్ దీపక్ రెడ్డి



మంగళగిరి, (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాల యంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో సీడ్ యాప్ చైర్మన్ దీపక్ రెడ్డి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు ప్రయోజనాలు అందుతున్న సమయంలో వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తూ పార్టీని కాపాడుకోవడానికే "యువపోరు" పేరుతో రాజకీయ నాటకాలు చేస్తున్నారని టీడీపీ ప్రముఖులు విమర్శించారు. వైసీపీ పార్టీ ఐ-ప్యాక్ టీంని పెట్టి డ్రామాలు చేయడం అలవాటుగా మార్చుకుందదన్నారు. కానీ కూటమి ప్రభుత్వం విద్యార్థులకు ఫీజులు చెల్లించిన విషయాన్ని స్వయంగా విద్యార్థులే చెబుతున్నారని పేర్కొన్నారు. వైసీపీ ధర్నాలో విద్యార్థులు, యువత ఎవరూ పాల్గొనలేదన్నారు. అది పూర్తిగా పొలిటికల్ స్టంట్ అని విమర్శించారు. జగన్ రెడ్డి పాలనలో నిరసన తెలిపే స్వేచ్ఛ లేకుండా ప్రజలను ఇళ్లకే పరిమితం చేస్తే, ఇప్పుడు కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి మార్గం చూపుతోందని గుర్తు చేశారు. అంత స్వేచ్ఛ ఉన్నా కూడా 'యువపోరు' వెలవెలబోయిందని ఎద్దేవా చేశారు. గతంలో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పెట్టిన ఫీజు బకాయిలలో రూ.800 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. చివరకు పిల్లలకు ఇచ్చే కోడిగుడ్లు, చిక్కీల నుంచి ఆయాల జీతాలు, క్లీనింగ్ మెటీరియల్ వరకు కూడా బకాయిలు పెట్టిన చరిత్ర జగన్ మోహన్ రెడ్డిదని విమర్శించారు. గత ప్రభుత్వం వ్యాపారవేత్తలపై రాజకీయ టెర్రరిజాన్ని నడిపిందన్నారు. దాదాపు రూ.1,80,000 కోట్ల పెట్టుబడులు జగన్ వల్లనే రాష్ట్రం కోల్పోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వ నివేదిక ప్రకారం జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు. ఎన్సీఆర్బీ నివేదిక ప్రకారం వైసీపీ పాలనలో 2,100 మంది నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకున్నారని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్ మాఫియాతో జగన్ రెడ్డి యువత భవిష్యత్తును నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-2019 టీడీపీ పాలనలో 12 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. 2014లో ఐటీ రంగంలో 5,000 ఉద్యోగాలు మాత్రమే ఉండగా, 2019 నాటికి లోకేష్ 35,000 ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం కొద్ది నెలల్లోనే 16,347 ఉపాధ్యాయుల పోస్టులు, 6,100 పోలీసు నియామకాలు చేపట్టేందుకు సిద్ధమవుతోందని వెల్లడించారు. జగన్ రెడ్డి పాలనలో ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. చంద్రబాబు పాలనలో 1,80,000 ఉపాధ్యాయులు నియమితులుకాగా, జగన్ ఒక టీచర్ పోస్టును కూడా భర్తీ చేయలేదని ధ్వజమెత్తారు. దేశ ివిదేశాల్లో రాష్ట్ర యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సీడాప్ ద్వారా యువతకు అందించే శిక్షణ జగన్ రెడ్డి పాలనలో 43 శాతం తగ్గిందని, ఇది ఆయన విధ్వంసకర పాలనకు ఉదాహరణ అని అన్నారు. శిక్షణ ఇచ్చే సిబ్బందికి కూడా జీతాలు ఇవ్వలేని జగన్ రెడ్డికి యువతపై నిజమైన ప్రేమ ఉందా అని ప్రశ్నించారు. చంద్రబాబు గారి మీద పగతో యువతను మోసం చేశారని, అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ స్టడీ సర్కిల్స్‌ను కూడా నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. ఇక యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని లోకేష్ 36 నుంచి 42 ఏళ్ల వరకు వయస్సు పరిమితిని సడలించి వారికీ మేలు చేసారని తెలిపారు.

# 160 రకాల వ్యాపారులకు ప్రభుత్వ రుణాలు

## - ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ వెల్లడి



మంగళగిరి, (చైతన్యరథం): దాదాపు 160 రకాల వ్యాపారులకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రుణాలు అందుబాటులోకి తెచ్చినట్లు ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ వెల్లడించారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డూండి రాకేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి కేవలం 9 నెలలే అయినప్పటికీ లోటు బడ్జెట్‌లో కూడా ఎన్డీయే కూటమి పాలన నిర్విఘ్నంగా సాగుతోందన్నారు. వైసీపీ పాలన వల్ల ఇబ్బందులున్నప్పటికి ఎక్కడా వెనక్కి తగ్గడం లేదన్నారు. సీఎం చంద్రబాబు ప్రతి వర్గానికి న్యాయం చేస్తున్నారన్నారు. బడుగు, బలహీనవర్గాలకే కాకుండా వెనుకబడిన తరగతులు, ఉన్నత కులాల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికీ చేయూతనిస్తున్నారన్నారు. 9 నెలల కాలంలోనే కూటమి ప్రభుత్వం అనేక విజయాలు సాధించిందన్నారు. చిన్న పిల్లల యూనిఫామ్‌లు మార్చి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారన్నారు. విద్యా వ్యవస్థలో పెను మార్పులు తీసుకొస్తున్నారన్నారు. పెన్షన్ వెయ్యి రూపాయలు పెంచామన్నారు. ఇచ్చిన హామీలు కొన్ని అమలు చేశామన్నారు. ఇంకా కొన్ని అమలు పరుస్తామన్నారు. వైసీపీ నాయకులు నోటికి ఏదొస్తే అది మాట్లాడుతున్నారన్నారు. సోషల్ మీడియాలోని పోస్టులకు, రీల్స్‌కు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. వైసీపీ నాయకులందరూ ఒకసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తోందన్నారు. ప్రతి ఒక్కరికీ భరోసాకల్పిస్తోందన్నారు. వైసీపీ హయాంలో వ్యాపారస్థులు వ్యాపారం చేయాలంటే హడలిపోయేవారన్నారు. దిక్కుతోచని పరిస్థితిలో ఉండేవారన్నారు. వారికి చేయూత ఉండేది కాదన్నారు. పేరుకే కార్పొరేషన్లు ఉండేవని కనీసం ఆఫీసులు కూడా లేవన్నారు. ఒక్క రూపాయి కార్పొరేషన్లకు ఖర్చు పెట్టలేదన్నారు. ఏ కార్పొరేషన్ ద్వారా ఎవరికీ సహాయం చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ కార్పొరేషన్లలో సిబ్బంది వారి కుర్చీల్లో దర్జాగా కూర్చోగలుగుతున్నారన్నారు. వారికి చంద్రబాబు ఒక స్థానాన్ని కల్పించారన్నారు. ప్రతి కార్పొరేషన్‌కు ఒక గుర్తింపు కలిగించారన్నారు. అన్ని కులాలవారికీ అండగా ఉంటున్నారన్నారు. సబ్సిడీ రుణాల కోసం రూ. 385 కోట్లు కేటాయించారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఆటంకం కలిగిందన్నారు. సబ్సిడీ రుణాల సమస్యను మంత్రి సవితమ్మ ద్వారా సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. ప్రతి రూపాయి అర్హులకు చెందాలనేదే చంద్రబాబు ఉద్దేశమన్నారు. ఇబ్బందులు పడుతున్న చిరు వ్యాపారులు ఏపీఓబిఎంఎంఎస్ ద్వారా రుణాలకు అప్లై చేసుకోవడానికి వెసలుబాటు కల్పించారన్నారు. దరఖాస్తు చేసుకోవడానికి పదవ తేది ఆఖరుగా ఉన్నప్పటికీ 22వ తేదీవరకు అవకాశంకల్పించారన్నారు. గూగుల్‌లో ఏపీఓబిఎంఎంఎస్ ఓపెన్ చేస్తే వ్యాపార వివరాలు మెన్షన్ చేసి కావలసిన రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ రుణాలు మూడు స్లాబులుగా పెట్టారు. 2లక్షలు, 3 లక్షలు, 5లక్షల శ్లాబ్‌లు పెట్టారు. కూటమి ప్రభుత్వం చిరు వ్యాపారులకు చేయూతనిస్తూ 2 లక్షలు రుణాలు తీసుకున్నవారికి 75 వేలు సబ్సిడీ, 3 లక్షలకు లక్షా పాతికవేలు సబ్సిడీ, 5 లక్షలు తీసుకున్నవారికి 2లక్షలు సబ్సిడీ కేటాయిస్తూ ప్రభుత్వం మార్గదర్శకాలు విడుదల చేసిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో వ్యాపారులు అనేక బాధలు, ఇబ్బందులు పడ్డారన్నారు. నిలబడేందుకు పోరాటాలు చేయాల్సి వచ్చిందన్నారు. గతంలో ప్రతి వ్యాపారం వైసీపీ నాయకులే చేయాలనే నిబంధనతో ముందుకెళ్లారన్నారు. బెల్లం అమ్ముకుంటుంటే కూడా కేసులు పెట్టారని గుర్తుచేశారు. చెత్తపై కూడా పన్ను వేశారు. ఫ్లెక్సీలు వేసుకొనే వ్యాపారులపై కూడా వైసీపీ ప్రభుత్వం గతంలో ఆంక్షలు విధించింది. కార్పొరేషన్లు పేద ప్రజలకు అండగా ఉండాలని చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. 145 రకాల సర్వీసెస్‌లో రుణాలు మంజూరు చేస్తూ జీవో విడుదల చేశారన్నారు. ఏపీఓబీఎంఎంఎస్‌లో వృత్తి ద్వారా కార్పొరేషన్‌లో అప్లికేషన్‌ను నమోదు చేసుకోవచ్చన్నారు. 16 రకాల పౌల్ట్రీ ఫామ్‌తో సహా రుణాలు మంజూరు చేస్తారన్నారు. ట్రాన్స్‌పోర్టు సెక్టార్‌లో ఎలక్ట్రికల్ ఆటోలు, ఈ-వ్యాన్లు, ప్యాసింజర్ ఆటోలకు రుణాలు పొందవచ్చని చెప్పారు. ఇంకా బుక్స్ బైండింగ్, బ్రిక్స్, చెప్పుల షాపులు, సైకిల్ షాపులు, ఫ్లెక్సీ ప్రింటింగ్స్, కిరాణా దుకాణం వంటి వాటికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. గూగుల్‌లో ఏపీఓబీఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్ర బడ్జెట్‌లో సబ్సిడీ రుణాల కోసం రూ. 385 కోట్లు కేటాయించడం సంతోషదాయకమన్నారు. చిరువ్యాపారులకు అండగా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ నిర్ణయమన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా దృఢ సంకల్పంతో సీఎం చంద్రబాబు ముందుకెళ్తున్నారని ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్ వివరించారు.

# తాను పెట్టిన బకాయిలపై తానే ధర్నాలా

- జగన్ దిగజారుడు రాజకీయం
- యువతకు ఉద్యోగాలివ్వకుండా ద్రోహం చేసి రోడ్డెక్కి ఏడుస్తున్నాడు
- 5 ఏళ్లలో కనీసం ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేయని జగన్
- నిప్పులు చెరిగిన మంత్రి డోలా



అమరావతి, (చైతన్యరథం): తాను పెట్టిన బకాయిలకు తానే ధర్నాలకు పిలుపునివ్వటం చూస్తే జగన్ మానసిక స్థితి సరిగా లేదనిపిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. బుధవారం అమరావతి వెలగపూడి సచివాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్లు అధికారం వెలగబెట్టిన జగన్ సకాలంలో ఫీజు రీయింబర్స్ మెంట్ మొత్తం చెల్లించకుండా రూ.4,271 కోట్లు బకాయిలు పెట్టాడన్నారు. అదే విషయమై నిరసనలకు పిలుపునివ్వటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ పెట్టిన ఫీజు బకాయిలు ఇప్పటికే కొత్త ప్రభుత్వం రూ. 700 కోట్లు చెల్లించిందన్నారు. నా ఎస్సీలు అంటూనే జగన్ ఎస్సీ విద్యార్థులకు రూ. 300 కోట్లు బకాయిలు పెట్టాడన్నారు. వాటిని తమ ప్రభుత్వం చెల్లించిందన్నారు. కానీ జగన్ మాత్రం ఏమీ ఎరుగనట్టు ధర్నాలకు పిలుపునివ్వడం చూసి ప్రజలు చీత్కరించుకుంటున్నారన్నారు. ఉద్యోగాలివ్వకుండా యువతను మోసం చేసింది నువ్వు కాదా జగన్ అని నిలదీశారు. మెగా డీఎస్సీ అన్న జగన్ 5 ఏళ్లలో కనీసం ఒక్క టీచర్ పోస్టు అయినా భర్తీ చేశారా అని ప్రశ్నించారు. ఏటా జాబ్ క్యాలెండర్ అని 5 ఏళ్లలో ఎన్ని జాబ్ క్యాలెండర్లు ఇచ్చాడో జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కమీషన్ల కక్కుర్తితో రాష్ట్రంలో కంపెనీలను తరిమేసి యువతకు ఉన్న ఉపాధి లేకుండా చేసింది జగన్ కాదా నిలదీశారు. ఇవన్నీ ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రజలు బుద్ధిచెప్పినా తీరు మార్చుకోకుండా జగన్ ఆడుతున్న నాటకాల్ని చీత్కరించుకుంటున్నారన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రతిపక్షాలకు కనీసం నిరసన తెలిపే హక్కు కూడా లేదన్నారు. నేడు కూటమి పాలనలో ప్రజాస్వామ్యంగా వ్యవహరిస్తున్నామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

# మందుల నియంత్రణపై ఆరోగ్య మంత్రి అసహనం

### తనిఖీల సంఖ్య, నాణ్యత తగ్గడంపై ఆందోళన - వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్



అమరావతి, (చైతన్యరథం): ప్రజారోగ్యానికి కీలకమైన మందుల నాణ్యత, సరఫరాలపై నియంత్రణను మరింత పటిష్టం చేయాలని వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) అధికారుల్ని ఆదేశించారు. డీసీఏ పనితీరు, సాధిస్తున్న ఫలితాలపై బుధవారం వెలగపూడిలోని ఏపీ సచివాలయంలో దాదాపు మూడు గంటల పాటు సమీక్ష చేపట్టారు. ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు డీసీఏ డైరెక్టర్ జనరల్ రవి పట్టన్‌శెట్టి , డైరెక్టర్ ఎంబిఆర్ ప్రసాద్‌తో పాటు మొత్తం 80 మంది అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నాణ్యమైన మందులు అందేలా చూడడానికి డీసీఏ అనే వ్యవస్థ ఉందని, అది ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం సమర్ధవంతంగా పనిచేస్తోంది అన్న భావన కలిగేలా అధికారులు పనిచేయాలని మంత్రి చెప్పారు. తమకందుతున్న సమాచారం ప్రకారం డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు మొక్కుబడిగా తనిఖీలు చేపడుతున్నారన్నారు. ఈ వైఖరిలో మార్పు రావాలని ఆయన సూచించారు. క్రమేణా తనిఖీల సంఖ్య వాటి నాణ్యత తగ్గడంపై సంఖ్యాపరంగా వివరాల్ని డీసీఏ అధికారుల ముందు ఉంచి, వీటికి సంబంధించి తక్షణమే మార్పు వచ్చేలా విధివిధానాలను రూపొందించాలని ఆయన ఆదేశించారు. 2015-16లో ప్రతి డ్రగ్ ఇన్స్ పెక్టర్ 538 తనిఖీలు చేయగా 2023-24లో అది 501కి పడిపోయిందన్నారు. దీంతో పాటు డ్రగ్ ఇన్స్‌పెక్టర్లు సేకరించే మందుల నమూనాల విషయంలో కూడా చిత్తశుద్ధి కొరవడినట్లు వెల్లడయ్యిందని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. శాంపిలింగ్ విధానం, నాణ్యతలను సూచించే దిశగా డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు సేకరించిన నమూనాల్లో మూడు శాతం ఎన్ఎస్‌క్యు (నాట్ ఆఫ్ స్టాండర్డ్ క్వాలిటీ) గా ఉండాలని కేంద్రం నిర్దేశించిన, 2015-2019 కాలంలో ఎన్ఎస్‌క్యు నాలుగు శాతానికి పైగా ఉండగా అది 2019-20లో 2.22 శాతం నుంచి 2023-24కు 1.52 శాతానికి పడిపోయిందని మంత్రి వివరించారు. ఇది ఆమోదయోగ్యం కాదన్నారు. నమూనాల సేకరణ యధాలాపంగా కాకుండా ముందస్తు సమాచార సేకరణతో పటిష్టంగా జరగాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశించారు. డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు తాము కోరుకున్న విధంగానో లేక వేరే పనిమీద వెళ్తూ దారిలో ఉండే మందుల షాపుల తనిఖీ చేపట్టకుండా కంప్యూటర్ సాఫ్ట్ వేర్ ద్వారా తనిఖీలు చేపట్టాలని మంత్రి సూచించారు. నాణ్యమైన రక్తం ప్రాధాన్యత దృష్ట్యా బ్లడ్ బ్యాంకులపై కూడా పటిష్టమైన నిఘా ఉంచాలని మంత్రి డ్రగ్ ఇన్స్ పెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలోకి ఇతర రాష్ట్రాల్లోని ఏయే ప్రాంతాల నుంచి కల్తీ మందులు వస్తున్నాయో, వాటిని ఎక్కడెక్కడ విక్రయిస్తున్నారో అన్న సమాచారాన్ని సేకరించే వ్యవస్థను ఏర్పరుచుకుని ప్రభావంతమైన తనిఖీలు చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్రంలో విచ్చలవిడిగా పెరుగుతున్న యాంటీ బయోటిక్స్ వినియోగాన్ని అరికట్టడానికి అధిక మోతాదులో వాటిని విక్రయిస్తున్న షాపుల వివరాల్ని సేకరించి, వారు వైద్యుల సూచనల మేరకు వాటిని విక్రయిస్తున్నారా లేదా అన్న విషయంపై డ్రగ్ ఇన్‌స్పెక్టర్లు దృష్టి సారించాలని మంత్రి సూచించారు.

# గుంతల రూపంలో వెంటాడుతున్న వైసీపీ పాపాలు

### అసెంబ్లీలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అసహనం



అమరావతి, (చైతన్యరథం): రాష్ట్రంలోని గుంతల రోడ్ల విషయంలో గత ప్రభుత్వం చేసిన పాపాలు ఇప్పటికీ తమ శాఖను వెంటాడుతున్నాయని రాష్ట్ర రోడ్లు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. గుడివాడ, కంకిపాడు రహదారికి సంబంధించి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అడిగిన ప్రశ్నకు అసెంబ్లీలో మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సమాధానమిచ్చారు. ఈ రహదారికి సంబంధించి రూ. 24.15 కోట్లతో మొత్తం 5 పనులు మంజూరు కాగా, ఇప్పటికే 2 పనులు పూర్తయ్యాయని తెలిపారు. గత 5 ఏళ్లలో ఒక లేయర్ రోడ్డు వేయడం గానీ, ఒక్క గుంత పూడ్చిన పాపాన నాటి వైసీపీ ప్రభుత్వం పోలేదన్నారు. దీనివల్ల నేడు రాష్ట్రానికి రావాల్సిన పెట్టుబడులు కూడా వెనక్కి పోతున్నాయన్నారు. రహదారులన్నీ దెబ్బతినడంతో ఆర్థికంగా ఇబ్బందులున్నా, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో రూ. 1081 కోట్లతో రాష్ట్రమంతా గుంతలు పూడ్చడం జరిగిందన్నారు. తమ శాఖ సమర్ధవంతంగా పనిచేస్తుందనే అభిప్రాయం ప్రజల్లో తీసుకెళ్లగలిగామన్నారు. గతంలో కాంట్రాక్టర్లు అప్పులు చేసి కొన్ని రోడ్ల పనులు చేశారన్నారు. అయితే రూ. 3500 కోట్లు కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో పెట్టారన్నారు. ఇప్పటికీ కాంట్రాక్టర్లు బిల్లులు రాక అధికారులు చుట్టూ తిరుగుతున్నారన్నారు. గత వైసీపీ చేసిన పాపాల వల్ల చాలా మంది కాంట్రాక్టర్లు నేడు ఆత్మహత్యలకు పాల్పడే పరిస్థితి నెలకొందన్నారు. రాష్ట్రంలో కీలకమైన రోడ్లకు సంబంధించి మరమ్మతులు పూర్తి చేస్తున్నామన్నారు. ఆర్ అండ్ బీ రోడ్లకు సంబంధించి ఇప్పటికే ఎమ్మెల్యేల నుంచి అనేక ప్రతిపాదనలు వచ్చాయన్నారు. సీ కేటగిరీ కింద ఇంకో రూ. 1000 కోట్లతో ప్రతిపాదనలు పంపామన్నారు. ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ వచ్చిన తర్వాత వాటిని పూర్తి చేస్తామని మంత్రి చెప్పారు.

# 17 నుండి పదవ తరగతి పరీక్షలు

- 3,450 పరీక్షా కేంద్రాలు
- విద్యార్థుల సంఖ్య 6,19,275
- పరీక్షా కేంద్రాల పరిధిలో 144వ సెక్షన్ కింద నిషేధాజ్ఞలు
- పరిసరాల్లో జిరాక్స్ నెట్ సెంటర్ల మూసివేత
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్



అమరావతి, (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 17వ తేదీ నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకూ నిర్వహించే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ కలెక్టర్లు, ఎస్పీలు, విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలపై బుధవారం రాష్ట్ర సచివాలయం నుండి కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సన్నాహక ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చీఫ్ సూపరింటెండెంట్ మినహా ఎవరి మొబైల్ ఫోన్‌ను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. ఎవరైనా మొబైల్ ఫోన్లు తీసుకువస్తే వాటిని పరీక్షా కేంద్రాల ప్రధాన గేటు వద్దే సేకరించి భద్రపర్చి పరీక్ష అనంతరం వాటిని తిరిగి అప్పగించాలన్నారు. పరీక్షలు జరిగే రోజుల్లో పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో 144వ సెక్షన్ నిషేధాజ్ఞలు విధించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లోని జిరాక్స్, నెట్ సెంటర్లన్నీ మూసి ఉంచేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను సీఎస్ విజయానంద్ ఆదేశించారు.

పరీక్షలు జరిగే సమయంలో వివిధ సోషల్ మీడియా సహా ఇతర ప్రసార మాధ్యమాల్లో పేపరు లీకు వంటి వదంతులు లేదా ఫేక్ న్యూస్ వ్యాప్తి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎస్ విజయానంద్ స్పష్టం చేశారు. ఎక్కడైనా జరిగితే వెంటనే విచారణ చేసి తగిన స్పష్టత ఇవ్వాలన్నారు. నకిలీ వార్తలు ప్రసారం చేసినట్టు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటీవల బీఈడీ పరీక్షల నిర్వహణ సమయంలో పేపర్ లీక్ వంటి వదంతులు వచ్చాయని గుర్తు చేశారు. అలాంటి వాటిపై పూర్తి అప్రమత్తంగా ఉండి పరీక్షల సజావుగా నిర్వహించాలన్నారు. వెంటనే కలెక్టర్లు, ఎస్పీల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి అధికారులతో కోఆర్డినేషన్ కమిటీ సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

అంతకుముందు రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ వి విజయ రామరాజు ఇదే విషయమై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించారు. మొత్తం 3 వేల 450 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయగా వాటిలో 163 సెన్సిటివ్ పరీక్షా కేంద్రాలుగా గుర్తించారు. అక్కడ ప్రత్యేకమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. 10వ తరగతి పరీక్షలకు మొత్తం 6, 19, 275 మంది విద్యార్థులు హాజరు కావాల్సిఉంది. వారిలో 3, 15, 697 మంది బాలురు, 3, 3, 578 మంది బాలికలు ఉన్నారు. కర్నూలు, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంది. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 156 ఫ్లయింగ్ స్క్వాడ్స్, 682 సిట్టింగ్ స్క్వాడ్స్ నియమించినట్లు వెల్లడించారు. ప్రతి జిల్లాకు ప్రత్యేక నోడల అధికారులను నియమించామని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో 08662974540 నంబరుతో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశామని జిల్లాల్లో కూడా ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని కలక్టర్లకు సూచించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించిన కాన్ఫిడెన్షియల్ మెటీరియల్‌ను ఇప్పటికే జిల్లాలకు పంపామని తెలిపారు. వేసవి దృష్ట్యా అన్ని పరీక్షా కేంద్రాల్లో అవసరమైన తాగునీటి సౌకర్యం కల్పించాలని, ప్రతి కేంద్రంలో ప్రథమ చికిత్స వంటి సేవలకు ఒక ఏఎన్ఎంను అందుబాటులో ఉంచాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరాకు ఉండేలా చూడాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

ఇదిలావుండగా 17వ తేదీ నుండి 28 వరకూ పదవ తరగతి(ఓపెన్ స్కూల్)పబ్లిక్ పరీక్షలు కూడా జరుగుతాయి. ప్రతి రోజు ఉ.9.30 గం.ల నుండి మధ్యాహ్నం 12.30గం.ల వరకూ జరుగుతాయని అధికారులు చెప్పారు. ఈ పరీక్షలకు 30వేల 334 మంది విద్యార్థులు హాజరు కానున్నారని డైరెక్టర్ విజయ రామరాజు చెప్పారు. ఈ పరీక్షలను కూడా 471 రెగ్యులర్ పరీక్షా కేంద్రాల్లోనే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు వివరించారు . పరీక్షలను సక్రమంగా సజావుగా నిర్వహించేందుకు వీలుగా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్టు విజయ రామరాజు వివరించారు. ఈ సమావేశంలో సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్ కుమార్ మీనా, సీసీఎల్ఏ జయలక్ష్మి, పలువురు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# భూ కబ్జాలపై వినతుల వెల్లువ



- టీడీపీకి ఓట్లు వేశారని.. వికలాంగుడి ఫించన్ తొలగించారు
- సెప్టిక్ ట్యాంక్‌తో వ్యాధులు ప్రబలుతున్నాయని మహిళల ఫిర్యాదు
- మా భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారు





అమరావతి, (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా కురబలకోటకు చెందిన బీవీ ప్రసన్నకుమార్ బుధవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో నేతలకు వినతి పత్రం ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తమ భూమిని పెద్దిరెడ్డి ధ్వారకానాథ్‌రెడ్డి అనుచరులు పూదు వెంకట శిద్దులు, పూదు నరసింహులు మరికొందరులు అక్రమంగా ఆన్‌లైన్ చేసుకున్నారని.. దీనిపై అధికారులతో విచారించి తమకు న్యాయం చేయాలని వేడుకున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లక్ష్మీదేవి గ్రామానికి చెందిన కొర్సా చిట్టెమ్మ గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి తన పెదనాన్న ద్వారా తనకు సంక్రమించిన భూమిని అగ్రకులాల వారు ఆక్రమించుకొని ఇబ్బంది పెదుతున్నారని వాపోయింది. తమ భూమిని సర్వే చేసి హద్దులు చూపాలని కోరింది. ఏలూరు జిల్లా వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు చెందిన రైతులు విజ్ఞప్తి చేస్తూ 2017లో పోలవరం ప్రాజెక్ట్ ముంపు భూముల్లో భాగంగా సర్వే చేసి పరిహార రివార్డ్ ప్రకటించారని అయితే ఇంతవరకు తమకు పరిహారం ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు పరిహారం ఇస్తే నిర్వాసిత కాలనీలకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని కుంజా అప్పారావు తదితరులు పేర్కొన్నారు. గత సర్పంచ్ ఎన్నికల్లో తమ కుటుంబం టీడీపీకి ఓట్లు వేసిందని కక్ష గట్టి దాదాపు పది సంవత్సరాల నుండి వస్తున్న పింఛన్‌ను వైసీపీ నేతలు తొలగించారని తనకు వికలాంగ పింఛన్ ను పునరుద్ధరించాలని సత్యసాయి జిల్లాకు చెందిన బి అనిల్ కుమార్ వేడుకున్నాడు. కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం గోరంట గ్రామానికి చెందిన రామశెట్టి లక్ష్మణరావు గ్రీవెన్స్‌లో విజ్ఞప్తి చేస్తూ తమ భార్య భార్తల మధ్య గొడవలున్నాయని, దాన్ని పరిష్కరిస్తామని చెప్పి పాస్టర్ జోషఫ్ రాజప్రసాద్ రూ. 25 లక్షలు విలువ చేసే బంగారాన్ని తీసుకొని ఇవ్వకపోవడమే కాకుండా.. తనను చంపేందుకు యత్నిస్తున్నారని.. అతనిపై చర్యలు తీసుకొని తన బంగారం తనకు ఇప్పించాలని ఫిర్యాదు చేశాడు. 15.05.2019న తన ఇంట్లో దొంగలు పడి బంగారం, డబ్బులు కాజేశారని, దీనిపై ఫిర్యాదు చేసినా ఎమైందో ఇప్పటికీ తెలియలేదని... అధికారులు త్వరగా విచారణ చేసి తమకు న్యాయం చేయాలని తిరుపతి జిల్లా పెరుమాళ్లపల్లి పంచాయతీ గాంధీపురం గ్రామానికి చెందిన ఎస్. పుష్ప మొరపెట్టుకున్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం భీముడు పాకల గ్రామానికి చెందిన నక్కా వరలక్ష్మి గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ తన తండ్రికి ప్రభుత్వం ఇచ్చిన డీఫాం పట్టా భూమిని కబ్జాదారులు ఆక్రమించుకున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు భూమిని అప్పగించాలని వేడుకుంది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రామలింగేశ్వర్ నగర్‌కు చెందిన పలువురు మహిళలు విజ్ఞప్తి చేస్తూ.. తమ ప్రాంతంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్‌ను సక్రమంగా నిర్వహించకపోవడంతో తీవ్ర దుర్వాసనతో తాము ఇబ్బంది పడుతున్నామని.. అధికారులు పట్టించుకొని సమస్యను పరిష్కరించాలని కోరారు.







## చంద్రబాబుతోనే దళితుల ఆత్మగౌరవం

### మాజీమంత్రి కేఎస్ జవహర్



మంగళగిరి, (చైతన్యరథం): దళితుల ఆత్మగౌరవానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని మాజీమంత్రి కేఎస్ జవహర్ పేర్కొన్నారు. దళితుల ఆత్మగౌరవాన్ని పెంచేం దుకు చంద్రబాబు ఎస్సీ వర్గీకరణను అమలు చేశారన్నారు. వర్గీకరణ చేసి దళితులకు సంక్షేమ ఫలాలు, అన్నింటిలో అవకాశాలు అందేలా చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే మాదిగ, మాదిగ ఉపకులాలకు న్యాయం జరుగుతుంద ని గుర్తించి దార్శనికులు చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ ద్వారా దళితులకు విద్య, ఉపాధి, అవకాశాలు మెరుగుపడతాయన్నారు. మాదిగలు తరతరాలుగా వెనుకబాటుతనానికి గురవుతున్నారని గుర్తించి డప్పు, చర్మకార వృత్తుల వారికి పెన్షన్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. లిడ్ క్యాప్ ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు బలోపేతం చేసేందుకు చంద్రబాబు చేసిన కృషి మరువలేనిదన్నారు. మలుపు, ముందడుగు పథకాలు దళితుల జీవన స్థితిగతులను మార్చాయన్నారు. భూమి కొనుగోలు పథకం దళితుల ఆత్మగౌరవాన్ని పెంచుతాయని భావించిన చంద్రబాబు దళితుల కోసం 59 పథకాలు అమలు చేశారు. వైసీపీ ప్రభుత్వం 59 పథకాలను రద్దు చేసి దళితులకు అన్యాయం చేసిందన్నారు. జగన్మోహన్ రెడ్డి రద్దు చేసిన పథకాలన్నింటినీ పునరుద్ధరించేం దుకు చంద్రబాబు కంకణబద్ధులై ఉన్నారన్నారు. ఎస్సీ రిజర్వేషన్ అమలు కోసం రాజీవ్ రంజన్ మిశ్రాతో కమిషన్ వేసి దళితులకు సమాన అవకాశాలు కల్పించేందుకు, జిల్లాను యూనిట్‌గా తీసుకుని రిజర్వేషన్ అమలు చేసేందుకు చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారు. చంద్రబాబు సారథ్యంలో దళిత జాతి అభివృద్ధి తథ్యం అన్నారు. దళితజాతి ఆత్మగౌరవం చంద్రబాబుతోనే సాధ్యమయిందని మాజీమంత్రి కేఎస్ జవహర్ పేర్కొన్నారు.

## 'యువపోరు కాదు వైసీపీ నీచరాజకీయం

### టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం



మంగళగిరి, (చైతన్యరథం): యువతకు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెట్టిన జగన్ రెడ్డి ఇప్పుడు చీప్‌గా యువపోరు అంటూ వీధి నాటకాలకు తెరతీశాడని టీడీపీ రాష్ట్ర కార్యని ర్వహక కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మం ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాల యంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఏ విద్యార్థి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతోనే మ్యానిఫెస్టోలో పెట్టిన ప్రతి హామీని అమలు పరచే దిశగా అడుగులేస్తోం దన్నారు. యువనేత లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన మాటను నిలబట్టుకుంటామని, విద్యార్థుల కు ఏవిధమైన సమస్యలు ఉన్నా వాటిని సానుకూ లంగా తీసుకుని నేరవేర్చుతామని కూటమి ప్రభుత్వం భరోసా ఇచ్చిందని నాదెండ్ల బ్రహ్మం అన్నారు. అయితే రాష్ట్రం ప్రశాంతంగా విద్యార్థుల చదువులు చక్కగా సాగుతున్న పరిస్థితుల్లో జగన్మో హన్‌రెడ్డి అమాయకులను, నిరుద్యోగులను రెచ్చ గొట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాడని ఆయన ధ్వజమెత్తారు. కొంత మంది వైసీపీ రాజకీయ నిరుద్యోగులు యువ పోరు అని ముందుగా అన్నారు.. ఆ తరువాత అదికాస్తా అన్ని మలుపులు తిరిగి ఫీజు పోరులోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. గత వైసీపీ ప్రభుత్వం పేద విద్యార్థులకు చేసిన అన్యాయం మీద ఈ కూటమి ప్రభుత్వం వచ్చిన 9 నెలల్లోనే మంత్రి లోకేష్ చేస్తున్న ప్రక్షాళనకు టైం, ప్లేస్ చెబితే చర్చకు సిద్ధమని సవాలు విసిరితే ఎవరు స్పందించ లేదన్నారు. శాసనమండలి ప్రశ్నోత్తరాలలో సభ్యులు అడిగిన దానికి సమాధానంగా వైసీపీ పెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల్లో రూ. 800 కోట్లు విడుదల జరిగిందన్నారు. అంతేకాక కోడిగుడ్లు, చిక్కీలకు రూ. 352 కోట్లు విడుదల చేశారన్నారు. అయినప్పటికీ పదే పదే అబద్ధాలు చెబుతూ.. అక్రమ సంపాదన సొమ్ముతో పేపర్లో, సాక్షి మీడియాలో అబద్ధాలు వడ్డించే ప్రయత్నం చేస్తూ రాస్తూ ఉన్నారన్నారు. విశాఖలో ఒక ర్యాలీలో పాల్గొన్న కొంత మంది విద్యార్థులు ప్ల కార్డులు పట్టుకుని వారు కూటమికే జై అంటూ విద్యారంగాన్ని ప్రక్షాళన చేసిన నాయకుడు లోకేష్ అంటూ నినదించారన్నారు. వైసీపీ ప్లకార్డులు పట్టుకున్న వారి మనస్సులో మాత్రం 9 నెలల్లో విద్యారంగాన్ని గాడిలో పెట్టి ముందుకు నడిపి స్తున్న కూటమి ఘనత మెదలదాన్ని జగన్ జీర్ణించు కోలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం నాడు పెట్టిపోయిన బకాయిలను కూటమి ప్రభుత్వం విడుదల చేస్తోందనేది జగమెరిగిన సత్యం అన్నారు. కానీ ఏమి ఎరగనన్నట్లు జగన్ రెడ్డి ఆత్మవంచనకు గురిచేసే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. అవినీతి, అరాచకం దోపిడీ, దగా కుట్ర పునాదులపై పుట్టిన పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ధ్వజమెత్తారు. సొంత బాబాయి వివేకానంద రెడ్డిని హత్య చేయించిన జగన్‌రెడ్డి తరువాత విగ్రహాలు పెట్టి పూలదండలు వేసి రాష్ట్రాన్ని నమ్మించాలని చూశాడన్నారు. 22 సార్లు కరెంటు చార్జీలు పెంచి కరెంటు చార్జీలు మీద నిరసన, ధర్నాలు చేస్తానని ప్రచారం చేసినట్లు తాజాగా అదే దారిలో తానే తప్పు చేసి తన తప్పుపై నిరసన తెలియజేసే ఏకైక వ్యక్తిగా జగన్ రెడ్డి చరిత్రలో మిగిలిపోతాడన్నారు. తన పార్టీని బ్రతికించుకోవడం కోసమో, తన పార్టీలో ఉన్న రాజకీయ నిరుద్యోగుల కోసమో ఇలాంటి వికృత చేష్టలకు పాల్పడుతున్నాడే తప్ప చిత్తశుద్ధి లేదన్నారు. అంతేకాక విద్యార్థులు గాని, వారి తల్లిదండ్రులు కాని స్పందించక పోవడం జనం గమనిస్తున్నారన్నారు. 2 లక్షల ఉద్యోగాలు భర్తీ, జాబ్ క్యాలెండర్, డీఎస్సీ అని జగన్‌రెడ్డి ఒక్క డీఎస్సీ కూడా వేయలేదన్నారు. అసలు జాబ్ క్యాలెండర్ ప్రకటించకపోవడం వల్లే 11 సీట్లతో సాగనంపారన్నారు. 2014 నుండి 19 వరకు 16 లక్షల మందికి చంద్రబాబు ఫీజు రియంబర్స్ మెంట్ ఇస్తే.. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దాన్ని 9 లక్షలకు కుదించి 7 లక్షల మంది ఎగనామం పెట్టారన్నారు. ఇస్తానన్న 9 లక్షల మందిలో కూడా రూ. 4350 కోట్ల ఫీజు బకాయిలు పెడితే అందులో లోకేష్ రూ. 800 కోట్లు లు విడుదల చేశారన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు వారి తల్లిదండ్రులు అర్థం చేసుకుని కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచారని నాదెండ్ల బ్రహ్మం వివరించారు.

చైతన్యరథం

# యాజమాన్యాల బాధ్యత పెరగాలి

- కార్మికుల భద్రతతోనే స్వర్ణాంధ్ర కల సాకారం
- విజయవాడలో ఘనంగా 54వ జాతీయ భద్రతా వారోత్సవాలు
- జెండాను ఆవిష్కరించి ప్రారంభించిన మంత్రి వాసంశెట్టి




విజయవాడ, (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా విజయవాడలో బుధవారం 54వ జాతీయ భద్రత వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. రాష్ట్ర కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ జెండా ఆవిష్కరించి ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వే కమ్యూనిటీ హాల్‌లో జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ముఖ్యంగా 54వ జాతీయ భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని కార్మికులతోపాటు సామాన్య ప్రజానీకంలోనూ భద్రతపట్ల అవగాహన కల్పించే మహత్తరమైన బాధ్యత తమపై వేసుకుని కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి ముందుకొచ్చిన కొండపల్లి ఇండస్ట్రియల్ అసోసియేషన్‌కు, అన్నివిధాల సహకరించిన రవాణాశాఖ అధికారులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా జాతీయ భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని కార్మిక కుటుంబ సభ్యులను కలవడం ఆనందంగా ఉందన్నారు. అందరికీ భద్రతపై అవగాహన కల్పించే ఉద్దేశంతోనే వారోత్సవాలను పెద్దఎత్తున నిర్వహించాలని నిర్ణయించామన్నారు. కేవలం కార్మికులకే కాకుండా సామాన్య ప్రజానీకానికి, విద్యార్థులందరికీ భద్రతపట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో పాఠశాలల్లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. పోటీల్లో గెలుపొందిన వారందరికీ మంత్రి అభినందనలు తెలిపారు. కార్మికుల భద్రతతోనే స్వర్ణాంధ్రప్రదేశ్ కల సాకారం అవుతుంది అనే స్పష్టమైన సందేశం ఈ ఉత్సవాలలో ఇమిడి ఉందని మంత్రి సుభాష్ పేర్కొన్నారు. కార్మికుల భద్రత విషయంలో యాజమాన్యాలు మరింత బాధ్యత తీసుకోవాలనీ, ఎప్పుడైతే కార్మికుడు పరిశ్రమలో అడుగుపెట్టాడో అప్పుడే అతని ప్రాణం యజమాని చేతిలో ఉన్నట్లేనని అన్నారు. రోజు భద్రతా ప్రతిజ్ఞను పాటించి అవగాహన కలిగించాలన్నారు. భద్రత నియమాలను సరళమైన భాషలో కార్మికులందరికీ అర్థమయ్యేలా రూపొందించాలన్నారు. కార్మికుల భద్రత విషయంలో ప్రభుత్వం ప్రభుత్వం కీలక బాధ్యతలు తీసుకుంటుందని, పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలపై సలహాలు ఇచ్చేందుకు వసుధ మిశ్రా నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేశారన్నారు. కమిటీ రిపోర్ట్ నెలలో వస్తుందనీ, రిపోర్ట్ ఆధారంగా భద్రత చర్యలను పాటించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్పీతోపాటు కొండపల్లి ఇండస్ట్రీస్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, అసోసియేట్ ప్రతినిధి రామచంద్రరావు, రామ్స్ ప్లాంట్ హెడ్ ఆశిష్‌కుమార్, కెసిపి ప్లాంట్ హెడ్ మధుసూదన్ రావు, జాయింట్ చీఫ్ ఆఫ్ ఇన్స్పెక్టర్ మోహన్‌రావు, ఉషశ్రీ, డిసిపిఐ శివకుమార్ రెడ్డి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**ఉత్సాహంగా సమైక్యత వాక్**

తొలుత విజయవాడ బిఆర్‌టిఎస్ రోడ్‌లో విద్యార్థులు కార్మికులతో కలిసి సమైక్యత నడక నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందం మాక్ డ్రిల్లు నిర్వహించి మంత్రికి గౌరవ వందనం అందించింది. కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించడం పట్ల కార్మికులు, విద్యార్థులను మంత్రి అభినందించారు.

# పరిశీలనలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు

### రెవిన్యూ మంత్రి సత్యప్రసాద్

అమరావతి, (చైతన్యరథం):జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అంశం రాష్ట్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. మంగళవారం శాసనసభలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై సభ్యులు కొణతాల రామక్రిష్ణ, కాల్వ శ్రీనివాసులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఏ మండలంలో రేషన్ కార్డు ఉంటే ఆ మండలంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలం ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తున్నామన్నారు. భూ సంబంధ అంశాలపై ఏర్పాటైన మంత్రివర్గ ఉప సంఘం జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై అధ్యయనం చేసి సిఫార్సు



చేస్తుందన్నారు. జర్నలిస్టులను ప్రత్యేక వర్గంగా భావించి ఇళ్ల స్థలాలను తక్కువ రేటుకు ఇవ్వడం సరైంది కాదంటూ సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, అయినప్పటికీ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ఇళ్ల పట్టాలు ఎలా ఇవ్వాలి అనే దానిపై కసరత్తు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం జర్నలిస్టులను కూడా మోసం చేసిందన్నారు. ఎన్నికలకు కొన్ని నెలల ముందు జర్నలిస్టులకు ఇళ్లపట్టాలు ఇస్తామంటూ జగన్ రెడ్డి ప్రభుత్వం జీవో ఇచ్చి హడావుడి చేసిందన్నారు. జర్నలిస్టులపై భారం మోపేలా ఇళ్ల పట్టాల జీవో రూపొందించిందన్నారు. ఇళ్ల పట్టాల మంజూరులోనూ అనేక కఠిన షరతులు పెట్టిందన్నారు. అయినప్పటికీ ఒక్క జర్నలిస్టుకు కూడా ఇళ్ల పట్టా ఇవ్వలేకపోయిందని మంత్రి పేర్కొన్నారు.

# తగునా ఇది జగన్

### యువతను తప్పుదోవ పట్టిస్తావా ప్రజలను ఏమారుస్తావా

కళ్యాణదుర్గం, (చైతన్యరథం): జగన్మోహన్ రెడ్డి ఏ మొహం అధికారంలో ఉన్నప్పుడు యువతకు ఏ ఒక్క రోజైనా ఏ ఒక్క ఉద్యోగమైనా కల్పించారా అని ప్రశ్నించారు. కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్క కూడా చేసి కేవలం 11 సీట్లకే పరిమితం చేస్తే సిగ్గు లేకుండా యువతను తప్పుదోవ పట్టించడానికి తిరిగి ప్రయత్నించడం తగునా జగన్ అని ధ్వజమెత్తారు. అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి సంవత్సరానికి 2 లక్షల 70 వేల ఉద్యోగాలు కల్పిస్తామని నమ్మబలికి నిరుద్యోగులకు మొండి చేయి చూపించారా లేదా చెప్పండని నిలదీశారు. మీరు అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో ఏ ఒక్కసారైనా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు భర్తీ చేశారా చెప్పండని అడిగారు. కనీసం ఒక్క సంవత్సరమైనా జాబ్ క్యాలెండర్ విడుదల చేసావా, పోతూ పోతూ ఫీజు రియింబర్స్మెంట్ బకాయిలు పెట్టి వెళ్ళింది నిజం కాదా అన్నారు. 4271 కోట్ల రూపాయలు వసతి దీవెన బకాయిలు చెల్లించకుండా మోసం చేసింది మీరు కాదా ప్రజలకు చెప్పాలన్నారు. 2014 -19 మధ్య అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 16 లక్షల మందికి ఫీజు రియంబర్స్మెంట్ ఇస్తే... 2019లో మీరు అధికారంలోకి వచ్చి కేవలం 9 లక్షల మందికి ఫీజు రీయంబర్స్మెంట్ కల్పించి మిగిలిన 7 లక్షల మందికి మొండి చేయి చూపించింది మీరు కాదా అని అడిగారు. 2014-19 మధ్యకాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరు లక్షల మందికి నిరుద్యోగ భృతి కల్పిస్తే అదే



మొత్తానికి 5,000 మంది ఐటీ ఉద్యోగులు మాత్రమే ఉంటే.. 2019 నాటికి అప్పటి మంత్రి నారా లోకేష్ చొరవతో 35 వేల మందికి పెంచడం జరిగింది.2019లో ఒక్క ఛాన్స్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిన నువ్వు అప్పులు తప్ప రాష్ట్రానికి ఆదాయ వనరులు ఒక్క శాతమైన సమకూర్చలేదన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు రాష్ట్రంలో ఎక్కడ చూసినా నువ్వు నీ మంత్రివర్గం నీ ఎమ్మెల్యేలు నీ అనుచరులు రాష్ట్ర సంపదను దోచుకోవడం దాచుకోవడం తప్ప ఎక్కడైనా అభివృద్ధి చేయ లేదన్నారు. మీరు చేసిన నిరంకుశత్వ పాలనను చూసి రాష్ట్ర ప్రజలు కేవలం 11 సీట్లకే పరిమితం చేసి ప్రతిపక్ష హోదాను సైతం దూరం చేస్తే గాని మీకు సిగ్గు రాలేదన్నారు. మీరు ఏ మొహం పెట్టకొని యువత పోరు అనే కార్యక్రమం ద్వారా రోడ్లపైకి వస్తున్నారు.. మీరు చెప్పే కల్లిబొల్లి మాటలు వినడానికి యువత ప్రజల సిద్ధంగా లేరు. మీకు బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నారని హెచ్చరించారు. మీరు అధికారంలోకి వచ్చి దాన్ని రద్దు చేసింది నిజం కాదా అని నిలదీశారు. నోరు తెరిస్తే నా బీసీలు నా ఎస్సీలు నా ఎస్టీలు అని మాట్లాడే నువ్వు వాళ్ళ సబ్ ప్లాంట్ నిధులను ఇతరత్రా వాటికి దారి మళ్లించి వారికి ద్రోహం చేశారన్నారు. ??2014 -19 మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రైవేట్ రంగ సంస్థలలో 12 లక్షల ఉద్యోగాలు కల్పించింది నిజం కాదా.. వాస్తావాలు చూడలేని కబోదివి అని విమర్శించారు. 2014 సంవత్సరంలో రాష్ట్ర

# అనంత నగరానికి మహర్దశ

- త్వరలోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం
- అసెంబ్లీలో ఎమ్మెల్యే దగ్గుపాటికి మంత్రి నారాయణ హామీ
- డంపింగ్ యార్డులో మాజీ ఎమ్మెల్యే భారీగా అవినీతి
- డమ్మీ మేయర్‌ను అడ్డం పెట్టుకుని చేసిన అవినీతిపై విచారణ జరగాలి
- అమరావతి, పట్టణాభివృద్ధికి నిధులు కేటాయించడంపై హర్షం



అనంతపురం, (చైతన్యరథం): ఈ బడ్జెట్ లోనే అనంతపురంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అసెంబ్లీలో విజ్ఞప్తి చేశారు. బుధవారం ఆయన అసెంబ్లీలో పలు అంశాలపై సుదీర్ఘంగా మాట్లాడారు. తుగ్లక్ చర్యలతో అధ్వాన్నంగా మారిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారన్నారు. తుగ్లక్ జగన్ వేసిన చెత్త పన్ను రద్దు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణాభివృద్ధికి 13వేల కోట్లు కేటాయించడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రతి మున్సిపాలిటీ అభివృద్ధికి 5కోట్లు ఇవ్వడం వలన పట్టణాల్లో చాలా వరకు సమస్యలు తీరుతాయన్నారు. కేంద్రం నుంచి వచ్చే నిధులు నేరుగా మున్సిపాలిటీకి అందడం చాలా మంచి పరిణామం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 2వందల అన్న క్యాంటీన్లు ప్రారంభించారని.. మరో 2వందల క్యాంటీన్లు త్వరలోనే ప్రారంభించడం వలన ఎంతో మంది ఆకలి తీరుతుందన్నారు. అమరావతికి గతంలో ఎప్పుడు లేని విధంగా భారీగా నిధులు వచ్చాయని సుమారు 15వేలు కోట్ల నిధులు వచ్చాయంటే అది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఘనతేనని అన్నారు. గతంలో పట్టణ ప్రజలపై చాలా రూపాల్లో భారం మోపారన్నారు. చెత్త, మురుగు, మంచినీటిపై కూడా పన్నులు వేసి సుమారు 10వేల కోట్లు వసూళ్లు చేశారన్నారు. అమృత్-1, అమృత్-2, ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ బ్యాంక్ ద్వారా నిధులు తీసుకొచ్చి.. దానిని పక్కదారి పట్టించారని విమర్శలు చేశారు. మరోవైపు అనంతపురం నగరంలో సమస్యల మీద కూడా దగ్గుపాటి ప్రస్తావించారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తాను మీ ఇంటికి-మీఎమ్మెల్యే కార్యక్రమం ద్వారా కాలనీల్లోకి వెళ్తుంటే ఎక్కడ చూసినా డ్రైనేజీ సమస్య ఉందని చెబుతున్నారన్నారు. దీనికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ద్వారానే పరిష్కారం లభిస్తుందన్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించి డీపీఆర్ కూడా సిద్ధం చేసినట్టు చెప్పారు. ఈ బడ్జెట్లోనే నిధులు కేటాయించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించాలని దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. అనంతపురం నగరంలో 3.20లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను ప్యూరిఫై చేస్తామంటూ మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి డమ్మీ మేయర్ వసీంను అడ్డం పెట్టుకుని భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. దీనిపై విచారణ జరిపి.. డబ్బు రికవరీ చేయాలని ఎమ్మెల్యే దగ్గుపాటి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే దగ్గుపాటి అడిగిన వాటిపై మంత్రి నారాయణ స్పందిస్తూ కచ్చితంగా ఈ బడ్జెట్ లోనే నిధులు కేటాయించి..అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు.

# యువతను మోసం చేసిందే జగన్‌రెడ్డి



అరకు (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలనలో యువతను మోసం చేసిన జగన్మోహన్‌రెడ్డి... ప్రతిపక్షంలోకి వచ్చేసరికి యువత కోసం పోరాటమంటూ డ్రామాలు ఆడుతున్నారని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ఛైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ వ్యాఖ్యానించారు. బుధవారం అల్లూరి సీతారామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... యువతకు వైసీపీ చేసిన మోసం వల్ల సరైన ఉద్యోగాలు కల్పించకపోవడంతో యువత వయోపరిమితి పెరిగిపోయి... నిరుద్యుగులకు అది ఇప్పుడు శాపంగా మారిందన్నారు. జగన్ చేసిన మోసానికి ప్రజలు వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని, యువతను మభ్యపెట్టడానికి యువత పోరు పేరుతో ఆందోళనలకు పిలుపు ఇవ్వడం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్ల జగన్ పాలనలో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదని, నిరుద్యోగులకు గుండెకాయలాంటి జీవో నెం 3 రద్దుపై కనీసం రివ్యూ పిటిషన్ కూడా వేయలేదన్నారు. ప్రభుత్వంలో వేలాది జీపీఎస్ స్కూల్స్‌ని రాష్ట్ర వ్యాప్తంగా రద్దు చేశారని, కుటుంబంలో ఎంత మంది ఉన్నా ఫీ రీయంబర్స్మెంట్ ఇచ్చేది అని అమ్మవడి కింద పేరు మార్చి కుటుంబలో ఇద్దరికి రూ.15000 ఇస్తామని తిరిగి ఒక్కరికే రూ.13000 ఇచ్చారు అన్నారు. అమ్మఒడి విద్యార్థులకు పూర్తిగా అందని ద్రాక్ష అని కూటమి ప్రభుత్వంలో ప్రతి విద్యార్థుకి ప్రతి నిరుద్యోగ యువతకి డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని, ప్రైవేట్ కంపెనీ ద్వారా 25 లక్షల ఉద్యోగాలు ఇచ్చే భాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బాకూరు సర్పంచ్ వెంకట రమణరాజు, అందిబా సర్పంచ్ సత్యనారాయణ, శోభ కోట సర్పంచ్ శశి భూషణ్ నాయుడు తదితరులు ఉన్నారు.

# నిరసనకు పిలుపునివ్వడం హాస్యాస్పదం

శ్రీకాకుళం (చైతన్యరథం): ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన సకాలంలో చెల్లించని జగన్ యువత పోరు పేరుతో నిరసనకు పిలుపున్విడం హాస్యాస్పదమని, వైసీపీ దొంగల ముఠా కలిసి పోస్టర్‌ను విడుదల చేయడం విడ్డూరంగా ఉందని తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు. శ్రీకాకుళంలోని టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఐదేళ్లలో గుర్తుకు రాని జగన్‌కు ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండగా గుర్తుకురావడం వింతల్లో వింత అని అన్నారు. కార్యక్రమంలో టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు బలగ ప్రహర్ష, నియోజక వర్గ అధ్యక్షుడు రెడ్డి గిరిజాశంకర్, సెక్రటరీ గుర్రాల సుమంత్ చౌదరి, కంచి నీలం, బగ్గ రవి పాల్గొన్నారు.

# 15న తణుకులో సీఎం పర్యటన... ఏర్పాట్ల పరిశీలన



తణుకు (చైతన్యరథం): ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో ఈనెల 15న తణుకు పర్యటించనున్నారు. పాలిటెక్నిక్ కళాశాల ఆడిటో రియంలో సుమారు 300 మంది పార్టీ ప్రతినిధు లతో ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొం టారు. అనంతరం జడ్పీ స్కూలు ఆవరణలో జరి గే బహిరంగ సభలో ప్రసంగిస్తారు. ప్లాస్టిక్‌కు ప్రత్యామ్నాయ వస్తువుల ప్రదర్శన స్టాల్స్ సంద ర్శిస్తారు. ప్రజా వేదిక కార్యక్రమంలో వినతులు స్వీకరిస్తారు. స్టాల్, ప్రజా వేదిక కార్యక్రమ స్థలాలను సీఎం కార్యాలయ సెక్యూరిటీ విభా గం పరిశీలన అనంతరం ఖరారు చేస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ చదలవాడ నాగరాణి వివిధ శాఖల అధికారులతో మంగళ వారం సమీక్షా సమావేశం నిర్వహించారు. పట్టణంలో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని మునిసిపల్ కమిషనర్ రామ్‌కు మార్‌ను ఆదేశించారు. బారికేడింగ్ ప్రాంతాలు, హెలీప్యా డ్ ఏర్పాటు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సంబంధిత అధికా రులకు సూచనలు ఇచ్చారు. భోజన ఏర్పాట్లను డీఎస్‌వో, డీఎం పర్యవేక్షించాలన్నారు. ఎండ తీవ్రత నేపథ్యంలో సభా ప్రాంగణంలో తాగు నీరు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో హెలీప్యాడ్ ఏర్పాటు ఏర్పాటుకు పాలిటెక్నిక్ కళాశాల ఆవరణను కలెక్టర్ నాగరాణి, ఎస్పీ అద్నాన్ నయూం ఆస్మీ పరిశీలించారు. జడ్పీ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో పార్కింగ్ కోసం పరిశీలించారు. జేసీ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏఎస్పీ. బి.భీమారావు, ఆర్డీవోలు కతీబ్ కౌసర్ బానో, దాసి రాజు, డీఎస్పీ విశ్వనాథ్, కమిషనర్ టి.రామ్‌కుమార్, తహసీల్దార్ డీవీవీ ఎస్ అశోక్‌వర్మ, పాలిటెక్నిక్ కాలేజి ప్రిన్సిపాల్ ఎన్.తులసీరాధ, టి.మారుతీరావు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అరకు కాఫీకి అరుదైన గౌరవం



అరకు / ఢిల్లీ (చైతన్యరథం): పార్లమెంట్‌లో అరకు కాఫీకి ప్రత్యేక స్థానం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ కూటమి నేతలు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు కోసం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు. ఈ సందర్భంగా.. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, బీజేపీ ఎంపీ సీఎం రమేష్.. స్పీకర్ ఓం బిర్లాను కలిసి అరకు కాఫీ ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కాఫీ ఉత్పత్తుల్లో అరకు కాఫీకి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని, ఈ విషయాన్ని ప్రధాని మోదీ సైతం మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రస్తావించినట్లు రామ్మోహన్‌నాయుడు స్పీకర్‌కు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల గిరిజన ప్రాంతమైన అరకు వ్యాలీ ఈ కాఫీ పంటకు ప్రసిద్ధి చెందింది. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు సమావేశాలు ముగిసే వరకు అరకు కాఫీ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అనుమతించాలని ఏపీకి చెందిన పార్లమెంటు సభ్యులు లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. ఈ క్రమంలోనే పార్లమెంటు ప్రాంగణంలో శాశ్వతంగా అరకు కాఫీ స్టాల్ ఏర్పాటు చేయడానికి కూడా అనుమతులు ఇవ్వాలని స్పీకర్‌ను కోరారు. అరకు కాఫీ ప్రత్యేకతకు మంచి ఆదరణ లభిస్తుందని, దీర్ఘకాలిక మార్కెట్ అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ కాఫీ ఉత్పత్తి ద్వారా స్థానిక రైతులకు కూడా లాభాలు చేకూరుతాయని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. ఇక.. ప్రస్తుత సమావేశాలు ముగిసే వరకు అరకు కాఫీ ప్రచార కార్యక్రమం నిర్వహణకు అనుమతిస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. పర్మినెంట్ స్టాల్ ఏర్పాటు విషయాన్ని పరిశీలించి త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. పార్లమెంట్‌లో అరకు కాఫీ స్టాల్ పెడితే.. దానికి మరింత గుర్తింపు లభిస్తుందని, దేశవ్యాప్తంగా కాఫీ ప్రేమికుల్లో అరకు కాఫీకి ప్రత్యేక స్థానం ఏర్పడుతుందని ఏపీ ఎంపీలు అభిప్రాయపడ్డారు.

# 14న పిఠాపురంలో జనసేన జయకేతనం సభ



పిఠాపురం (చైతన్యరథం:): మార్చి 14న జనసేన 12వ ఆవిర్భావ సభ నిర్వహించబోతున్నామని ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఆవిర్భావ సభకు జయకేతనం అని పార్టీ అధినేత పవన్ కల్యాణ్ పేరు పెట్టినట్లు వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వద్ద నిర్వహించే జయకేతనం సభ చరిత్రలో నిలిచిపోతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు జయకేతనం సభ పోస్టర్‌ను ఆవిష్కరించారు. జయకేతనం సభకు ఏపీ నలుమూలల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనసైనికులు, మహిళలు, పవన్ కల్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వస్తున్నారని నాదేండ్ల మనోహర్ తెలిపారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నిర్వహించబోయే ఈ సభ స్థానిక చరిత్ర, సంస్కృతికి అద్దం పట్టేలా ఉంటుందని మనోహర్ వెల్లడించారు. ఈ ప్రాంతానికి విశేష సేవలందించిన మహానుభావులను స్మరించుకునే విధంగా మూడు ముఖద్వారాలకు వారి పేర్లు పెట్టామని ఆయన వివరించారు. తొలి ద్వారానికి పిఠాపురం మహారాజు శ్రీ రాజా సూర్యరావు బహదూర్ పేరు పెట్టామని తెలిపారు. ఆయన విద్యాభివృద్ధికి, సేవా కార్యక్రమాలకు ఎనలేని కృషి చేశారని వివరించారు. రెండవ ద్వారానికి రాష్ట్రవ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులకు సహాయం చేసిన దొక్కా సీతమ్మ పేరు పెట్టామని, ఇక మూడవ ద్వారానికి విద్యాసంస్థలు స్థాపించి చరిత్ర సృష్టించిన మల్లాది సత్యలింగం నాయకర్ పేరు పెట్టామని నాదెండ్ల పేర్కొన్నారు. ఈ ముగ్గురు మహానుభావులు ఆయా ప్రాంతాలకు చేసిన సేవలను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తిని భావితరాలకు అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని మనోహర్ వెల్లడించారు.

# ఫీజు బకాయిలు మీ పాపం కాదా?



విశాఖపట్నం (చైతన్యరథం): ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని కోరుతూ 'యువత పోరు' పేరుతో బుధవారం వైసీపీ ఆందోళన చేపట్టడంపై ఉత్తరాంధ్ర కూటమి నేతలు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. గడిచిన ఐదేళ్లుగా విద్యార్థుల ఇబ్బందులను పట్టించుకోని వైసీపీ నాయకులు... ఇప్పుడు రాజకీయ ప్రయోజనం కోసం పోరుకు దిగుతుండడాన్ని వారంతా తప్పుబడుతున్నారు. ప్రభుత్వం ఉన్నప్పుడు విద్యార్థులకు ఒక్కసారి కూడా సకాలంలో ఫీజులు చెల్లించని వైసీపీ...ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని ఫీజులు చెల్లించాలని నిలదీయడం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాల పేర్లను మార్చేసింది. అలాగే కాలేజీలకు నేరుగా ఫీజు చెల్లించే విధానాన్ని పక్కనపెట్టి విద్యార్థుల తల్లి అకౌంట్‌లో జమ చేసే విధానానికి శ్రీకారం చుట్టింది. ఈ నిర్ణయమే విద్యార్థుల పాలిట శాపంగా మారింది. అప్పటివరకూ కాలేజీలకు ఫీజులను ప్రభుత్వమే చెల్లిస్తూ వస్తుండడంతో ఒకవేళ జాప్యం జరిగినా విద్యార్థులను యాజమాన్యాలు ఏమీ అనలేని పరిస్థితి ఉండేది. అయితే, వైసీపీ ప్రభుత్వం తెచ్చిన నూతన విధానంతో కాలేజీలకు, ప్రభుత్వానికి మధ్య ఆర్థికపరమైన అంశాల్లో సంబంధం లేకుండా పోయింది. దీంతో ప్రభుత్వం ఆయా క్వార్టర్స్‌కు సంబంధించిన ఫీజులను జమ చేసినా, చేయకపోయినా కాలేజీ యాజమాన్యాలు మాత్రం విద్యార్థులపై ఒత్తిడి చేస్తూ వచ్చేవి. వైసీపీ ప్రభుత్వం ఒక్క ఏడాది మినహా మిగిలిన నాలుగేళ్లూ కనీసం రెండు క్వార్టర్స్‌కు సంబంధించిన ఫీజు చెల్లింపును మరుసటి విద్యా సంవత్సరానికి వాయిదా వేసుకుంటూ వచ్చింది. దీనివల్ల వేలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు చేసి మరీ కాలేజీలకు ఫీజులు చెల్లించాల్సి వచ్చింది. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల హయాంలో సుమారు ఏడాదిపాటు విద్యార్థులకు ఫీజులను చెల్లించలేదు. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒక క్వార్టర్ ఫీజును వందలాది మంది విద్యార్థులకు బకాయి పెట్టగా, 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒక్క క్వార్టర్ ఫీజు మాత్రమే చెల్లించింది. అది కూడా గడిచిన ఏడాది మార్చిలో ఎన్నికలకు కొద్దిరోజులు ముందు జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కారు. మిగిలిన మూడు క్వార్టర్స్‌కు సంబంధించిన ఫీజులను పట్టించుకోలేదు. ఆ తరువాత ఎన్నికల కోడ్ రావడం, ప్రభుత్వం మారిపోవడంతో విద్యార్థులు మూడు క్వార్టర్స్‌కు సంబంధించిన ఫీజులను నష్టపోవాల్సి వచ్చింది. ఒక్క విశాఖలోనే డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ, ఇంజనీరింగ్, మెడిసిన్ వంటి కోర్సులు అభ్యసిస్తున్న 44,177 మంది విద్యార్థులకు సుమారు రూ.103 కోట్లు వరకు బకాయి పెట్టి వైసీపీ దిగిపోయింది. అలాగే, మరో పది కోట్ల రూపాయలకుపైగానే వసతి దీవెన బకాయిలు ఉన్నాయి. ఈ బకాయిల వ్యవహారం కూటమి ప్రభుత్వ పెద్దలు దృష్టికి వెళ్లడంతో విడతల వారీగా విడుదల చేస్తామన్న హామీ ఇచ్చారు.

జోన్ - 2
(కాకినాడ, అమలాపురం, నర్సాపురం, రాజమహేంద్రవరం, ఏలూరు)
చైతన్యరథం

## నగరంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టాం

**●త్వరలో రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



రాజమహేంద్రవరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల్లో రాజమండ్రి సిటీ నియోజకవర్గంలో రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. స్థానిక 9వ డివిజన్లో రూ. 20 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణం పనులను మాజీ కార్పొరేటర్ కోసూరి చండిప్రియతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర అభివృద్ధికి నిధులు కేటాయించాలని అసెంబ్లీలో కూడా అడుగుతున్నానని గుర్తు చేశారు. త్వరలో రివర్ ఫ్రంట్ పనులు ప్రారంభం అవుతాయని, దీనిని సంబంధించి టెండర్, కాంట్రాక్టరు ఫైనల్ అయ్యారని, అసెంబ్లీ సమావేశాల తర్వాత పనులు మొదలవుతాయని తెలిపారు. నగరంలోని అన్ని పార్కులను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి ఎక్కడికక్కడ ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఏదో ఒక పార్కు సుందరీకరణపై దృష్టి కేంద్రీకరించడం కాకుండా అన్ని చోట్లా ఉన్న పార్కులను సుందరీకరణ చేస్తున్నామని తెలిపారు. దీనిపై అధికారులు నిర్ణయం తీసుకోవడంకన్నా పార్కు అభివృద్ధి కమిటీ సభ్యులు,వాకర్స్ సలహాలు సూచనలు మేరకు ఏర్పాట్లు చేస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. గతంలో టీడీపీ హయాంలో మంజూరైన నిధులతో బీసీ బాలుర వసతి గృహం నిర్మించామని, తర్వాత వైసీపీ పాలనలో బీసీ బాలికల వసతి గృహాన్ని నిర్లక్ష్యం చేశారని ఆయన విమర్శించారు. ఇప్పుడు బాలికల వసతి గృహం పనులకు నిధులు అడిగామని త్వరలో పనులు చేపడతామని చెప్పారు. రానున్న గోదావరి పుష్కరాలకు కూడా నిధులు కోరుతున్నామని చెప్పారు. నగరాభివృద్ధికి నిధుల కోసం ఆయా ప్రభుత్వ శాఖలను అడుగుతున్నామని, అసెంబ్లీ సమావేశాల్లో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వాన్ని అడుగుతున్నామని ముఖ్యమంత్రి సహకారంతో రాజమండ్రి నగర అవసరాలన్ని తీరుతాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మరుకుర్తి శివ యాదవ్, యిన్నమూరి దీపు, కుచర్లపాటి విశ్వనాథ రాజు, కొల్లి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి ప్రతి గ్రామానికి.. సంక్షేమం ప్రతి ఇంటికి



కాకినాడ (చైతన్యరథం): అభివృద్ధి ప్రతి గ్రామానికి.. సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌లు పనిచేస్తున్నట్లు రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం పండూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్.. కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, కుడా చైర్మన్ తుమ్మల బాబు, పౌరసరఫరాల అధికారులు ఇతర ప్రజాప్రతినితో కలిసి పాల్గొన్నారు. తొలుత పండూరు గ్రామంలోని పౌరసరఫరాల శాఖకు సంబంధించి ఎండియు ఆపరేటర్ ఏ.చిట్టిబాబు పంపిణీ చేస్తున్న నిత్యవసర సరుకులు నాణ్యతను పరిశీలించారు. అనంతరం రచ్చబండ కార్యక్రమంలో పండూరు గ్రామస్తుల నుంచి సమస్యలు తెలుసుకున్నారు. పింఛన్లు మంజూరు, డ్రైనేజీ, సీసీ రోడ్లు నిర్మాణం, కలుషితమైపోయిన పండూరు చెరువును బాగు చేయడంతో పాటు చుట్టూ వాకింగ్ ట్రాక్, స్మశాన వాటిక, తమ్మవరం భూములు వంటి సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఎంతవరకు ప్రజలకు చేరుతున్నాయో, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను తెలుసుకునేందుకు రచ్చబండ కార్యక్రమం ఏర్పాటు చేసేమన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి ప్రతి గ్రామానికి.. సంక్షేమం ప్రతి ఇంటికి చేరాలనే కొత్త ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. పండూరు గ్రామంలో ఉన్న 1,834 గృహాలకు గాను 1,682 బియ్యం కార్డుదారులకు దీపం-2 పథకం కింద నూటికి నూరు శాతం లబ్ధి పొందుతున్నారన్నారు. దీపం -2 పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందించమన్నారు. మహిళల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మహిళలకు సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లలో రోడ్లు, కాలువలు, పంచాయతీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని మంత్రి తెలిపారు. గ్రామస్తులు కోరిక మేరకు వచ్చే ఏడాది వేసవి నాటికి పండూరు చెరువును ఆధునీకరించి గ్రామస్తులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతోపాటు వాకింగ్ ట్రాక్ ఉపాధి హామీ పథకం కింద ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

## అడ్వాన్స్ నిధులతో శరవేగంగా పోలవరం పనులు


**● 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి తీరుతాం... నిమ్మల పునరుద్ఘాటన**



పాలకొల్లు (చైతన్యరథం): కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీయే డబుల్ ఇంజన్ సర్కారు ఉండడం వల్ల అద్భుత ఫలితాలు సాధ్యమవుతున్నాయని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున కేంద్ర ప్రభుత్వానికి, నిధుల సాధనకు కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు మంత్రి కృతజ్ఞతలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పటి వరకు రూ.5052 కోట్లు పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్ నిధులు వచ్చినట్లు చెప్పారు. నిధులు సకాలంలో రావడం కేంద్రం పెద్ద మనసుతో సహకరించటం వల్ల పట్టాలు తప్పిన పోలవరం పనులు నేడు పరుగులు పెడుతున్నాయి అన్నారు. పోలవరం ప్రాజెక్టు పనులకు టైం షెడ్యూల్ నిర్ణయించుకుని నిర్మాణ సంస్థలైన మేఘా ఇంజనీరింగ్, బావర్, అఫ్రిలతో సమన్వయం చేసుకుంటూ శరవేగంతో చేస్తున్నట్లు చెప్పారు. అలాగే అంతర్జాతీయ నిపుణులు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, అధికారులు, కేంద్ర జలశక్తి సంఘ ప్రతినిధులు పూర్తి సహాయ సహకారాలతో పనులు షెడ్యూల్ టైంలో పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. పోలవరం ప్రాజెక్టు పనుల ప్రగతిని సందర్శించి సంతృప్తి చెందిన తర్వాతే అడ్వాన్స్ నిధులు ఇవ్వడం ఆనందదాయకమన్నారు. 2014 -19 కాలంలో 72 శాతం పోలవరం పనులు పూర్తి చేసి, అప్ప చెబితే, జగన్ ధ్వంసరచనకు పూనుకొని, ఎక్కడ పనులు అక్కడే వదిలేసి డయాఫ్రం వాల్ ధ్వంశానికి కారకుడు అయ్యాడు అన్నారు. ఇదే, గత టీడీపీ ప్రభుత్వ కాలంలో చేసిన పనులు తాలూకు, రియంబర్స్మెంట్ నిధులు జగన్ హయాంలో వస్తే, ఆ నిధులు కూడా ప్రాజెక్టుకి ఖర్చు పెట్టకుండా దారి మళ్లించాడని మంత్రి నిమ్మల ధ్వజమెత్తారు. డయాఫ్రమ్ వాల్ పనులకు ప్రస్తుతం రెండు కట్టర్లను ఉపయోగిస్తున్నాం అని, ఇప్పటి వరకు 136 మీటర్లు పొడవున, 6700 చదరపు మీటర్లు డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తయిందని స్పష్టం చేశారు. ఏప్రిల్ మొదటి వారం నుండి, మూడో కట్టర్ కూడా అందుబాటులకి వస్తుందని తెలిపారు. ఎగువ కాఫర్ డ్యాంను బలోపేతం చేయడానికి, బట్రస్ డ్యాం ఇప్పటికే మొదలై శరవేగంగా జరుగుతున్నాయని, వీటితో పాటు క్లే రీచ్‌లో డివాల్ నిర్మాణానికి సంబందించి, వైబ్రో కాంపాక్షన్ పనులు కూడా ప్రారంభమయ్యాయన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ నిర్మాణం పూర్తి చేస్తామని, డివాల్‌కి సమాంతరంగా ఈసిఆర్ఎఫ్ డ్యాం, తదితర ప్రాజెక్టు పనులు చేస్తూ, 2027 డిసెంబర్ నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తామని మంత్రి నిమ్మల పునరుద్ఘాటించారు. అలాగే ప్రాజెక్టు నిర్మాణంలో అంతర్భాగమైన నిర్వాసితుల బాధలను తీర్చడానికి ఏడేళ్ళ తరువాత, నేరుగా 990 కోట్ల రూపాయలను, చంద్రబాబు వారి ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. ఈ కారణంగానే నిర్వాసితులు ఈ ఏడాది సంక్రాంతిని ఘనంగా జరుపుకున్నట్లు ఆయన వివరించారు.

## సబ్‌వేలు, ఫ్లై ఓవర్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి

**● కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి**



ఏలూరు (చైతన్యరథం): ఏలూరు జిల్లా పరిధిలోని జాతీయ రహదారుల్లో ప్రమాదాల నివారణకు సబ్ వేస్ లు, ఫ్లై ఓవర్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు పార్లమెంట్ హౌస్ మంత్రి చాంబర్ రోడ్ లోని కార్యాలయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ మహేష్ కుమార్ కలిసి వినతి పత్రం అందజేశారు. గుండుగొలను నుండి పెద్దింట్లమ్మవారి దేవాలయం వరకు దాదాపు 24 కిలోమీటర్ల రహదారి కొల్లేరు సరస్సు ప్రాంతం నుంచి వెళ్తుందని, కొల్లేటిలంక గ్రామాలకు ప్రసిద్ధ పెద్దింట్లమ్మ అమ్మవారి దేవాలయానికి ఏడాది పొడవునా యాత్రికులు సందర్శిస్తారని, పర్యాటక ప్రదేశమైన కొల్లేరుకు ప్రపంచంలోని వివిధ దేశాల నుండి వచ్చే పక్షులను సందర్శించడానికి కొల్లేరు సరస్సు ప్రాంతాన్ని పర్యాటకులు సందర్శిస్తారని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే ఉన్న సింగిల్ లేన్ సర్ఫేస్ రోడ్డు అగడలంక ఛానల్‌కు సమాంతరంగా ఉందని, ఈ రహదారిలో ప్రజలు, పర్యాటకులు పడుతున్న ఇబ్బందులు దృష్ట్యా డబుల్ లేన్ రోడ్డు నిర్మాణానికి రూ.109 కోట్లు మంజూరు చేయాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు.

**ఏడు బ్లైండ్ స్పాట్లు వద్ద ఫ్లై ఓవర్లు, సబ్ వేస్ నిర్మించండి:**

అలాగే భీమడోలు వద్ద రెండు కి.మీ ఫ్లైఓవర్ నిర్మించాలని, రోడ్డుకు ఇరువైపులా ఉన్న కూరెళ్లగూడెం వద్ద ప్రజలు ఇంటర్‌చేంజ్ క్రాస్ పాయింట్‌ను దాటి అవతలి వైపునకు రాకపోకలు సాగించే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని కేంద్రమంత్రి దృష్టికి ఎంపీ తీసుకెళ్లారు. అంబర్‌పేట, వడ్లపట్ల జెడ్పీ రోడ్డు నుంచి అంబర్‌పేట పొలిమేరపుంత వరకు 1200 మీటర్ల మేర ఫ్లై ఓవర్ నిర్మించాలని, పి.కన్నాపురం నుండి పుల్లకి ఇంటర్‌చేంజ్ పాయింట్ వద్ద 600 మీటర్లు రాంగ్ రూట్‌లో ప్రయాణిస్తూ ప్రమాదాల బారిన పడుతున్నారని ఎంపీ మహేష్ కుమార్ కేంద్రమంత్రికి వివరించారు. నారాయణపురం వద్ద నర్సాపురం వైపు ఆర్ అండ్ బీ రోడ్డు దాటుతున్నప్పుడు జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుందని, ఈ రహదారిని దాటే సమయంలో జరిగే ప్రమాదాలను తగ్గించేందుకు తాళ్లాపురం పుంత రోడ్డు నుంచి చేబ్రోలు మీదుగా నారాయణపురం గ్రామ శివారు వరకు కిలోమీటర్ పొడవునా ఫ్లై ఓవర్ లేదా సబ్ వే నిర్మించాల్సిన అవసరాన్ని ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎన్ హెచ్ -216ఏ, ఎన్.హెచ్-16 జాతీయ రహదారిలో గుర్తించిన ఏడు బ్లైండ్ స్పాట్లు వద్ద ఫ్లైఓవర్‌లు, సబ్ వేస్‌ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు.

## కోనసీమ జిల్లాలో మరోసారి ఓఎన్‌జీసీ గ్యాస్ లీక్



అంబేడ్కర్ కోనసీమ (చైతన్యరథం): జిల్లాలో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. మల్కిపురం మండలం కేశనపల్లి-గొల్లపాలెం మధ్య ఓఎన్జీసీ గ్యాస్ లీకై తొమ్మిది మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గ్యాస్ గ్యాథరింగ్ స్టేషన్‌లో ప్రమాదవశాత్తూ ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయ్యింది. ఆ సమయంలో పదుల సంఖ్యలో కార్మికులు, సిబ్బంది అక్కడ ఉన్నారు. గ్యాస్ లీక్ కావడంతో ప్రమాద స్థలం నుంచి కొంతమంది పరుగులు తీయగా.. మరికొంతమంది లీకేజీని అరికట్టే ప్రయత్నం చేశారు. అయితే వాసన గాఢంగా రావడంతో అది పీల్చి తొమ్మిది మంది స్పృహ కోల్పోయారు. బాధితులను తోటి సిబ్బంది హుటాహుటిన ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా, భారీగా గ్యాస్ వ్యాపించి స్థానికులు, సమీప గ్రామాల ప్రజలు సైతం ఇబ్బందులు పడ్డారు. సమాచారం అందుకున్న అమలాపురం ఆర్డీవో కొత్త మాధవి, రాజోలు సీఐ టీవీ నరేశ్ కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. గ్యాస్ లీజేకీపై దర్యాప్తు చేపట్టారు. కాగా, గ్యాస్ లీక్ ఘటన గురించి తెలుసుకున్న స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళకు గురవుతున్నారు.

# కృష్ణా డెల్టా రైతాంగాన్ని ఆదుకోవాలి

- హెడ్ రెగ్యులేటర్, బందరు కెనాల్ ఆధునికీకరణ పనులు చేపట్టాలి : వర్ల కుమార్ రాజా



పామర్రు (చైతన్యరథం): కృష్ణా డెల్టా రైతుల సమస్య.. హెడ్ రెగ్యులేటర్.. బందరు కెనాల్ ఆధునికీకరణ.. పనులను చేపట్టాలని నియోజకవర్గ ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా కోరారు. బుధవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... గోదావరి జలాలను కృష్ణమ్మకు తరలించి నదుల అనుసంధానానికి ప్రణాళికలు రచించారని, పట్టిసీమతో కృష్ణా ఆయకట్టు రైతాంగం పుష్కలంగా పంటలు పండించారని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం, అవనిగడ్డ నియోజకవర్గాల పరిధిలో డెల్టా నీరును నియంత్రించే హెడ్ రెగ్యులేటర్‌కు పగుళ్లు ఏర్పడ్డాయని వాటిని సరిచేయాలని కోరారు. 2018లో రూ.680 కోట్లతో హెడ్ రెగ్యులేటర్, అప్పర్ పుల్లేరు, లోయర్ పుల్లేరు, మేడూరు, భీమనది, రామరాజుపాలెం, ఈస్ట్ సైడ్ ఛానెళ్లతో పాటు మచిలీపట్నం తాగునీటి సమస్యలకు సంబంధించి హెడ్ రెగ్యులేటర్ పనులు చేపట్టాలన్నారు. తోట్లవళ్లూరు, పమిడిముక్కల మండలంలో చిన్న చిన్న వర్షాలకే పంటలు, అయకట్టు మునిగిపోతున్నాయి. ఇందుకోసం అండర్ టన్నెల్ వెంట్‌లను మూడు నుంచి నాలుగుకు పెంచి రైతులను ఆదుకోవాలన్నారు. అయినంపూడి మేజర్ డ్రైనేజీ కాలువల సమస్యలు ఉన్నాయని, వాటిని ఆధునీకరించి రైతులను కాపాడాలన్నారు.

# నాయీబ్రాహ్మణుల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం : మద్దిరాల గంగాధర్




వినుకొండ (చైతన్యరథం): నాయిబ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాష్ట్ర నాయి బ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్ వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వం నాయీబ్రాహ్మణ మ్యానిఫెస్టోలో తెలిపిన విధంగా సెలూన్ షాపులు ఉన్న ప్రతి ఒక్కరికి 200 యూనిట్లు ఉచిత విద్యుత్ ఇవ్వడం హర్షణీయమన్నారు. నాయిబ్రాహ్మణులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్‌కి రూ.450కోట్లు నిధులు కేటాయించారు. ఆదరణ పథకం కింద కేటాయించిన రూ.1000కోట్ల బడ్జెట్లో నాయిబ్రాహ్మణులకు వృత్తిపరమైన పనిముట్లు అందించడం జరుగుతుందని అన్నారు. నాయిబ్రాహ్మణ సామజికవర్గానికి చెందిన వారిని ప్రతీ దేవాలయ ట్రస్ట్ బోర్డులో సభ్యులుగా నియమించడం హర్షించదగ్గ విషయమన్నారు. నాయిబ్రాహ్మణుల మ్యానిఫెస్టోలో ఇచ్చిన అన్ని హామీలను కూటమి ప్రభుత్వం, మన అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబు అమలు చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడమకంటి వెంకటేశ్వర్లు, ముఖ్యాని రామయ్య, ముద్దపాటి రమేష్, పి.వి రమణ, భీమవరపు వెంకటేశ్వర్లు, గంధం సుబ్బారావు, రఘురామయ్య, ఆదిబాబు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను ఎంటర్ ప్రెన్యూర్స్‌గా తయారు చేయటమే ఎంపి కేశినేని శివనాథ్ లక్ష్యం

- వెల్లంకి గ్రామ ప్రజలతో పంచాయతీ ఛాంపియన్స్ సమావేశం



విజయవాడ (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలను ఉపయోగించుకుని గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ఆర్థిక అభివృద్ధి, సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలను ఎలా ఏర్పాటు చేసుకోవాలనే అంశాలపై పంచాయతీ ఛాంపియన్స్ వెల్లంకి గ్రామ ప్రజలు, డ్వాక్రా సంఘాల మహిళలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పంచాయతీ ఛాంపియన్స్ ప్రదీప్ కుమార్ , ఆవుల దొడ్డి హనుమంతురావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్య ఘర్ పథకం ద్వారా ప్రతి ఇంటిపైన సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసుకోవటం వల్ల ఉచిత విద్యుత్ పొందటంతో పాటు అదనపు ఆదాయాన్ని పొందే అవకాశాన్ని వివరించారు. అలాగే గ్రామీణ యువత ఉపాది అవకాశాలు అందిపుచ్చుకునేందుకు సిల్క్ డెవలప్మెంట్ సెంటర్స్ ఏర్పాటు చేసి అందులో ఇస్తున్న వృత్తి నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు వివరించారు. అలాగే పి.ఎమ్.జి.పి (ప్రైమ్ మినిస్టర్ ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రామ్–ప్రధాన మంత్రి ఉపాధి కల్పనా కార్యక్రమం) ద్వారా అందించే ఎమ్.ఎస్.ఎమ్.ఈ (మైక్రో స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజస్ ) రుణాల గురించి వివరించారు. ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) ఈ రుణాలను ప్రజలకు ఇప్పించేందుకు చేస్తున్న సహాయ సహకారాలు తెలియచేశారు.

# కబ్జాకు గురైన భూములపై విచారణ జరిపించాలి : యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలో కబ్జాకు గురైన భూములపై వెంటనే విచారణ జరిపించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు కోరారు. విజయవాడ పట్టణాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల పరిధిలోని వెంచర్లలో భూములు అన్యాక్రాంతానికి గురైన పరిస్థితులు నెలకొన్నాయని, అంబాపురం గ్రామంలోని వెంచర్‌లో భూమి ఇటీవల కబ్జాకు గురైందని, దీనిపై ప్రశ్నించిన అంబాపురం గ్రామ సర్పంచ్‌పై నాడు వైసీపీ నాయకులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించారని యార్లగడ్డ వాపోయారు. ఈ మేరకు బుధవారం అసెంబ్లీ జీరో అవర్‌లో యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ... నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ మండలంలో ఉన్న 9 గ్రామాలను ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలోకి చేర్చి, ప్రజల్లో నెలకొన్న గందరగోళానికి తెర దించాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. విజయవాడ రూరల్ మండలంలో 9 గ్రామాలు ఉండగా ప్రస్తుతం 2 గ్రామాలు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలో, 5 గ్రామాలు పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో మిగిలిన రెండు గ్రామాలు నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నాయని, వీటన్నిటిని ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలోకి తీసుకొచ్చినట్లయితే ప్రజా సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు. గన్నవరం నియోజకవర్గ పరిధిలోని విజయవాడ రూరల్ మండలంలో దాదాపు 94 వేల మంది ఓటర్లు, 1 లక్ష 70 వేల మంది జనాభా ఉన్నారని పోలీస్ స్టేషన్లు వివిధ ప్రాంతాల్లో, కమిషనరేట్ లో ఉండటం వల్ల కన్ఫ్యూజన్ నెలకొందని ప్రభుత్వం దృష్టికి తెలిపారు.

# రాజకీయ మనుగడ కోసమే వైసీపీ ఫేక్ పోరాటాలు




గుంటూరు (చైతన్యరథం):రాజకీయ మనుగడ కోసమే వైసీపీ ఫేక్ పోరాటాలు అని పరీక్షల సమయంలో యువత పోరు అంటూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ వైసీపీ దుర్మార్గపు రాజకీయాలు ఆపాలని గుంటూరు జుల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ, టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నవ వంశీ కృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతపోరు పేరుతో ఏపీ ప్రజలను మరోసారి మోసం చేస్తూ ఫీజురీయింబర్స్‌మెంటు, వసతి దీవెన సకాలంలో చెల్లించని జగన్, ఇప్పుడు నిరసనకు పిలుపునివ్వడాన్ని ఖండిస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో గుంటూరులోని అంబెడ్కర్ సర్కిల్‌లో జగన్ బకాయిలు ఎగ్గొటిన విధాన్ని ప్లకార్డులు రూపంలో ప్రదర్శిస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రావిపాటి సాయికృష్ణ మాట్లాడుతూ... తన పాలనలో వేలకోట్లు విద్యార్థుల ఫీజు బకాయిలు పెట్టి మాజీ ముఖ్యమంత్రి జగన్ నానా ఇబ్బందులు పెట్టాడని, నాటి సర్కార్ 780 కోట్ల బకాయిలు ఎన్డీయే సర్కారు చెల్లిస్తే విద్యార్థులు శ్రద్ధగా పరీక్షలు రాస్తున్న సమయంలో ఫీజుపోరు అంటూ ఆందోళనలకు పిలుపునివ్వడం ఏంటని ప్రశ్నించారు. రూ.4,500 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బాకీ పెట్టింది జగన్ మోహన్‌రెడ్డినే అని, కానీ బాకీపెట్టిన వారే ఫీజు పోరు అని ఉద్యమం చేయడం సిగ్గుచేటు అని ఆ పేరును యువతపోరు అని మార్చడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. దేనిపైన పోరాడుతున్నారో వైసీపీ వాళ్ళకే క్లారిటీ లేదు అని అన్నారు. దమ్ముంటే వైసీపీ యువజన విద్యార్థి విభాగాలు పోరుబాట తాడేపల్లి ప్యాలస్ ముందు పోరుబాట చేయాలని హితవు పలికారు. జగన్ అండ్ కో బ్యాచ్ గతంలో పోరుబాట పేరుతో ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు విద్యార్థి కార్యనిర్వాహక కార్యదర్శి కంచర్ల ధర్మతేజ్,తెలుగుదేశం పార్టీ నాయకులు తిరువీధి హరికృష్ణ,జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు, జిల్లా అధికార ప్రతినిధి షేక్ షకూర్, కార్యనిర్వాహక కార్యదర్శి మన్నెం శ్రీనివాస్ రావు,కార్యదర్శులు ఈదర త్రినాద్,మాచవరపు దాసు, చెరుకుపల్లి నాగరాజు, ఉగ్గిరాల మార్కండేయులు, ఉగ్గిరాల పూర్ణ, సూరిశెట్టి హరీష్ ,కొల్లి నాగ సుబ్బారావు, పప్పుల రాంబాబు,కోలా మల్లికార్జునరావు,బుల్లా కుమార్ బాబు,శేషాద్రి సాంబశివరావు, శ్రీపతి రాంబావు, శొంఠినేని అనిల్,దుర్గా,శశి, యస్వంత్, వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే లక్ష్యం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వం : గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): మహిళా సాధికారత అనేది కుటుంబ సమాజ ప్రభుత్వాల సమిష్టి బాధ్యత అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. బుధవారం అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో మహిళా సాధికారత పై జరిగిన చర్చలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రసంగించారు. అదే విధంగా జీరో అవర్‌లో రోడ్ల మీద పశువుల సంచారం మీద దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి జీరో అవర్ లో మాట్లాడుతూ... నేటి ఆధునిక యుగంలో రోడ్ల విస్తరణ, ఫ్లైఓవర్ లు నిర్మించుకొని 400 కిలో మీటర్ల వేగాన్ని 4 గంటల్లో చేరుకునే విధంగా అభివృద్ధి చెందాము. అయితే చిన్న సమస్య మనల్ని తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. ప్రధానంగా పశువులు రహదారులకు అడ్డంగా కుర్చోటం, రోడ్లు దాటే సమయంలో అవి ప్రమాదాలకు గురయ్యి, వాహన దారులను గాయాలపాలు చేస్తున్నాయి. పట్టణాలు మొదలు నగరాల వరకు ఈ పశువులను యజమానులు నిర్లక్ష్యంగా వదిలివేయటం వలన ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవతున్నారు. కాబట్టి ఈ సమస్యకు ఒక పరిష్కారం ఆలోచించి, తగు నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరారు. మహిళా సాధికారత అంటే సామాజిక, రాజకీయ,ఆర్థికంగా అభివృద్ధి చేయటమేనని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మహిళలను ఆర్థికంగా పైకి తీసుకొని రావటానికి డ్వాక్రా సంఘాల ఏర్పాటు చారిత్రాత్మక నిర్ణయమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సాధికారత కోసం ఎంతో కృషి చేస్తున్నాయని, ఒంటరి మహిళ, వితంతు పెన్షన్, ఉచిత బస్సు, ఆడబిడ్డ నిధి పేరుతో మహిళలకు పెద్దపీట వేయటం చంద్రబాబు నాయుడు దార్శనికతకు నిదర్శనమన్నారు. రాజకీయంగా మహిళలకు ఉన్న అవకాశాలు కల్పించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. సమాజం అభివృద్ధి దిశగా పయనిస్తున్న ఈ రోజుల్లో కూడా ఇప్పటికీ లింగ బేధాలు ఉన్నాయి. మహిళలు ఉదయం అంతరిక్షంలోకి వెళ్లిన కూడా సాయంత్రం లోపు ఇంటికి చేరి వంట, పిల్లలు అంటూ బాధ్యత స్వీకరిస్తున్నారు. దీనిని రూపుమాపి స్త్రీ,పురుషులు సమానం అనే భావన కల్పించటం కోసం ఈ నూతన విద్యా విధానంలో భాగంగా విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పాఠ్య పుస్తకాలలో మహిళలు వంటింటికే పరిమితం అనేలా ఉన్న చిత్రాల స్థానంలో దానిని సవరించే ప్రయత్నం చేయటం ఆదర్శ పాలనకు నిదర్శనం. ప్రతి మగవాడి విజయం వెనక ఒక స్త్రీ ఉంటుందనే మాట నుండి, ప్రతి స్త్రీ విజయం వెనక కుటుంబం,సమాజం ఉంది అనేలా మనం ముందుకు వెళ్ళాలి అని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

చైతన్యరథం

# మహిళా సాధికారతకు తెలుగుదేశం పెద్దపీట

**●డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి జీవన స్థితిగతులను మార్చిన ఘనత టీడీపీదే- శ్రీకాళహస్తి తెలుగు మహిళలు**




శ్రీకాళహస్తి (చైతన్యరథం): పార్టీ ఆవిర్భావం నుండి తెలుగుదేశం మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ వస్తోందని తెలుగు మహిళలు అన్నారు. ఇంటిని సమర్ధవంతంగా నిడిపే మహిళ, రాజకీయాల్లోనూ మరింత రాణించి సత్తా చాటగలదని గుర్తించిన అన్న ఎన్టీఆర్ పురుషులతో సమానంగా మహిళలకు ఆస్తి హక్కు కల్పించారని గుర్తు చేశారు. దానికి కొనసాగింపుగా చంద్రబాబు మహిళల ఆర్థిక స్వావలంబనకు డ్వాక్రా పథకానికి శ్రీకారం చుట్టి వారి జీవన స్థితిగతులను మార్చారన్నారు. మహిళల పేరుమీద ఇళ్లపట్టాలు, ఇంటి నిర్మాణం, భూమి కొనుగోలు వంటి పథకాలు ఎన్నో ఆచరణాత్మకంగా అమలు చేసి చూపించారు. దీనికి కొనసాగింపుగా కూటమి ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ 2025 -26 బడ్జెట్ లో మహిళా శిశు సంక్షేమానికి రూ.4332 కోట్లు కేటాయించారుని తెలిపారు. 2025 -26 రాష్ట్ర బడ్జెట్ ప్రత్యేకించి మహిళల బడ్జెట్ అన్నారు. మహిళల సంక్షేమానికి, ఆర్థిక పరిపుష్టికి తోడ్పడి రాష్ట్రంలోని మహిళల సాధికారతకు బాటలు వేస్తుందని చెప్పారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో మహిళలు ఉన్నారన్న సంగతే మరిచి బడ్జెట్‌లో వారికీ అన్యాయం చేశారని చెప్పారు. కేటాయింపు నిధులన్నీ కమిషన్ల కోసమే తప్పించి మహిళా సంక్షేమానికి ఉపయోగపడింది ఆవగింజంత అయినా లేదన్నారు.

**మహిళలను దగా చేసిన జగన్ రెడ్డి**

మహిళలను జగన్ రెడ్డి దగా చేశారని, తల్లీ, చెల్లిని గెంటేసిన వాడికి మహిళలను అక్క, చెల్లి అనే అర్హతెక్కడిదని తెలుగు మహిళలు వాపోయారు. ఉచితంగా ఇళ్లు ఇస్తానని నమ్మించి మాట తప్పి ఓటీఎస్ పేరుతో ఒక్కో మహిళ నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేలు బలవంతంగా వసూలు చేశాడన్నారు. సెంటు పట్టా పేరుతో మహిళలను అప్పులపాలు చేశారు. టిడ్కో ఇళ్లు ఇవ్వకుండా పాడుబెట్టాడని తెలిపారు. పెళ్లి కానుకల రద్దు, కఠిన నిబంధనల వల్ల పేదింటి ఆడపిల్లలకు తీరని నష్టం చేశారని చెప్పారు. అంగన్వాడీల జీతాలు చంద్రన్న రూ.6,300 పెంచగా జగన్ పెంచింది కేవలం రూ.1000 మాత్రమే. జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతం కాగా, ఏపీలో జగన్ పాలనలో మాత్రం 96.2% నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోందన్నారు. వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు, చిన్నారులు మిస్సయ్యారన్నారు. మహిళలపై నేరాల పెరుగుదలకు జగన్ నాశిరకం మద్యం, గంజాయి, డ్రగ్స్ ప్రధాన కారణం. చంద్రన్న పాలనలో సున్నా వడ్డీని రూ.5 లక్షల వరకు అమలు చేస్తే, రూ.10 లక్షలకు పెంచుతానని అధికారంలోకి వచ్చిన జగన్‌రెడ్డి రూ.3 లక్షలకు కుదించాడు. ఆ రూ.3 లక్షలకు వడ్డీ కూడా కేంద్రమే భరించింది తప్ప.. జగన్ రెడ్డి ఇచ్చింది సున్నా అని తెలిపారు. 10 వేల కోట్ల పొదుపు సొమ్ము, రూ.2100 కోట్ల అభయహస్తం నిధులు దోచేసిన జగన్ రెడ్డి డ్వాక్రా వ్యవస్థ గురించి మాట్లాడే కనీస అర్హత ఉందా? అని ప్రశ్నించారు. అమ్మఒడికి రూ.13వేలు ఇచ్చి నాన్నబుడ్డిలో రూ.70వేలు గుంజుకున్నాడు. మహిళల్ని పారిశ్రామికంగా ప్రోత్సహించే పారిశ్రామిక రాయితీలు ఎగ్గొట్టారని, ఆడ బిడ్డకు అండగా నిలిచేందుకు తెచ్చిన పెళ్లి కానుక రద్దు చేశారని తెలిపారు. బాలికల చదువుల్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో తెచ్చిన బడికొస్తా సైకిళ్ల పంపిణీ రద్దు చేశారని, ప్రభుత్వాసుపత్రిలో ప్రసవించిన ప్రతి మహిళనూ సురక్షితంగా ఇంటికి చేర్చే తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్‌ని దూరం చేసాడని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లోని మహిళల కోసం తెచ్చిన ఫీడర్ అంబులెన్సులు నిలిపేశారు. గిరిజన గర్భిణీల వసతి గృహాలను నిర్వీర్యం చేసాన్నారు. పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు, పండుగ కానుకలు నాశనం చేశారు. దిశ పేరుతో డ్రామా తప్ప జగన్ పాలనలో ఆడ బిడ్డకు రక్షణగా నిలిచే రక్షణ వ్యవస్థ ఎక్కడుంది? తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని జగన్‌రెడ్డి రాష్ట్రంలోని మహిళల్ని అక్క చెల్లి అనే అర్హతెక్కడిది? అని నిలదీశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు సుమతి, మల్లీశ్వరి, రేణుక దేవి, అనిత, కుమారి, చంద్రమ్మ, అమరావతి, తులసి, ద్రాక్షయని, గజలక్ష్మి, సుమతి, పద్మజా తదితరులు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి అసమర్థత వల్లే ప్రజలపై ట్రూఅప్ ఛార్జీల భారం : ముత్తుమల



గిద్దలూరు (చైతన్యరథం): జగన్ రెడ్డి అసమర్థ పాలన వల్లే రాష్ట్ర ప్రజల పై ట్రూ అప్ చార్జీల భారం పడిందని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశాలలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో జరిగిన విద్యుత్ సంస్కరణలపై ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడారు. గత వైసీపీ పాలనలో విద్యుత్ రంగాన్ని నష్టాల బాట పట్టించారని, సాంప్రదాయ విద్యుత్ ను ప్రోత్సహించకుండా థర్మల్ విద్యుత్ ను కొనుగోలు చేసి ట్రూ అప్ చార్జీల పేరుతో రూ. 15 వేల కోట్లు, డిస్కమ్ ల మీద అదనంగా రూ. 9 వేల కోట్లు, ఆర్థిక భారం రాష్ట్ర ప్రజల పై మోపాడని, 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత జగన్ రెడ్డిదేనన్నారు. రైతుల పేరు చెప్పి అధికారంలోకి వచ్చి రైతుల మోటార్లకు మీటర్లు బిగించి రైతులకు వెన్నుపోటు పొడిచారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం ప్రజల పై ఎటువంటి విద్యుత్ చార్జీల భారం మోపలేదని, ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలపై ఎటువంటి ఆర్థిక ఇబ్బందులున్న ఎస్సి, ఎస్టీలకు పీఎం సూర్య గర్ పథకం ద్వారా ఉచితంగా విద్యుత్ అందించే విధానానికి సీఎం చంద్రబాబు, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శ్రీకారం చుట్టారన్నారు. రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్, మిగులు విద్యుత్ లక్ష్యంగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.. గ్రామ స్థాయిలో లైన్ మెన్‌ల కొరతను భర్తీ చేయాలని స్పీకర్‌ని కోరారు.

# గీతకార్మికుల రాత మార్చిన ఘనత టీడీపీదే



కోడూరు (చైతన్యరథం): గత పాలకులు కల్లుగీత కార్మికులను పట్టించుకున్న పాపాన పోలేదని, టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ గీత కార్మికులకు పెద్దపీట వేశారని, ప్రస్తుత సీఎం చంద్రబాబు గీత కార్మికులకు అండగా నిలుస్తూ భరోసా అందిస్తున్నారని, గీత కార్మికుల తలరాతను మార్చిన ఘతన తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి పేర్కొన్నారు. కోడూరు మండలం, స్వతంత్రపురంకు చెందిన మొర్ల కోటేశ్వరరావు అనే కల్లుగీత కార్మికుడు ఈ నెల 6న ప్రమాదవశాత్తూ తాటిచెట్టుపై నుండి జారిపడ్డాడు. ప్రమాదంలో అతనికి రెండు రిప్స్ విరిగిపోయాయి. కాళు , చేతులు, పొట్టకు తీవ్రగాయాలై ప్రాణాపాయం ఉంచి తృటిలో తప్పించుకున్నాడు. ఈ నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి బుధవారం స్వతంత్రపురం వెళ్లి బాధితుడ్ని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, ప్రస్తుతం పొందుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తనవంతు తక్షణ సాయంగా బాధితుడికి రూ.10 వేలు ఆర్థికసాయం అందించి అండగా నిలిచారు. ప్రభుత్వపరంగా రావాల్సిన సాయం అందేలా అవసరమైన అన్నిచర్యలు తీసుకుంటామని బాధిత కుటుంబానికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో గీతకార్మికులు పడిన కష్టాలు, బాధలను వివరించారు. కల్లుగీత కార్మికుల సంక్షేమాన్ని గత వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదని, గీతకార్మికులను గాలికొదిలేసిన ఘనుడు మాజీ సీఎం జగన్ అని మండిపడ్డారు. గత టిడిపి ప్రభుత్వంలోను, ప్రస్తుత ఎన్డీఎ కూటమి ప్రభుత్వంలోను గీతకార్మికులకు అనేక విధాలుగా అండగా నిలిచామన్నారు. కల్లుగీత కాలంలో ప్రమాదంలో మృతి చెందిన గీత కార్మికుడికి రూ.5 లక్షలు పరిహారం ఇస్తున్నామని, గాయాలపాలైన వారికి రూ.2లక్షలు ఆర్థికసాయం అందజేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ హయాంలో గీతకార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. కల్లుగీత కార్మికు సంక్షేమాన్ని నాడు జగన్ పూర్తిగా విస్మరించారని, ఎన్డీఎ కూటమి ప్రభుత్వంలో గీత కార్మికులకు అన్ని విధాలా అండగా నిలుస్తున్నామన్నారు. గీతకార్మికుల రాత మార్చేలా కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తోందని అన్నారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం



నెల్లూరు (చైతన్యరథం): రైతుల అవసరాలకు సరిపడా లారీలు, గోనెసంచుల సరఫరాకు చర్యలు తీసుకుంటామని, రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కనీస మద్దతు ధరకు తగ్గించి కొనుగోలు చేసినా, నెమ్ము పేరుతో ఎక్కువ ధాన్యం తీసుకున్నా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. నెల్లూరు ఆర్అండ్‌బీ అతిథి గృహంలో రైతు సంఘాల నాయకులతో కలిసి అధికారులతో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బుధవారం సమీక్షించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మొదటి పంటగా 6 లక్షలకు పైగా ఎకరాల్లో వరిసాగు జరుగుతోంది..ప్రస్తుతం వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, కొత్త నెల్లూరు జిల్లాలో 12 లక్షల టన్నుల ధాన్యం దిగుబడి వస్తోంది. కేఎన్ఎం రకం ధాన్యానికి మార్కెట్ లో డిమాండ్ బాగానే ఉంది..అది కూడా రూ.19 వేలు చొప్పున మార్కెట్ జరుగుతోంది. ఆర్ఎన్ఆర్ రకం ధాన్యానికి తెలంగాణలో డిమాండ్ ఉండటంతో కనీస మద్దతు ధర లభిస్తోంది. 1.25 లక్షల ఎకరాల్లో సాగు చేసిన బీపీటీ ధాన్యం మంచి దిగుబడి లభించింది. ఎకరాకు 4 పుట్లకు పైగా ధాన్యం వస్తోంది. బీపీటీ రకం ధాన్యానికి సంబంధించి రైతులకు కనీస మద్దతు ధర లభించడం లేదు. ఇతర రాష్ట్రాల్లో బీపీటీ రకానికి డిమాండ్ లేకపోవడం కూడా ధర తగ్గేందుకు ఒక కారణంగా కనిపిస్తోంది. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేసే హక్కు దళారులు, మిల్లర్లకు లేదు. పుట్టి రూ.16 వేలకు, రూ.17 వేలకు, రూ.18 వేలకు కొనుగోలు చేస్తామంటే ఊరుకోం. అవసరాలకు సరిపడా లారీలను పంపడం లేదని రైతుసంఘాల నాయకులు చెప్పారు. అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకుని రైతుల అవసరాలకు సరిపడా లారీలను పంపాలని సూచించాం. గోనె సంచులను కూడా రైతుల అవసరాల మేరకు సరఫరా చేయాలని చెప్పాం. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో ఏఎంసీ గోదాముల్లో నిల్వచేసుకునే వాళ్లమని, ఆ ధాన్యంపై బ్యాంకులు కూడా రుణాలిచ్చేవని రైతులు మా దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి, డీఎస్ఓ, డీసీఓ, సివిల్ సప్లయిస్ డీఎం, రైతు సంఘాల నాయకులు రావూరు రాధాకృష్ణమనాయుడు, కోటిరెడ్డి, పులిగొండ్ల శ్రీరాములు, మాతూరు శ్రీనివాసులు రెడ్డి, మల్లారెడ్డి, ఏటూరి శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

# చిట్టీల పేరుతో మహిళలను మోసం చేసిన కానిస్టేబుల్

ఒంగోలు (చైతన్యరథం): చిట్టీల పేరుతో మహిళలను మోసం చేసిన కానిస్టేబుల్‌పై ఒంగోలు తాలూకా పోలీసస్టేషన్‌లో కేసు నమోదైంది. ట్రాఫిక్ పోలీసస్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రమేష్, ఆయనకు పరిచయస్తురాలైన ఓ మహిళకు ఓ ప్రైవేటు వైద్యశాలలో నర్సులుగా పనిచేస్తున్న ఇరువురు మహిళలకు పరిచయమయ్యారు. రమేషకు తెలిసిన ఆ మహిళ తాను చిట్టీలు వేస్తానని చెప్పి ఇరువురు నర్సుల నుంచి డబ్బులు తీసుకుంది. రెండేళ్లు గడిచినా వారికి రావాల్సిన రూ.6లక్షలు నగదు ఇవ్వలేదు. ఇరువురు బాధితులు కలిసి కానిస్టేబుల్ రమేష్, సదరు మహిళపై ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈమేరకు తాలుకా పోలీసులు కానిస్టేబుల్ రమేష్, చిట్టీలు వేసే మహిళను పిలిపించి విచారించగా గత డిసెంబరులోపు నగదు ఇస్తామని చెప్పారు. అయితే ఇప్పటికీ నగదు చెల్లించకపోవడంతో తాలుకా పోలీసులకు ఇరువురు నర్సులు ఫిర్యాదు చేశారు. దీంతో కానిస్టేబుల్ రమేష్, మరో మహిళపై కేసు నమోదు చేసినట్లు తాలుకా పోలీసులు తెలిపారు. త్వరలోనే నింధితుడిని కఠినంగా శిక్షిస్తామని అన్నారు.



జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

# ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగానికి 10 ఎకరాల వరకు రాయితీ వర్తింపజేయండి : పల్లె సింధూరరెడ్డి



అమరావతి / పుట్టపర్తి (చైతన్యరథం): సత్య సాయి అనంతపురం జిల్లా రైతాంగానికి వ్యవసాయ సంక్షేమ పథకాలలో ప్రత్యేక మినహాయింపు ఇచ్చి 10 ఎకరాల వరకు వర్తింపుజేసేలా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. శాసనసభ సమావేశాల సందర్భంగా బుధవారం జీరో అవర్ లో ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగ సమస్యలపై ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. 2014 నుంచి 2019 వరకు అప్పటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో అనంతపురం ఉమ్మడి జిల్లాను ప్రత్యేక దృష్టితో చూస్తూ వ్యవసాయ పరికరాలను పెద్ద రైతులకు 90 శాతం సబ్సిడీతో అప్పట్లో రైతులకు 10 ఎకరాల వరకు వర్తించేలా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇచ్చిన విషయాన్ని ఎమ్మెల్యే ప్రస్తావించారు. గత వైసిపి పాలనలో పెద్ద రైతులకు 45 శాతం సబ్సిడీతో మిగతా ఎస్సీ, ఎస్టీ రైతులకు 50% రాయితీ తో వ్యవసాయ పరికరాలను అందించడం వల్ల ప్రస్తుతం ఈ ఉమ్మడి జిల్లాల్లో వ్యవసాయ రంగం పూర్తిగా సంక్షోభంలోకి వెళ్లిపోయి అన్నదాతలు అప్పుల్లో కూరుకపోయిన విషయాన్ని ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. రాయలసీమను మరియు ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లాను హార్టికల్చర్ హబ్ గా మార్చాలనే ఆలోచనతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ముందుకు సాగుతున్నారని, ఆ దిశగా అన్నదాతలు అడుగులు వేయాలంటే సత్యసాయి ,అనంతపురం ఉమ్మడి జిల్లా రైతాంగం ప్రయోజనాల కోసం ఒక్కొక్క రైతుకు 10 ఎకరాల వరకు వ్యవసాయ రంగంలో మినహాయింపు ఇవ్వాలని కోరారు. అలాగే వ్యవసాయ రంగంలో పెద్ద రైతులకు 90% సబ్సిడీతో ఎస్సీ ఎస్టీలకు 100% రాయితీతో డ్రిప్పు, స్ప్రింకర్లు,వ్యవసాయ పరికరాలు అందించే విధంగా ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు ఇవ్వాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అడిగిన ప్రశ్నకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంన్నాయుడు మాట్లాడుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వమని అన్నారు. రాయలసీమకు మరి ముఖ్యంగా ఉమ్మడి అనంతపురం జిల్లా రైతాంగ ప్రయోజనాల కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా మార్చాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని అన్నారు.

# వైసీపీ నాయకుడు చెవిరెడ్డిపై చర్యలు తీసుకోవాలి : పులివర్తి నాని

చంద్రగిరి (చైతన్యరథం): నియోజకవర్గంలో గత పాలకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి దౌర్జన్యాలు, అవినీతి, అక్రమాలను టీడీపీ ఎమ్మెల్యే పులివర్తి నాని అసెంబ్లీ వేదికగా బుధవారం స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. తుడా నిధులు దుర్వినియోగంపై అసెంబ్లీలో ఎమ్మెల్యే పులివర్తి మాట్లాడుతూ... "గత పాలకుడు మాజీ ఎంఎల్‌ఏ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తుడాను తన సొంత సంస్థగా భావించి భారీగా అవినీతికి పాల్పడ్డాడని మండిపడ్డారు. తుడాలో జరిగిన అవినీతి రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా అంత అవినీతి జరిగి ఉండదు. తుడా డబ్బులతో తను సొంతంగా నియమించుకున్న 65 మందికి ప్రతి నెల లక్షల రూపాయలు జీతాలుగా వెచ్చించారు. విశ్రాంత రెవెన్యూ అధికారుల ద్వారా నియోజకవర్గంలో దొంగ ఓట్లు ఎలా ఎక్కించారో ప్రతి ఒక్కరికి తెలుసు. దొంగ ఓట్లపై నా కుటుంబ సభ్యులు ప్రాణాలకు తెగించి పోరాడారు. దొంగ ఓట్లు ఎక్కించడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన ఉద్యోగస్తులు ఇప్పటికీ అదే ఉద్యోగంలో కొనసాగుతూనే ఉన్నారు. వీరిపై ఎన్ని ఫిర్యాదులు చేసినా చర్యలు ఏమీ లేవు. తుమ్మలగుంట వెంకటేశ్వర స్వామి పేరుతో అవినీతికి పాల్పడి, 88 ఎకరాల తుమ్మలగుంట చెరువును పార్కు అభివృద్ధి పేరుతో తన స్వప్రయోజనాలకి వాడుకున్నారు. తుడా నిధులను తన స్వప్రయోజనాల కోసం కంప్యూటర్లు, సీసీ కెమెరాలు పేర్లతో విచ్చలవిడిగా లక్షల రూపాయలు దోచేశారు. తుడా నిధులతో విదేశాలకు (సింగపూర్, మలేషియా, అహ్మదాబాద్ తదితర దేశాలకు) ఫ్లైట్ టికెట్లను 60 లక్షల రూపాయలను కూడా దుర్వినియోగం చేశారు. తుడా నిధులను 246 కోట్లు ఎంపిడిఓ లకు బదలాయించడం.. వాటి వెనక అవినీతిని వెలికి తీయాలి. చంద్రగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మెడికల్ క్యాంపులు పేరుతో ఒక లక్ష 55,000 మందికి వైద్య పరీక్షల పేరుతో 10 కోట్ల పైచిలుకు తుడా నిధులు దుర్వినియోగం చేశారు. తుడాను గత పాలకుడు కల్పవృక్షంలా వాడుకున్నారు... దీనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ వేసినప్పటికీ స్పందన లేదు. దీనికంతటికి కారణం గత ప్రభుత్వంలో పని చేసిన ఉద్యోగస్తులు ఇప్పటికీ కొనసాగుతూనే ఉన్నారు అందువల్లనే విచారణలో జాప్యం కొనసాగుతుందని ఇప్పటికైనా సంబంధిత శాఖలవారు స్పందించి చర్యలు తీసుకోవాలి". అని పులివర్తి నాని అసెంబ్లీ సాక్షిగా కోరారు.



# ఆవులదట్ల ఉపకాలువను వెంటనే నిర్మించాలి : కాలువ శ్రీనివాసులు

హంద్రీనీవాలో అంతర్భాగమైన 36సి (ఆవులదట్ల ఉపకాలువ) ప్యాకేజీ పనులు వెంటనే చేపట్టాలని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆయన మంగళవారం అసెంబ్లీలో మాట్లాడుతూ.. హంద్రీనీవా పనుల కోసం 2021 జూన 7న ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 29 మేరకు రూ.6,124 కోట్ల పాలనా ఆమోదం పొందిందని అన్నారు. ఆ నిధులు అందుబాటులో ఉన్నందున తిరిగి పాలన, ఆర్థిక ఆమోదంతో పనిలేకుండా 36సి ప్యాకేజీని అందులోనే కలుపుకుని పనులు వేగంగా చేపట్టాలని కోరారు. ఆవులదట్ల ఉపకాలువ పరిధిలో 10 వేల ఎకరాలకు అదనంగా సాగునీరు అందించాల్సి ఉందని అన్నారు.

# దేవాదాయశాఖ మంత్రిని కలిసిన భోగినేపల్లి గ్రామస్థులు



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు మండలం భోగినేపల్లి గ్రామస్థులు దేవాదాయశాఖ మంత్రి ఆనం రాంనారాయణరెడ్డిని శాసనసభలో కలిశారు. గ్రామంలో నిధులు లేక ఆగిపోయిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి సంబంధించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి శాసనసభలో మంత్రిని కలిశారు. గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ నిర్మాణానికి కోటి 60లక్షలతో అంచనాలు వేశారన్నారు. ఇందులో గ్రామస్థులు 20శాతం, ప్రభుత్వం నుంచి సీజీఎఫ్ నిధులు 80శాతం చెల్లించేలా నిర్ణయం తీసుకున్నారు. అయితే గ్రామస్థులు 20లక్షల రూపాయలు ఇవ్వగా.. సీజీఎఫ్ నుంచి 50లక్షలు మాత్రమే వచ్చిందన్నారు. దీంతో ఆలయం అసంపూర్తిగా మిగిలిపోయిందన్నారు. ఆలయం మొత్తం పూర్తి కావాలంటే మరో కోటి రూపాయల వరకు అవసరం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే సునీత కూడా ఆలయం పూర్తయ్యేలా చూడాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. అయితే సీజీఎఫ్ నిధులు ఒక్కసారి వచ్చిన తర్వాత మళ్లీ ఇవ్వడానికి వీలు ఉండదని.. అందుకే మరో రూపంలో నిధులు ఆలయానికి వచ్చేలా చూస్తామని దేవాదాయశాఖ మంత్రి హామీ ఇచ్చారు. మంత్రి వద్దకు సమస్యను తీసుకెళ్లేలా చేసినందుకు ఎమ్మెల్యే సునీతకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.

# రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని ఇద్దరు మృతి

- ప్రమాదంలో 40 మందికి తీవ్ర గాయాలు, ఐదుగురి పరిస్థితి విషమం
- మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో క్షతగాత్రులకు చికిత్స
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



రాయచోటి (చైతన్యరథం): అన్నమయ్య జిల్లా రాయల్పాడు సమీపంలో రెండు ప్రైవేటు బస్సులు ఢీకొని ఇద్దరు మృతి చెందగా 40 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. ప్రమాదానికి గురైన క్షతగాత్రులకు మదనపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందజేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మృతుల కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు జిల్లాలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ముఖ్యంగా ప్రైవేటు బస్సు ప్రమాదాలు అరికట్టే విధంగా రవాణా భద్రత చర్యలు పటిష్ఠం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారం వైపు పరిటాల శ్రీరామ్ అడుగులు



ధర్మవరం (చైతన్యరథం): ప్రజా సమస్యల్ని పరిష్కరించే దిశగా ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పరిటాల శ్రీరామ్ అడుగులు వేస్తున్నారు. వరుసగా ధర్మవరంలోని పలు వార్డుల ప్రజలతో కలుస్తున్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ప్రజలతో మాట్లాడుతూ వారు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటున్నారు. తాజాగా బుధవారం 8,10,18 వార్డుల ప్రజలు, నాయకులతో శ్రీరామ్ సమావేశమయ్యారు. ప్రధానంగా కాలనీల్లో ఇంటింటికీ చెత్త సేకరణ జరగడం లేదని, డ్రైనేజీలు శుభ్రం చేయలేదని, లోఓల్టేజీ సమస్య, చేనేతలకు కరెంటు సబ్సిడీ అందడం లేదని, 18వ వార్డులో రైల్వే సరిహద్దు గోడ నిర్మాణం, సీసీ కాల్వ నిర్మాణం, మరణ ధృవీకరణ పత్రాలు మంజూరులో ఆలస్యం వంటి సమస్యలు శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. కచ్చితంగా వీటిన్నింటినీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యేలా చూస్తామన్నారు. మరోవైపు నియోజకవర్గంలోని మరో ఇద్దరు వ్యక్తులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ముదిగుబ్బ మండలం సానేవారిపల్లి గ్రామానికి చెందిన కుషీదాకి లక్షా 7వేలు, ధర్మవరం రూరల్ మండలం చిగిచెర్ల గ్రామానికి చెందిన కలవకుర్తి లక్ష్మీనరసమ్మకు 40వేలు మంజూరు కాగా.. ఆ చెక్కులను వారికి అందించారు. మొత్తం ఇద్దరికీ 1లక్షా 47వేల రూపాయల సాయం అందింది. ఈ సందర్భంగా శ్రీరామ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. పేదల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఎంతవరకైనా ఖర్చు చేస్తుందని శ్రీరామ్ అన్నారు...

# కేంద్రమంత్రికి తృటిలో తప్పిన ప్రమాదం



దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన కారు ప్రమాదంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ గాయపడ్డారు. రెండు కార్లు ఢీకొని తృటిలో ప్రాణాపాయం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. షెడ్యూల్ ప్రకారం కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ ఇవాళ (బుధవారం) సాయంత్రం విజయవాడ రావాల్సి ఉంది. ఈ మేరకు పార్లమెంట్ భవనం దగ్గరలోని విజయ్ చౌక్ నుంచి ఎయిర్?పోర్టుకు ఆయన కారులో బయలుదేరారు. అయితే మార్గమధ్యంలో ఓ వాహనాన్ని తప్పించబోయిన కేంద్రమంత్రి డ్రైవర్.. సడెన్ బ్రేక్ వేశారు. దీంతో ఎదురుగా వస్తున్న మరో కారును శ్రీనివాసవర్మ వాహనం ఢీకొట్టింది. సడెన్ బ్రేక్ వేయడంతో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ తల, కాలుకు స్వల్పగాయాలు అయ్యాయి. డ్రైవర్?కు మాత్రం ఎలాంటి గాయాలూ కాలేదు. ఈ ప్రమాదంతో కాసేపు ఆందోళనకు గురైన కేంద్రమంత్రి అనంతరం తేరుకుని అదే కారులో విమానాశ్రయానికి చేరుకున్నారు. సాయంత్రం 05:30 గంటల సమయానికి విమానం ఎక్కి విజయవాడ బయలుదేరారు. విజయవాడలో గురువారం జరిగే ఓ కార్యక్రమంలో కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ పాల్గొననున్నారు. మరోవైపు శ్రీనివాసవర్మకు ప్రమాదం జరిగిందని తెలుసుకున్న బీజేపీ శ్రేణులు ఆందోళనకు గురయ్యారు.

అక్రమంగా అమెరికా వెళ్లడమంటే..

# నరకానికి నిచ్చెన వేసుకున్నట్లే!



అమెరికాలో అక్రమంగా ఉంటున్న వారిని అక్కడి ప్రభుత్వం వెనక్కి పంపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో అగ్రదేశానికి వెళ్లేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో డంకీ మార్గంలో అమెరికాకు వెళ్తున్న ఇద్దరు భారతీయులు గ్వాటెమాలాలో కిడ్నాప్‌నకు గురయినట్లు తెలుస్తోంది. వారిని విడిచిపెట్టేందుకు 20 వేల డాలర్లు ఇవ్వాలని కిడ్నాపర్లు డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ మేరకు బాధిత కుటుంబాలు వాపోయినట్లు పలు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. కిడ్నాప్‌నకు గురైన వారిలో హరియాణాకు చెందిన యువరాజ్ సింగ్ ఒకరు. ఆయన తండ్రి కుల్దీప్ సింగ్ తెలిపిన వివరాల ప్రకారం.. 'నా కుమారుడు అమెరికాకు వెళ్లాలనే ఉద్దేశంతో ఓ ఏజెంటును సంప్రదించాడు. చట్టపరంగా అక్కడికి వెళ్లేందుకు రూ.41 లక్షలకు డీల్ కుదిరింది. తొలుత రూ.2 లక్షలు చెల్లించగా మిగిలినవి ఆ దేశానికి వెళ్లాక చెల్లించాలనేది ఒప్పందం. అయితే, మధ్యలోనే మరో రూ.14 లక్షలు తీసుకున్నారు. అమెరికాకు బయలుదేరిన తర్వాత యువరాజ్ నుంచి ఫోన్ కాల్స్ రాలేదు. ఫోన్ నెట్వర్క్ లేని ప్రాంతాల నుంచి వెళ్తున్నారని, ఆ దేశం చేరుకున్నాక మాట్లాడవచ్చని ఏజెంట్లు భరోసా ఇచ్చారు. అయితే, గతేడాది డిసెంబరులో కిడ్నాపర్ల నుంచి మాకు ఒక వీడియో వచ్చింది. అందులో కొందరు వ్యక్తులు యువరాజును చిత్రహింసలు పెట్టడమే గాక గన్ చూపించి బెదిరించారు. అతన్ని విడిచిపెట్టాలంటే డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు అని కుల్దీప్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. కిడ్నాపునకు గురైన మరో వ్యక్తి పంజాబ్‌లోని హూషియాపూర్ జిల్లాకు చెందిన వారు. వారిని విడిచిపెట్టేందుకు 20 వేల డాలర్లు డిమాండ్ చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ట్రావెల్ ఏజెంట్లపై స్థానిక పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇక, తమ కుమారులను భారత ప్రభుత్వం రక్షించాలని బాధిత కుటుంబాలు వేడుకుంటున్నాయి. అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటి నుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే ఇటీవల అనేక మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే.

# ఎక్కువ భాషలు నేర్చుకోవడం పిల్లలకు మంచిది

**ప్రాధాన్యత సంతరించుకున్న ఎంపీ సుధామూర్తి వ్యాఖ్యలు - త్రిభాషా సూత్రానికి మద్దతు**



దిల్లీ: జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)లో భాగమైన త్రిభాషా సూత్రం అమలుపై తమిళనాడు–కేంద్ర ప్రభుత్వాల మధ్య తీవ్ర వివాదం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లోనూ దీనిపై ఎంపీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. ఈ నేపథ్యంలో రాజ్యసభ ఎంపీ, ప్రముఖ వితరణశీలి సుధామూర్తి దీనిపై మాట్లాడుతూ త్రిభాషా సూత్రానికి మద్దతు పలికారు. ఎక్కువ భాషలు నేర్చుకోవడం పిల్లలకే మంచిదన్నారు. "ఒక వ్యక్తి అనేక భాషలు నేర్చుకోవాలని సూచిస్తాను. నాకు 7–8 భాషలు వచ్చు. నేర్చుకోవడాన్ని నేను చాలా ఇష్టపడతా. పిల్లలు కూడా దీని వల్ల మంచి ప్రయోజనాలు పొందుతారు" అని సుధామూర్తి అభిప్రాయం వ్యక్తం చేశారు. హిందీ వివాదం వేళ ఆమె చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. త్రిభాషా సూత్రం అమలుపై ప్రతిపక్షాలు, ముఖ్యంగా డీఎంకే పార్టీ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇటీవల కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం దీనిపై మాట్లాడుతూ.. "ద్విభాషా పద్ధతిపై తమిళనాడు చాలా స్పష్టంగా ఉంది. ప్రపంచ శాస్త్ర, సాంకేతికత, వాణిజ్య విధానాలతో అనుసంధానం కోసం ఆంగ్లం నేర్చుకోవాలి. రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకోవడం కోసం తమిళం ఉండాలి. ఒకవేళ మూడో భాషను నేర్చుకోవాలంటే అది విద్యార్థుల అభీష్టానికి వదిలేయాలి. అంతేగానీ.. తప్పనిసరి అంటూ బలవంతంగా రుద్దకూడదు. కేంద్రం చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం" అని అన్నారు. అయితే, ప్రతిపక్షాల ఆరోపణలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తిప్పికొట్టారు విద్యార్థులు చదువుకునే హక్కును హరించేందుకు విపక్షాలు ప్రయత్నిస్తున్నాయని మండిపడ్డారు. విద్యా విధానాల అమలు విషయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని హితవు పలికారు.

# నేపాల్లోనూ యూపీ సీఎం యోగీ స్మరణం

**ఆర్‌పీపీ ర్యాలీలో మాజీ రాజు జ్ఞానేంద్రతోపాటు ఆదిత్యుని చిత్రం**



యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ హఠాత్తుగా నేపాల్లో ట్రెండింగ్‌లోకి వచ్చారు. రాచరిక పాలనకు మద్దతుగా అక్కడ జరుగుతున్న ర్యాలీల్లో యోగి ఫొటో ప్రముఖంగా కనిపిస్తోంది. అదేంటీ భారత్లో ఓ రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోని నేపాల్ ర్యాలీల్లో ఎందుకు ప్రదర్శిస్తున్నారని ఆశ్చర్యపోతున్నారా. దీనికో కారణం ఉంది. ఆ దేశంలో రాచరికానికి యోగి ఆదిత్యనాథ్ బలమైన మద్దతుదారు. మాజీ రాజు జ్ఞానేంద్ర షాతో ఆయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఇటీవల జనవరిలో షా భారత్‌లో పర్యటించారు. ఆ సమయంలో కూడా యోగితో ఆయన భేటీ అయ్యారు. ఆ దేశంలో రాచరికానికి మద్దతు ఇచ్చే రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీ వారు ఈ ర్యాలీ నిర్వహించారు.

నేపాల్లో రాజు పాలనను పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మాజీ రాజు జ్ఞానేంద్ర ఫొటోతోపాటు.. యోగి ఆదిత్యనాథ్ చిత్రాలను కూడా ప్రదర్శించారు. కాకపోతే.. ఇతర దేశ నాయకుల చిత్రాలను ప్రదర్శించినందుకు విమర్శలు కూడా వచ్చాయి. దీనిపై ఆర్పీపీ పార్టీ ప్రతినిధి మాట్లాడుతూ తమ ఉద్యమానికి చెడ్డపేరు తెచ్చేందుకు ప్రధాని కేపీ ఓలీ వర్గం ఈ చర్యకు కుట్ర పన్నిందని ఆరోపించారు. "ప్రధాని ముఖ్య సలహాదారు బిష్ణు రిమాల్ సూచన మేరకే ఈ ర్యాలీలో యోగి చిత్రాన్ని ప్రదర్శించారు" అని ఆర్పీపీ ప్రతినిధి సోషల్ మీడియాలో పేర్కొన్నారు. కానీ, రిమాల్ మాత్రం ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. ఇటీవల కాఠ్మాండూ, పోఖార సహా దేశవ్యాప్తంగా రాచరికాన్ని పునరుద్ధరించాలని ర్యాలీలు జరిగాయి. 2008లో జరిగిన తీవ్రమైన ప్రజాఉద్యమం సందర్భంగా అక్కడ రాజు పాలన అంతమైంది.

# ఏసీ బోగీల్లోనూ తప్పని ఎలుకల బాధ

**కంగుతిన్న ప్రయాణికుడి గగ్గోలు**

**రైల్వే మంత్రి సహా అధికారులు, మీడియా సంస్థలకు సమాచారం**

రైళ్లలో అందించే ఆహారం నాసిరకంగా ఉందనో, టాయిలెట్లు బాలేదనో, రైళ్లు ఆలస్యమయ్యాయనో ప్రయాణికులు సామాజిక మాధ్యమాల్లో ఫిర్యాదులు చేస్తుండటం మనం తరచూ చూస్తుంటాం. కానీ, ఇటీవల ఓ ప్రయాణికుడికి ఏసీ కోచ్‌లో షాకింగ్ అనుభవం ఎదురైంది. సౌత్ బిహార్ ఎక్స్‌ప్రెస్‌లోని ఏసీ కోచ్‌లో ప్రయాణించిన ప్రశాంత్ కుమార్ అనే వ్యక్తి తన బెర్త్ వద్ద ఎలుకలు అటూ ఇటూ తిరగడం గమనించారు. అనంతరం అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఈ ఘటన వెలుగుచూసింది. దీంతో రైళ్లలో పరిశుభ్రత అంశం మరోసారి చర్చనీయాంశంగా మారింది. సౌకర్యంగా గమ్యస్థానానికి వెళ్లొచ్చనే ఉద్దేశంతో రూ.2వేలు చెల్లించి రైలులో సెకండ్ ఏసీలో టికెట్ బుక్ చేసుకున్న అతడు సీటు వద్ద ఎలుకలను చూసి కంగుతిన్నాడు. వెంటనే ఆ దృశ్యాలను రికార్డు చేసి సామాజిక మాధ్యమాల వేదికగా అధికారులకు ఫిర్యాదు చేశాడు. "పీఎన్ఆర్ నంబర్ 6649339230. రైలు నంబర్ 13288. ఏ 1 కోచ్‌లో కొన్ని ఎలుకలు సీట్లు, లగేజీలపై విచ్చలవిడిగా తిరుగుతున్నాయి. అంత డబ్బులు చెల్లించి 2 ఏసీలో టికెట్ కొన్నది ఇందుకేనా?" అని ప్రశ్నించారు. తన ట్వీట్‌ను కేంద్ర రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్, ఐఆర్సీటీసీ, రైల్వేమంత్రిత్వశాఖ అధికారులు, మీడియా సంస్థలకు ట్యాగ్ చేశారు. ఈ పరిస్థితిపై తొలుత అతడు రైల్వే హెల్ప్ లైన్ (139)ను సంప్రదించగా.. రైలులో సిబ్బంది పురుగు మందును పిచికారీ చేసినట్లు తెలిపారు. 'ఎక్స్'లో ఫిర్యాదు చేసిన అనంతరం ఆ కోచ్‌లో సీట్ల వద్ద క్లీనింగ్ చేశామని, లైజాల్‌తో వెట్ స్వీపింగ్ చేసినట్లు సిబ్బంది పేర్కొన్నారు. ఆ తర్వాత సీటింగ్ ఏరియా కింద దోమల నివారణ మందును స్ప్రే చేశారని.. సీటు కింద గ్లూ ప్యాడ్‌ను పెట్టామన్నారు. మరోవైపు, ఈ వీడియో వైరల్‌గా మారడంతో నెటిజన్లు విభిన్నంగా స్పందిస్తున్నారు. ఈ పరిస్థితిపై కొందరు ఆగ్రహం వ్యక్తం చేయగా.. మరికొందరైతే భారతీయ రైల్వే ప్రయాణికులకు ఇదొక సాధారణమైన అనుభవమేనంటూ కామెంట్లు పెట్టారు. కొందరు సటైరికల్‌గా స్పందించగా.. మరికొందరు రైలులో ఎలుకలు ఉండటం వల్ల తలెత్తే తీవ్రమైన అనారోగ్య సమస్యలు, అపరిశుభ్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.



# వివాదరహిత పాలనపై ఢిల్లీ సీఎం దృష్టి

**లెఫ్టినెంట్ గవర్నర్‌పై కేసులు వెనక్కి**



దేశ రాజధాని దిల్లీలో కీలక పరిణామాలు చోటు చేసుకొంటున్నాయి. గతంలో లెఫ్టినెంట్ గవర్నర్.. దిల్లీ ప్రభుత్వం మధ్య పలు విషయాల్లో వివాదాల కారణంగా నమోదైన కేసులను ఉపసంహరించుకునేం దుకు సీఎం రేఖా గుప్తా నేతృత్వంలోని భాజపా ప్రభుత్వం యోచిస్తోంది.

ఆమ్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు లెఫ్టినెంట్ గవర్నర్లు నజీబ్ జంగ్, అనిల్ బైజల్, వీకే సక్సేనా మధ్య కొన్ని అంశాలపై అభిప్రాయాలు కుదరలేదు. విభేదాలతో న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దిల్లీ విద్యుత్ నియంత్రణ కమిషన్ చైర్మన్, దిల్లీ జల్ బోర్డు నిధులు, అల్లర్ల కేసులో న్యాయవాదుల నియామకం, విదేశాల్లో ఉపాధ్యాయ శిక్షణ, యమునా నది కాలుష్యంపై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు ఇలా అనేక విషయాల్లో గవర్నర్లు, ప్రభుత్వం మధ్య వివాదాలు తలెత్తాయి. గవర్నర్ ప్రభుత్వ కార్యక్రమాలకు ఉద్దేశపూర్వకంగా ఆటంకం కలిగిస్తున్నారంటూ నాడు సీఎంగా ఉన్న అరవింద్ కేజీవాల్ ఆరోపించారు. వారికి వ్యతిరేకంగా ఫిర్యాదులు చేశారు. ఆతీశీ హయాంలోనూ ఇదే జరిగింది. ఆప్ ప్రభుత్వం తమకు సహకరించడం లేదంటూ గవర్నర్లు ఆరోపించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే గవర్నర్లకు వ్యతిరేకంగా కేసులు నమోదయ్యాయి. వారికి వ్యతిరేకంగా ఉన్న కేసులు, న్యాయపరమైన చిక్కులను విప్పేందుకు భాజపా ప్రభుత్వం యోచిస్తోంది. కేసులను ఉపసంహరించేందుకు సిద్ధమవుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

# సరిహద్దు భద్రత బలోపేతం

**ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్‌మెంట్‌తో అధునాతన నిఘా**

**- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ వెల్లడి**



భారత్‌లోకి బంగ్లాదేశ్ అక్రమ చొరబాటుదారులను అడ్డుకోవడా నికి కేంద్ర ప్రభుత్వం వేగవంతం గా చర్యలు తీసుకుంటుందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ పేర్కొ న్నారు. బంగ్లాదేశ్ సరిహద్దులో భారత్‌లోకి అక్రమంగా ప్రవేశించిన 2601 మంది బంగ్లా దేశీయులను భారత బలగాలు అరెస్టు చేశామని, 2024 జనవరి నుంచి ఈ ఏడాది జనవరి మధ్య కాలంలో వీరిని అదుపులోకి తీసుకున్నామని వివరించారు. రాజ్యసభలో ఈ మేరకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

భారత్–బంగ్లా సరిహద్దు ప్రాంతంలో భద్రతను బలోపేతం చేయడానికి అధునాతన నిఘా, సాంకేతిక వ్యవస్థ, ఇంటిగ్రేటెడ్ బోర్డర్ మేనేజ్మెంట్ సిస్టమ్ వంటివి వినియోగిస్తున్నట్లు తెలిపారు. అంతే కాకుండా నిరంతర పెట్రోలింగ్, చొరబాటుకు అవకాశం ఉన్న ప్రదేశాల్లో ఫ్లడ్లైట్లు, సోలార్ లైట్లు ఏర్పాటు, నదీ ప్రాంతాల్లో నిరంతరం పడవలతో పహారా చేపడుతున్నామన్నారు. బీఎస్ఎఫ్ నేతృత్వంలోని 15 మానవ అక్రమ రవాణా నిరోధక విభాగాలు భద్రతా ప్రమాణాలను మరింత బలోపేతం చేస్తున్నాయని వెల్లడించారు.

గతేడాది ఆగస్టు 5న హసీనా ప్రభుత్వం పతనమైన అనంతరం తాజాగా ఇరు దేశాల భద్రతా బలగాల అడిషనల్ డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారుల మధ్య చర్చలు జరిగాయని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా భారత్–బంగ్లా మధ్యనున్న 4,096 కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో కంచె లేని ప్రాంతాల్లో కంచె వేయడానికి అంగీకారం కుదిరిందని పేర్కొన్నారు.




## సూపర్ రఫేల్‌పై ఫ్రాన్స్ దృష్టి

ఫ్రాన్స్ అత్యాధునిక ఫైటర్ జెట్ ఆవిష్కరణకు రంగం సిద్ధం చేస్తోంది. ప్రస్తుతం వాడుతున్న రఫేల్ విమానాల్లో అత్యంత శక్తిమంతమైన వెర్షన్ ఎఫ్‌ను తీసుకురావాలని భావిస్తోంది. దీనిని సూపర్ రఫేల్ అని కూడా వ్యవహరిస్తారు. గగనతల యుద్ధాన్ని ఇది పూర్తిగా మార్చేస్తుందని ఆ దేశం చెబుతోంది. ఆ విమాన నిర్మాణ సంస్థ డసో సీఈవో ఎరిక్ ట్రాప్పియర్ మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. రానున్న నెలల్లో ఫ్రాన్స్ ప్రభుత్వం నుంచి ఈ విమాన నిర్మాణ కాంట్రాక్టు లభించవచ్చని వెల్లడించారు. 2030 నాటికి ఈ జెట్ ఫ్రాన్స్ వాయుసేనలో చేరనుంది. ఈ విమానాలు స్క్రామ్ జెట్ హైపర్సానిక్ క్షిపణులను తీసుకెళ్లేట్లు డిజైన్ చేయనున్నారని సమాచారం. న్యూక్లియర్ మిషన్లలో కూడా పాల్గొనేలా అత్యాధునిక కమ్యూనికేషన్లు, రాడార్లు, సెన్సర్లు దీనికి అమర్చనున్నారు. గతేడాది అక్టోబర్‌లో ఎఫ్5 వేరియంట్స్‌పై పనిమొదలు పెట్టినట్టు ఫ్రాన్స్ రక్షణ మంత్రి ప్రకటించారు. భారత్ కూడా ఇప్పటికే 36 రఫేల్ యుద్ధ విమానాలను వాయుసేనలో వినియోగిస్తోంది. ఇక నేవీకోసం 26 యుద్ధ విమానాల కొనుగోలుకు చర్చలు జరుగుతున్నాయి. ఈ కాంట్రాక్టుపై త్వరలోనే సంతకాలు జరగొచ్చని నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ కె త్రిపాఠి ఇటీవల ఆశాభావం వ్యక్తం చేశారు.

## అణు చర్చలకు ఛాన్సే లేదు

### అమెరికా ఏమైనా చేసుకోవచ్చు: మసౌద్



అణు ఒప్పందంపై ఇరాన్‌తో చర్చలు జరిపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్న సంగతి తెలిసిందే. తాజాగా తాము అగ్రరాజ్యంతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా లేమని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఈమేరకు అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. వాటి ప్రకారం.. 'అమెరికా ఆదేశాలు ఇవ్వడం, బెదిరించడం ఆమోదయోగ్యం కాదు. ట్రంప్‌తో చర్చలు చేపట్టే ఉద్దేశం నాకు లేదు. ఆయనకు ఇష్టమొచ్చింది చేసుకోవచ్చు' అని పెజిష్కియాన్ పేర్కొన్నారు. ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేసుకోవడాన్ని నిలువరించేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తోంది. ఇదే అంశంపై ఇటీవల మాట్లాడిన ట్రంప్.. టెహ్రాన్‌తో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. ఈమేరకు ఖమేనీకి లేఖ రాసినట్టు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఇరాన్‌కు సైన్యం, ఒప్పందం అనే రెండు మార్గాలను సూచించారు. అయితే, తాను ఒప్పందానికే ప్రాధాన్యమిస్తానని, టెహ్రాన్‌ను దెబ్బతీయడం ఇష్టం లేదని స్పష్టంచేశారు. ఇక, ట్రంప్ ప్రతిపాదనపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ ఇటీవల స్పందించారు. అమెరికా చర్చలు సమస్యల పరిష్కారం కంటే ఆధిపత్యమే లక్ష్యంగా ఉంటాయని విమర్శించారు. టెహ్రాన్‌ను ఎదురించలేక.. ట్రంప్ చర్చలు అనే కొత్త వ్యూహాలు నెలకొల్పుతున్నారని వ్యాఖ్యానించారు. ఇరాన్‌తో గతంలో అణు ఒప్పందం చేసుకున్న అమెరికా.. 2018లో ట్రంప్ హయాంలోనే దాన్నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే.

# మారిషస్‌కు భారత్ గిఫ్ట్ ఇదే: మోదీ



మారిషస్ తమకు కీలక భాగస్వామి అని భారత ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. అలాగే 140 కోట్లమంది భారతీయుల తరపున మారిషస్ ప్రజలకు నేషనల్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. "నేషనల్ డే రోజున మరోసారి మీముందు ఉండటం నా అదృష్టం. మన రెండు దేశాలను అనుసంధానించేది హిందూ మహాసముద్రం మాత్రమే కాదు. సంస్కృతి, సంప్రదాయాలు మనల్ని కలిపి ఉంచుతున్నాయి. ఈ రెండు దేశాల బంధాన్ని 'మెరుగైన వ్యూహాత్మక భాగస్వామ్య' హోదాకు తీసుకెళ్లాలని ప్రధాని నవీన్చంద్ర రాములాం, నేను నిర్ణయించాం. మారిషస్‌లో కొత్త పార్లమెంట్ భవన నిర్మాణానికి భారత్ సహకరించనుంది. ప్రజాస్వామ్యానికి తల్లి వంటి భారత్‌నుంచి మారిషస్‌కు ఇదొక కానుకగా భావిస్తున్నాం" అని మోదీ అన్నారు.

"పది సంవత్సరాల క్రితం 'సెక్యూరిటీ అండ్ గ్రోత్ ఫర్ ఆల్ ఇన్ ది రీజియన్'కు మారిషస్ నుంచే పునాది వేశాం. ఈ ప్రాంత శ్రేయస్సు, స్థిరత్వం కోసం సాగర్ విజన్ ముందుకొచ్చాం. గ్లోబల్ సౌత్ దేశాల కోసం మహాసాగర్ విజన్ను ప్రకటిస్తున్నాం. వాణిజ్యం, పరస్పర భద్రత అంశాలపై దానికింద పనిచేస్తాం" అని మోదీ వెల్లడించారు. ఈ ప్రాంతంలో చైనా తన ప్రభావాన్ని విస్తరించేందుకు చేస్తోన్న ప్రయత్నాల నేపథ్యంలో ఈ మహాసాగర్ ప్రకటన వచ్చింది. నవీన్చంద్ర రాములాం మాట్లాడుతూ.. "నేషనల్ డే వేడుకల్లో భాగంగా ప్రధాని మోదీ మా దేశంలో పర్యటించడాన్ని గౌరవంగా భావిస్తున్నాం. ఆయన రాక రెండు దేశాల బంధానికి నిదర్శనం" అని అన్నారు. ఇద్దరు ప్రధానుల భేటీ అనంతరం ఈమేరకు సంయుక్త మీడియా సమావేశంలో మాట్లాడారు. సమావేశం అనంతరం పోర్ట్ లూయిలోని చాంప్ డి మార్స్ వద్ద మారిషస్ నేషనల్ డే వేడుకల్లో ముఖ్యఅతిథిగా మోదీ పాల్గొన్నారు. ఆ వేడుకలు వీక్షించేందుకు అక్కడికి వచ్చిన పలువురు. ప్రజలు జైశ్రీరామ్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ ఈవెంట్లో ఐఎన్ఎస్ ఇంఫాల్, నౌకాదళానికి చెందిన హెలికాప్టర్, నౌకాదళం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## మా ప్రతిఘటన ఇదే!

### అమెరికాపై ఐరోపా ప్రతీకార సుంకాలు



అమెరికా టారిఫ్‌లకు ఐరోపా సమాఖ్య తీవ్రంగా స్పందించింది. వాషింగ్టన్‌కు చెందిన 28.33 బిలియన్ డాలర్ల వస్తువులపై తాము ప్రతీకార సుంకాలు విధిస్తున్నట్టు ఐరోపా కమిషన్ ప్రకటించింది. స్టీల్, అల్యూమినియంపై విధించిన సుంకాలకు ప్రతిగా ఈ నిర్ణయం తీసుకొంది. ఇప్పటివరకు అమెరికా ఉత్పత్తులపై ఉన్న టారిఫ్‌ల సస్పెన్షన్‌ను ఏప్రిల్ 1నుంచి తొలగిస్తున్నట్లు ఈయూ కమిషన్ వెల్లడించింది. దీంతోపాటు అమెరికా వస్తువులపై మరిన్ని చర్యలు తీసుకొంటామని చెప్పింది. ఈ చర్యలు అమెరికా నిర్ణయానికి సరిపోతాయని వెల్లడించింది. "మా ప్రతిఘటన చర్యలు రెండు దశల్లో అమలవుతాయి. ఏప్రిల్ 1న మొదలై.. 13నాటికి పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తాయి. అర్థవంతమైన చర్చలకు సిద్ధమే. దీనికి సంబంధించిన బాధ్యతలను ట్రేడ్ కమిషనర్ మారోస్ సెఫ్కోవిక్‌కు అప్పగించాను. వారు అమెరికాతో చర్చలు జరిపి మెరుగైన పరిష్కారం కనుగొంటారు" అని ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్డెర్ లెయెన్ వెల్లడించారు. సుంకాలు వ్యాపారానికి, వినియోగదారులకు చాలా నష్టదాయకమని ఆమె అభిప్రాయపడ్డారు. అమెరికా, ఐరోపాలో ధరలు పెరిగిపోతాయన్నారు. వినియోగదారులు, వ్యాపారులను రక్షించేందుకు ఈయూ కచ్చితంగా చర్యలు తీసుకోవాలన్నారు. మరోవైపు యూకే కూడా అమెరికా చర్యలకు తగిన సమాధానం ఇవ్వాలని ఎదురుచూస్తోంది. ఆ దేశ వాణిజ్య మంత్రి జోనాథన్ రేనోల్డ్స్ స్పందిస్తూ.. తమ ఎదుట ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. ఇక ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ ఆల్బనీస్ అమెరికా నిర్ణయంపై స్పందిస్తూ నిరాశ వ్యక్తంచేశారు. ఇది పూర్తిగా అహేతుకమని వ్యాఖ్యానించారు. తాము మాత్రం ప్రతీకార సుంకాలు విధించమని వెల్లడించారు. అదే సమయంలో అమెరికా నుంచి మినహాయింపులు పొందేందుకు ప్రయత్నిస్తానని చెప్పారు. అమెరికా నుంచి దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25శాతం సుంకాలను విధిస్తున్నామని ఫిబ్రవరిలో ట్రంప్ ప్రకటించారు. అవి నేటినుంచి అమల్లోకి వచ్చాయి. ఈ చర్యలను ది అమెరికన్ ఐరన్ అండ్ స్టీల్ ఇనిస్టిట్యూట్ స్వాగతించింది. దేశీయంగా ఈ నిర్ణయంతో సరికొత్త ఉద్యోగాలు పుడతాయని పేర్కొంది.

### కెనడాపై డబుల్ సుంకాల విషయంలో

## ట్రంప్ రివర్స్ గేర్



అమెరికా, కెనడాల మధ్య పరస్పర సుంకాల యుద్ధం కొనసాగుతోంది. అమెరికాకు సరఫరా చేసే విద్యుత్‌పై 25 శాతం అదనపు రుసుం వసూలు చేస్తామని అంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ పేర్కొనడంతో.. కెనడాకు చెందిన ఉక్కు, అల్యూమినియంపై 50శాతం సుంకాలు విధిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిన్న ప్రకటించారు. తాజాగా ఈ పెంపును ఆయన తాత్కాలికంగా నిలిపివేశారు. అమెరికాలోని పలు రాష్ట్రాలపై విద్యుత్ ధరల పెంపును కెనడా ఉపసంహరించుకున్న నేపథ్యంలో సుంకాలపై ట్రంప్ వెనక్కి తగ్గుతున్నట్టు అమెరికా ప్రకటించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడాపై 25 శాతం టారిఫ్ విధించిన విషయం తెలిసిందే. దీంతో అమెరికాలోని మూడు రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న విద్యుత్‌పై ఎగుమతి సుంకాలను 25శాతం పెంచుతున్నట్లు కెనడాలోని ఒంటారియో ప్రకటించింది. దానికి ప్రతీకారంగా కెనడాకు చెందిన ఉక్కు, అల్యూమినియంపై 50శాతం సుంకాలు విధిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు తాజాగా ప్రకటించారు. కాగా యుఎస్ వాణిజ్య కార్యదర్శి హెూవార్డ్ లుట్నిక్ చర్చల అనంతరం విద్యుత్‌పై 25శాతం అదనపు రుసుం వసూలుచేయాలనే ప్రణాళికను విరమించుకున్నట్టు ఒంటారియో ప్రీమియర్ డగ్ ఫోర్డ్ వెల్లడించారు. ఈ విషయంలో ఇరువర్గాల ప్రయోజనాలపై అమెరికాతో చర్చలు జరపడానికి ఫెడరల్ ఆర్థిక మంత్రి డొమినిక్ లెబ్లాంక్‌తో కలిసి గురువారం వాషింగ్టన్ వెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

**త్వరలో ఉక్కు, అల్యూమినియంపై 25 శాతం సుంకాలు అమల్లోకి..**

అమెరికా దిగుమతి చేసుకునే ఉక్కు, అల్యూమినియంపై 25 శాతం సుంకాలను విధిస్తున్నామని ట్రంప్ ప్రకటించారు. కెనడా, మెక్సికో సహా ప్రపంచ దేశాలన్నింటికీ ఇది వర్తిస్తుందని ప్రకటించారు. దీనిపై ఆదేశాలిస్తానని తెలిపారు. మరిన్ని రంగాల్లోనూ సుంకాలను ప్రకటిస్తామని వెల్లడించారు. 'వారు మన ఉత్పత్తులపై 130శాతం సుంకాలు విధిస్తుంటే మనం ఏమీ విధించకపోవడం సరికాదు' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. ట్రంప్ సుంకాల ప్రకటనతో అంతర్జాతీయ వాణిజ్య భాగస్వామ్య సంస్థల్లో ఆందోళన నెలకొంది.

### ప్రయాణికులే రక్షణ కవచంగా...

# జాఫర్ ఎక్స్‌ప్రెస్ హైజాక్ ఘటన



జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను బెలూచ్ వేర్పాటువాదుల నుంచి విడిపించే ఆపరేషన్ పాక్ దళాలకు జటిలంగా మారింది. మిలిటెంట్లు ఆత్మాహుతి దాడులకు సిద్ధమై బాంబులను శరీరాలకు అమర్చుకొని ప్రయాణికుల వద్దకు చేరడం భద్రతా దళాలకు సవాలుగా మారింది. అమాయక ప్రయాణికులను వారు మానవ కవచాలుగా మార్చుకొన్నట్లు పాక్ భద్రతా దళాలు చెబుతున్నాయి. తమ డిమాండ్లు నేరవేర్చేందుకు 48 గంటలపాటు సమయం ఇచ్చారు. ఇప్పటికే మిలిటెంట్లు అక్కడ రైల్వే పట్టాలను పూర్తిగా పేల్చేశారు. ముందు వైమానిక దాడులు ఆపేయాలని బలోచ్ మిలిటెంట్లు తాజాగా హెచ్చరికలు జారీ చేశారు. లేకపోతే తమ వద్దవున్న బందీల ప్రాణాలు తీస్తామని హెచ్చరించారు. ఇప్పటికే మాజీద్ బ్రిగేడ్, ఎస్టీవోఎస్, ఫతేస్క్వాడ్, జైరాబ్ యూనిట్లకు చెందిన ఫైటర్లు సైనిక దళాలను ప్రతిఘటించే పనిలో నిమగ్నమైనట్లు పేర్కొన్నారు. ఎటువంటి సైనిక చర్య చేపట్టినా.. వినాశకర పరిణామాలు ఉంటాయని పేర్కొన్నారు. బందీల్లో పాక్ ఆర్మీ కెప్టెన్ ర్యాంక్ అధికారి ఒకరు ఉన్నట్టు తెలుస్తోంది. అతడితోపాటు కొందరు పారామిలటరీ సిబ్బంది కూడా ఉన్నట్లు సమాచారం. ఇక బందీలు మొత్తం రైల్లోనే ఉన్నారా..? అనేది కూడా అనుమానాస్పదంగా మారింది. కొందరు బందీలను మిలిటెంట్లు సమీపంలోని పర్వతాల్లోకి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. దీంతో భద్రతా దళాలు ఆ దిశగా కూడా వేట మొదలు పెట్టినట్లు తెలుస్తోంది. బందీల్లో పాక్ భద్రతాదళ సిబ్బంది, పంజాబ్ వాసులనే బలోచ్ మిలిటెంట్లు లక్ష్యంగా చేసుకొన్నట్లు తెలుస్తోంది.

**దుర్గమమైన భౌగోళిక ప్రదేశం..**

హైజాక్ జరిగిన ప్రదేశం పర్వత ప్రాంతం కావడం పాక్ భద్రతా దళాలకు ప్రతికూలంగా మారింది. దీనికితోడు మిలిటెంట్లు చిన్నచిన్న గ్రూపులుగా విడిపోవడంతో వారిని గుర్తించి మట్టుపెట్టడం కూడా ఇబ్బందికరమవుతోంది. దీనికితోడు దాడి చేసిన వారు తమ బాస్‌తో మాట్లాడేందుకు శాటిలైట్ ఫోన్లు వాడుతున్నారని సైన్యం వెల్లడించింది. ఈ ఘటన సూత్రధారుల్లో ఒకరు అఫ్గానిస్థాన్లో ఉన్నట్లు చెప్పింది. ఈ రైలు ప్రయాణ మార్గం మొత్తం పర్వతాల నుంచి వెళుతుంది. ఇక్కడ మొత్తం 17 టన్నెళ్లు ఉన్నాయి. దీంతో రైళ్లు తక్కువ స్పీడ్ వెళ్తాయి. దీంతో ఈ ప్రాంతాన్ని దాడికి అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది.

# రోహిత్ కెప్టెన్సీ ఎంతో ప్రత్యేకమైంది: సెహ్వాగ్



వరుసగా రెండు ఐసీసీ ట్రోఫీలను టీమిండియా గెలుచుకుంది. రోహిత్ శర్మ నాయకత్వంలో ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీని నెగ్గిన భారత్.. అంతకుముందు టీ20 ప్రపంచకప్‌ను సొంతం చేసుకుంది. ఇక గత వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కూ దూసుకెళ్లింది. 37 ఏళ్ల రోహిత్ భవిష్యత్తులో కొనసాగడంపై ఇప్పటికీ సందిగ్ధత నెలకొంది. రిటైర్‌మెంట్ తీసుకోవడం లేదని ప్రకటించినా.. 2027లో జరగనున్న వన్డే ప్రపంచకప్ వరకూ కొనసాగడం కష్టమేనన్న వాదనా ఉంది. అయితే, అతడి కెప్టెన్సీ తీరుపై సర్వత్రా ప్రశంసల వర్షం కురుస్తోంది. భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కూడా రోహిత్‌ను అభినందించాడు. సారథిగా వ్యవహరించిన తీరు అద్భుతమని కొనియాడాడు.

"చాలామంది రోహిత్ కెప్టెన్సీని తక్కువగా అంచనా వేశారు. కానీ, అతడు వరుసగా రెండు ట్రోఫీలను భారత్‌కు అందించాడు. ఎంఎస్ ధోనీ తర్వాత నిలిచాడు. తన బౌలర్లను వినియోగించుకొనే తీరు, జట్టును హ్యాండిల్ చేసే విధానం బాగుంది. రిజర్వ్ బెంచ్‌కే పరిమితమైన వారితో మాట్లాడే విధానం అద్భుతం. తొలి మ్యాచ్‌లో అర్షదీప్ సింగ్‌ను కాదని హర్షిత్ రాణాకు అవకాశం ఇచ్చాడు. ఆ తర్వాత వరుణ్ చక్రవర్తికి ప్లేస్ ఇచ్చాడు. ఆ సమయంలో తుది జట్టులో అవకాశం రానివారిని సముదాయించాడు. అదే, అతడిని అత్యుత్తమ కెప్టెన్‌గా నిలిపింది. వ్యక్తిగతంగా అతడి గురించి తక్కువగా ఆలోచిస్తాడు. జట్టు కోసం, సహచరుల కోసం ఎక్కువగా ఆలోచించే సారథి. వారిని కమ్‌ఫర్ట్‌గా ఉంచేందుకు ప్రయత్నిస్తాడు. ఎవరైనా అభద్రతాభావంతో ఉంటే సరైన ప్రదర్శన చేయలేరని రోహిత్‌కు తెలుసు. అందుకే, జట్టులో ఏ ప్లేయర్లోనూ అభద్రతాభావం ఉండకుండా చేసేందుకు చర్యలు తీసుకుంటాడు. ఇలా చేయడం వల్ల నాయకుడిగా మెరుగైనట్లే. ఆ విషయంలో రోహిత్ బాగా పనిచేస్తున్నాడు" అని సెహ్వాగ్ వెల్లడించాడు.



## ఒక్క పిక్‌తో.. కోహ్లీ రికార్డ్ బ్రేక్ చేసిన హార్దిక్

### ఆరు నిమిషాల్లో 1 మిలియన్

హార్దిక్ పాండ్య గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే కొన్ని సందర్భాల్లో మైదానంలో మ్యాచ్ ఆడేటప్పుడు తన వింత హావాభావాలతో రకరకాల పోజులిస్తుంటాడు హార్దిక్. అలానే రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీలోనూ విజయం సాధించిన తర్వాత తనకు అలవాటైన హావాభావలను ప్రదర్శిస్తూ ఫొటోకు పోజు ఇచ్చాడు హార్దిక్. ఛాంపియన్స్ ట్రోఫీతో కలిసి దుబాయ్ పిచ్‌పై ఫొటో దిగాడు. ఇప్పుడా ఫొటోనే సోషల్ మీడియాలో ఓ రికార్డును అందుకుంది.

**కోటి యాభై లక్షలకు పైగా..**

హార్దిక్ దిగిన ఆ పోజు.. కోహ్లీ రికార్డును కూడా బ్రేక్ చేసింది. గత టీ20 వరల్డ్ కప్ లో భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. అప్పుడు ఆ ట్రోఫీతో కోహ్లీ ఓ ఫొటో దిగి పోస్ట్ చేయగా.. అది కేవలం ఏడు నిమిషాల్లోనే 1 మిలియన్ లైక్స్‌ను దక్కించుకుంది. కానీ, ఇప్పుడు హార్దిక్ పాండ్య దిగిన పిక్ ఆ రికార్డును బ్రేక్ చేసింది. ఆరు నిమిషాల్లోనే మిలియన్ లైక్స్‌ను సొంతం చేసుకుంది. ప్రస్తుతం ఈ ఫొటో నెట్టింట్లో కోటీ 60 లక్షలకు పైగా లైక్స్ ను దక్కించుకుంది. దీంతో కోహ్లీ రికార్డును హార్దిక్ పాండ్య బ్రేక్ చేశాడంటూ క్రికెట్ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

**అప్పుడూ ఇప్పుడూ...**

కాగా, భారత్ కు ఇది మూడో ఛాంపియన్స్ ట్రోఫీ (2002, 2013, 2025) కావడం విశేషం. చివరి సారిగా గత (2017) ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు భారత్ చేరినప్పటికీ పాక్ చేతిలో ఓడిపోయింది. ఆ జట్టులో కూడా హార్దిక్ పాండ్య ఆల్‌రౌండర్ గా ఉన్నాడు. ఇక ఇప్పుడు విజేతగా నిలిచిన జట్టులోనూ పాండ్య ఉన్నాడు.

# రూల్స్ అందరికీ ఒక్కటే..

## పాక్ క్రికెట్ బోర్డుకు దీటుగా సమాధానం చెప్పిన ఐసీసీ!

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 అవార్డుల ప్రదానోత్సవానికి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) నుంచి ఎవరూ హాజరుకాకపోవడంపై తీవ్ర దుమారం రేగిన విషయం తెలిసిందే. పీసీబీ తీరును ఆ జట్టు మాజీ క్రికెటర్లు కూడా తప్పుబట్టారు. ఆతిథ్య దేశంగా అవార్డుల ప్రదానోత్సవంలో పాల్గొనరా? అని షోయబ్ అక్తర్ వంటి పాకిస్థాన్ మాజీ క్రికెటర్లు మండిపడ్డారు.

భారత్ విజేతగా నిలవడంతోనే ఈ అవార్డుల ప్రదానోత్సవానికి పీసీబీ అధికారులు హాజరవ్వలేదనే అభిప్రాయం వ్యక్తమైంది. మరోవైపు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మాత్రం.. ఐసీసీ తమ అధికారులను అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించకుండా అవమానించిందని ఆరోపిస్తోంది. పీసీబీ అధ్యక్షుడు మోహ్‌సిన్ నఖ్వీని మినహా ఎవర్నీ ఆహ్వానించలేదని, పీసీబీ సీఈఓ దుబాయ్ మైదానంలో ఉన్నా.. అతన్ని వేదికపై పిలవకుండా అవమానించిందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై ఐసీసీ ముందు తమ నిరసనను తెలియజేస్తామని, లిఖిత పూర్వకమైన వివరణ కోరుతామని కూడా పీసీబీ అధికారి ఒకరు మీడియాతో అన్నారు.

అయితే ఈ వాదనను ఐసీసీ తోసిపుచ్చింది. ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు పీసీబీ ఆఫీస్ బేరర్స్ ఎవరూ హాజరు కాలేదని స్పష్టం చేసింది. క్రికెట్ బోర్డుల సీఈఓలను ఐసీసీ ఎప్పుడూ ఆహ్వానించదని పేర్కొంది. ఫైనల్ మ్యాచ్‌కు హాజరైన ఐసీసీ సీఈఓ జియోఫ్ అల్లార్డైస్‌ను కూడా స్టేజీ మీదకు ఆహ్వానించలేదని తెలిపింది.

'ఐసీసీ ఎప్పుడూ క్రికెట్ బోర్డు అధికారికంగా ఎంపిక చేసిన వారిని మాత్రమే వేడుకల వేదికపైకి ఆహ్వానిస్తోంది. అక్కడ పనిచేసే కార్యాలయ సిబ్బందిని ఎప్పుడూ ఆహ్వానించదు. దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కు హాజరైన ఐసీసీ సీఈఓ జియోఫ్ అల్లార్డైస్‌ను కూడా స్టేజీపైకి ఆహ్వానించలేదు.'అని పేరు చెప్పడానికి ఇష్టపడని ఓ ఐసీసీ అధికారి తెలిపాడు. ఈ ఘటనపై పాకిస్థాన్‌కు తాము ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వమని స్పష్టం చేశాడు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు మోహ్‌సిన్ నఖ్వీ హాజరవ్వకుండా చేసిన తప్పిదానికి ఐసీసీ ఎందుకు వివరణ ఇస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆతిథ్యం ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ టోర్నీ కోసం పాకిస్థాన్‌లో పర్యటించేందుకు బీసీసీఐ నిరాకరించడంతో హైబ్రిడ్ మోడల్‌లో ఈ టోర్నీని నిర్వహించారు.

భారత్ మ్యాచ్‌లు తటస్థ వేదికైన దుబాయ్ వేదికగా జరిగాయి. పాకిస్థాన్ జట్టు వరుస పరాజయాలతో లీగ్ దశలోనే ఒక్క విజయం నమోదు చేయకుండా టోర్నీ నుంచి నిష్క్రమించగా.. భారత్ మాత్రం ఓటమెరుగని జట్టుగా టైటిల్ కైవసం చేసుకుంది.

# అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన బంగ్లా క్రికెటర్



సుదీర్ఘకాలం పాటు బంగ్లాదేశకు ప్రాతినిధ్యం వహించిన ఆల్రౌండర్ మహ్మదుల్లా అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. వన్డే క్రికెట్ నుంచి రిటైర్ అవుతున్నట్లు సోషల్ మీడియా పోస్ట్ ద్వారా ప్రకటించాడు. 39 ఏళ్ల మహ్మదుల్లా 2021లో టెస్టులకు, 2024లో టీ20 క్రికెట్‌కు గుడ్‌బై చెప్పిన సంగతి తెలిసిందే. 'నేను అంతర్జాతీయ క్రికెట్ నుండి రిటైర్ కావాలని నిర్ణయించుకున్నాను. నాకు ఎల్లప్పుడూ మద్దతుగా నిలిచిన నా సహచరులు, కోచ్‌లు, కుటుంబ సభ్యులు, ప్రత్యేకంగా నా అభిమానులందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను' అని మహ్మదుల్లా తన అధికారిక ఫేస్బుక్ పేజీలో రాసుకొచ్చాడు.

బంగ్లాదేశ్‌కు ప్రాతినిధ్యం వహించిన అత్యుత్తమ క్రికెటర్లలో మహ్మదుల్లా ఒకడు. ముష్ఫికర్ రహీమ్, తమీమ్ ఇక్బాల్, షకీబ్ అల్ హసన్ తర్వాత బంగ్లా తరఫున అంతర్జాతీయ క్రికెట్లో ఎక్కువ పరుగులు (11,047) చేసింది మహ్మదుల్లానే. స్పిన్ ఆల్రౌండర్ అయిన ఇతను 2007లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేశాడు. ఎక్కువగా ఏడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగేవాడు. మహ్మదుల్లా 50 టెస్టులు ఆడి 2,914 రన్స్, 43 వికెట్లు పడగొట్టాడు. 239 వన్డేల్లో 5,689 పరుగులు, 82 వికెట్లు సాధించాడు. 141 అంతర్జాతీయ టీ20లు ఆడి 2,444 రన్స్, 41 వికెట్లు తీశాడు.

## ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనలిస్టులు..

# ఐసీసీ ర్యాంకింగ్స్ దూసుకొచ్చిన రోహిత్!



ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజేతగా భారత్ అవతరించిన సంగతి తెలిసిందే. ఈ ట్రోఫీ తుది పోరులో భారత్ ఆటగాళు అద్భుత ప్రదర్శన చేసి విజయాన్ని అందుకున్నారు. ఈ ఫైనల్ పోరు ప్రదర్శన, విజయం అనంతరం మన ఆటగాళు ర్యాంకింగ్స్ లోనూ దూసుకొచ్చారు.

**బ్యాటర్ల ర్యాంకింగ్స్..**

ఫైనల్ మ్యాచ్ లో 76 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడిన కెప్టెన్ రోహిత్ శర్మ హాఫ్ సెంచరీ బాది జట్టు విజయాన్ని అందించిన సంగతి తెలిసిందే. ఇప్పుడతడు 756 పాయింట్లతో రెండు స్థానాలను మెరుగుపరుచుకుని టాప్-3లోకి దూసుకొచ్చాడు. శుభ్‌మన్ గిల్ 784 పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. పాక్ బ్యాటర్ బాబర్ అజామ్ 770 పాయింట్లో రెండో ర్యాంకులో ఉండగా.. ఫైనల్ లో నిరాశపరిచిన విరాట్ కోహ్లీ 736 పాయింట్లతో ఒక్క ర్యాంక్ కిందకి పడిపోయాడు. నాలుగో స్థానంలో నిలిచాడు. ఫైనల్ మ్యాచ్ తో పాటు మిగతా మ్యాచుల్లోనూ కీలకంగా రాణించిన కేఎల్ రాహుల్ 638 పాయింట్లతో అనూహ్యంగా కిందకి దిగజారిపోయాడు. ప్రస్తుతం 16వ ర్యాంకులో కొనసాగుతున్నాడు.

***టాప్ -10 బౌలర్లలో ఇద్దరు భారత ఆటగాళ్లు***

బౌలర్ల విభాగంలో టీమిండియా చైనామన్ కుల్‌దీప్ యాదవ్ 650 పాయింట్లతో మూడు స్థానాలు ఎగబాకి మూడో ర్యాంకుకు చేరుకున్నాడు. శ్రీలంక స్పిన్నర్ మహీశ్ తీక్షణ 680 పాయింట్లతో అగ్రస్థానంలోనే కొనసాగుతున్నాడు. న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ శాంట్నర్ 657 పాయింట్లతో ఏకంగా ఆరు స్థానాలు ముందుకెళ్లి రెండో స్థానానికి దూసుకొచ్చాడు. రవీంద్ర జడేజా 616 పాయింట్లతో మూడు స్థానాలు ఎగబాకి పదో ర్యాంకుకు చేరాడు. ఆల్‌రౌండర్ల జాబితాలోనూ రవీంద్ర జడేజా టాప్ - 10లో కొనసాగుతున్నాడు. 220 పాయింట్లతో పదో ర్యాంకులో నిలిచాడు. అఫ్గాన్ ప్లేయర్ అజ్మతుల్లా ఒమర్జాయ్ టాప్ పొజిషన్ లో ఉన్నాడు.

చైతన్య రథం
సినిమా
గురువారం 13 మార్చి 2025




## ఆసక్తికరంగా భద్రకాళి టీజర్

విజయ్ ఆంటోనీ హీరోగా తెరకెక్కుతున్న 25వ సినిమా 'భద్రకాళి'. అరుణ్ ప్రభు దర్శకుడు. త్వరలోనే ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రచారంలో భాగంగా టీజర్‌ను బుధవారం విడుదల చేసింది చిత్ర బృందం. రాజకీయ వ్యవస్థ నేపథ్యంలో రూపొందిన సినిమాలో హీరో పాత్ర గ్యాంగ్‌స్టర్‌తోపాటు మరికొన్ని కోణాల్లో కనిపించనున్నట్టు టీజర్ చూస్తే అర్థమవుతోంది. "రూ.197 కోట్లా?.. ఇది కేవలం ఆరంభమే" అంటూ టీజర్ చివరిలో వినిపించిన సంభాషణలు సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉన్నాయి.

## ముఫాసా వచ్చేస్తున్నాడు ఓటీటీకి

ఓ రాజ్యం.. రాజు.. యువరాజు.. అక్కడ సింహాసనం కోసం జరిగే ఎత్తులకు పైఎత్తులు.. ఇవన్నీ మనం చాలా సినిమాల్లో చూసే ఉంటాం. ఇలాంటి కథతో తెరకెక్కిన చిత్రమే 'ముఫాసా: ది లయన్ కింగ్. ప్రముఖ హాలీవుడ్ సంస్థ డిస్నీ రూపొందించిన ఈ మ్యూజికల్ లైవ్ యాక్షన్ చిత్రం గతేడాది విడుదలై ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఇంగ్లీష్‌తో పాటు పలు భారతీయ భాషల్లోనూ ఈ సినిమా నిర్మితమైంది. సినిమాలో కీలకమైన ముఫాసా పాత్రకు తెలుగులో అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు.. హిందీలో షారుక్ ఖాన్ డబ్బింగ్ చెప్పిన విషయం తెలిసిందే. ఇప్పుడీ చిత్రం ఓటీటీ వేదికగా ప్రేక్షకులకు మరోసారి వినోదం పంచేందుకు సిద్ధమైంది. జియో హాట్ స్టార్ వేదికగా మార్చి 26నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఇంగ్లీష్‌తోపాటు తెలుగు, తమిళం, హిందీ భాషల్లో ఇది అందుబాటులో ఉండనుందని తాజాగా ఓటీటీ సంస్థ ప్రకటించింది. 2019లో విడుదలైన 'ది లయన్ కింగ్‌కు పీక్వెల్‌గా వచ్చిన చిత్రమిది. ముఫాసా అసలు రాజుగా ఎలా మారాడు? ఆయన గత చరిత్ర ఏంటి? అనే అంశాలను ఈ సినిమాలో చూపించారు.






## 'దేవదాస్' కారణంగా.. పెళ్లిళ్లు ఆగిపోయాయట!

బాలీవుడ్లో తెరకెక్కిన క్లాసిక్ చిత్రాల్లో 'దేవాస్' ఒకటి. షారుక్ ఖాన్, ఐశ్వర్యా రాయ్, మాధురీ దీక్షిత్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈచిత్రానికి సంజయ్‌లీలా భన్సాలీ దర్శకుడు. 2002లో విడుదలైన సినిమా ఆరోజుల్లోనే రూ.100కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఆశ్చర్యపరిచింది. సినిమా చిత్రీకరణకు సంబంధించిన ఆసక్తికర విషయాన్ని సినిమాటోగ్రాఫర్ వినోద్ ప్రధాన్ తాజాగా మీడియాతో పంచుకున్నారు. 2001లో ఈ సినిమా షూట్ జరిగినప్పుడు ఓ కారణంవల్ల చాలా మంది పెళ్లిళ్లు వాయిదా వేసుకున్నారని అప్పట్లో ప్రచారం జరిగిందంటూ ఆనాటి రోజులు గుర్తు చేసుకున్నారు.

"ఆ రోజుల్లోనే భారీ బడ్జెట్‌తో రూపొందిన చిత్రమిది. సినిమా చిత్రీకరణ విషయంలో సంజయ్ లీలా భన్సాలీ ఎక్కడా రాజీ పడలేదు. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలకు సంబంధించి చంద్రముఖి(మాధురీ దీక్షిత్ పాత్ర పేరు) కోటలో దాదాపు కిలోమీటరు మేర భారీ సెట్ వేశారు. సెట్లోకి తొలిసారి అడుగుపెట్టిన నేను ఆశ్చర్యపోయా. ఇంత పెద్ద సెట్ ఎలా నిర్మించారా? అనిపించింది. సెట్ మొత్తం కాంతులీనేలా 2500లకు పైగా భారీ లైట్లు పెట్టారు. వాటి కోసం ఎక్కువ మొత్తంలో జనరేటర్లు పెట్టాల్సి వచ్చింది. నగరంలోని జనరేటర్లన్నీ మా సెట్లోనే ఉన్నాయని అందరూ సరదాగా అనేవారు. జనరేటర్స్ అందుబాటులో లేకపోవడంతో ఆ సమయంలో చాలామంది తమ పెళ్లిళ్లు వాయిదా వేసుకున్నారని అప్పట్లో జోరుగా ప్రచారం సాగింది" అని వినోద్ గుర్తు చేసుకున్నారు.


## సినిమా అవార్డుల్ని వివాదం చేయొద్దు: దిల్ రాజు



తెలుగు సినీ పరిశ్రమను ప్రోత్సహించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వనున్నట్టు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ అవార్డుల ప్రదానోత్సవానికి సంబంధించిన వివరాలను తెలియజేస్తూ తాజాగా తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టీఎఫ్డీసీ) చైర్మన్, నిర్మాత దిల్ రాజు ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఏప్రిల్ నెలలో అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వేడుకగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని ఆయన తెలిపారు. "గద్దర్ అవార్డులకు సంబంధించిన విధి విధానాలు ఖరారయ్యాయి. పైడి జయరాజ్, కాంతారావు పేరుతో గౌరవ పురస్కారాలు అందించనున్నాం. తెలుగుతోపాటు ఉర్దూ సినిమాలను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ సినిమాకు బెస్ట్ ఫిల్మ్ అవార్డు ఇవ్వనున్నాం. 2014 జూన్ నుంచి 2023 డిసెంబర్ వరకూ విడుదలైన చిత్రాల్లో ప్రతి ఏడాది ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేసి అవార్డు ఇవ్వాలని నిర్ణయించుకున్నాం. 2024కు సంబంధించి కొన్ని మార్పులు చేర్పులతో పాత రోజుల్లోని అవార్డుల ప్రక్రియనే కొనసాగించనున్నాం. ఏప్రిల్లో ఈ కార్యక్రమాన్ని వైభవంగా చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో సింహా అవార్డుల కోసం దరఖాస్తుదారులు ఎఫ్‌డీసీకి కొంత డబ్బు పంపించినట్లు తెలిసింది. ఆ డబ్బును వారికి ఇప్పుడు తిరిగి ఇచ్చేస్తాం. సినిమా అవార్డుల విషయాన్ని వివాదం చేయొద్దు. దీనిని ప్రతి ఒక్కరూ పాజిటివ్ అనుకుని విజయవంతం చేయాలి. అప్పుడే ప్రతి ఏడాది ఈ కార్యక్రమాన్ని మనం ఘనంగా నిర్వహించుకోగలం" అని ఆయన కోరారు.

## నూడిల్స్ తిని సరిపెట్టుకున్న రోజులూ ఉన్నాయి

మోడలింగ్‌లోకి అడుగుపెట్టిన సమయంలో తాను ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నట్టు గుర్తుచేసుకున్నారు నటి దియా మీర్జా. ఆ సమయంలో చేతిలో డబ్బుల్లేక ఇబ్బందిపడ్డానని చెప్పారు. కుటుంబసభ్యుల నుంచి అంతగా సపోర్ట్ ఉండేది కాదన్నారు. చాలీచాలని డబ్బుతో జీవితాన్ని కొనసాగించానని తెలిపారు. "2000లో నేను, ప్రియాంకా చోప్రా, లారా దత్తా.. మిస్ ఇండియా పోటీల్లో పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ప్రియాంకకు కుటుంబసభ్యుల నుంచి ఎంతో సపోర్ట్ ఉండేది. మాకు సపోర్ట్ చేయడానికి ఎవరూ ఉండేవారు కాదు. మోడలింగ్‌లో రాణిస్తోన్న కారణంగా అప్పటికే లారా ముంబయిలో ఒక ఇరికింట్లో అద్దెకు ఉండేది. నేను ముంబయి వచ్చినప్పుడు.. ఆమె నాకెంతో సాయంగా నిలిచింది. తన రూమ్‌లో ఉండేందుకు అవకాశం కల్పించింది. చిన్న ఇల్లే అయినప్పటికీ మేమి ద్దరం సర్దుకుపోయాం. ఫ్యాషన్ షోల్లో పాల్గొని.. ఖరీదైన దుస్తులు ధరించినప్ప టికీ ఒక్కోసారి చేతిలో చిల్లిగవ్వ ఉండేది కాదు. చాలీచా లని డబ్బుతోనే జీవితాన్ని కొనసాగించాం. కొన్నిసార్లు నూడుల్స్ తిని రోజులు గడిపాం. మా పరిస్థితిని తలుచుకొని నవ్వుకునేవాళ్లం. ఖరీదైన దుస్తులు వేసుకున్నా.. తినేది మాత్రం నూడుల్స్ అనుకునేవాళ్లం" అని దియామీర్జా ఆ రోజులను గుర్తు చేసు కున్నారు. 2000 మిస్ ఇండియా పోటీల్లో లారాదత్తా విజేతగా కిరీటాన్ని అందుకోగా.. ఫస్ట్ రన్నరప్‌గా ప్రియాంకా చోప్రా, సెకండ్ రన్నరప్ దియా మీర్జా నిలిచారు. 2001లో విడుదలైన 'రెహ్నా హై తేరే దిల్ మే'తో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు దియా మీర్జా. అనంతరం ఆమె బాలీవుడ్లో వరుస సినిమాలు చేశారు. 2021లో విడుదలైన 'వైల్డ్ డాగ్' అనే తెలుగు సినిమాలో ఆమె నటించారు.



## ఆమెతో జర్నీ నన్ను మార్చేసింది

తన సతీమణి, నటి కియారా అద్వాణీ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర. ఆమె ఎంతో పద్ధతిగా ఉంటుందన్నారు. కుటుంబానికి ప్రాధాన్యమిస్తుందని చెప్పారు. తమ వైవాహిక జీవితం సంతోషంగా కొనసాగుతోందన్నారు. ఆమె నటించిన 'లస్ట్ స్టోరీస్'షూట్‌లో తాను పాల్గొన్నానన్నారు. ముఖ్యంగా కియారాపై చిత్రీకరించిన వైరల్ సీన్ గురించి ఆయన మాట్లాడారు. "కియారా అద్వాణీ లస్ట్ స్టోరీస్' (2018)లో యాక్ట్ చేస్తున్నప్పుడు ఆ చిత్రీకరణకు నేనొకసారి హాజరయ్యా. ఆమెతో మాట్లాడేందుకు ఆ సెట్‌కు వెళ్లా. ఆ సిరీస్‌లో కియారాపై ఒక వైరల్‌సీన్ చిత్రీ కరించారు. ఆ సీన్‌షూట్ సమయంలో నేను అక్కడేఉన్నా. ఆ తర్వాత ఆమెను కలిశా. కాసేపు సరదాగా మాట్లాడుకున్నాం. ఈ సిరీస్‌కు సంబంధించిన కథను కరణ్‌జోహార్ నాకు ముందేచెప్పారు. ఇలాంటి స్టోరీతో సిరీస్‌చేయడం నాకుఆసక్తిగా అనిపించింది. స్క్రిప్ట్ ఎంపిక విషయంలో కియారా ఎంతో క్లియర్గా ఉంటుంది. విభిన్నమైన కథలు ఎంచుకోవడానికి ఇష్టం చూపిస్తుంది.'

"మా వివాహం తర్వాత మరిన్ని విషయాలు తెలుసుకున్నా. ఆమెతో ప్రయాణం మొదలయ్యాక పలు అంశాలపై నా అభిప్రాయం మారింది. జీవితం,వర్క్,కుటుంబంపై సరైన అవగాహన వచ్చింది. తను కుటుంబానికి ఎంతో ప్రాధాన్యమిస్తుంది. పద్ధతులు పాటిస్తుంది. ఆమెలో నాకు నచ్చేవిషయమదే. తల్లిదండ్రులుగా పిల్లల ఆలనాపాలనా దగ్గరుండి చూసుకోవాలనేది నా ఆలోచన. అలా చేస్తేనే పిల్లలతో మనకు మంచి అనుబం ధం ఏర్పడుతుంది. నా చిన్నతనంలో నాన్న బిజీగా ఉండటంవల్ల అమ్మే మా బాగోగులు చూసుకునే వారు. ఓవైపు స్నేహితులతో కలిసి వ్యాపారం చేస్తూనే మరోవైపు, మా విషయాలు పట్టించుకునేవారు. నా దృష్టిలో ఆమె నా రాక్‌స్టార్' అన్నారు.

